ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
epaper.vaartha.com WWW.VAARTHA.COM

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 294 పేజీలు: 12 వెల: 6.50

# ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం

## వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు త్వరలో విధాన నిర్ణయం

### సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి

### గాలి నాణ్యతను విశ్లేషించాలి

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, నవంబరు 24. ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రకాల ప్లాస్టిక్‌వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు ఓ విధాననిర్ణయం తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి. గాలి, నీరు, ఇండస్ట్రీయల్ వేస్ట్, బయోవేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో వివిధ రకాల అధ్యయనం చేయాలి. ఇందు కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే.. సదరు సంస్థలు.. వ్యక్తులకు ముందుగా హెచ్చరికలు జారీచేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. ఇక ప్రత్యేకంగా ప్లాస్టిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వివిధ వ్యర్థాలను సర్క్యులర్ పాలసీకి అనుసంధానం చేయాలి. ఇక ప్రత్యేకంగా బయో వేస్ట్ డిస్పోజల్స్ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించవద్దు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలిటీస్ ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందే. దీన్ని కచ్చితంగా పాటించాలి. పర్యవేక్షణకు టెక్నాలజీని..సిసి టీవీలను వినియోగించాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలి. ఎయిర్ క్వాలిటీ సిస్టం మానిటరింగ్ కోసం లేటేస్ట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి. >>2

# బాలీవుడ్ నటదిగ్గజం ధర్మేంద్ర ఇకలేరు



## 300 పైగా చిత్రాల్లో నటించిన 'పద్మభూషణు'డు

### కొద్ది రోజులుగా అస్వస్థతతో ధర్మేంద్ర

### ఆరు దశాబ్దాల సినీ జీవితంలో షోలే, యాదోంకి బారాత్, షికార్ వంటి సూపర్‌హిట్ చిత్రాలెన్నో

### 2004లో బిజెపి ఎంపిగా గెలుపొందిన ధర్మేంద్ర

### అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన అమితాబ్, అమీర్‌ఖాన్ తదితర ప్రముఖ నటులు, రాజకీయ నాయకులు

**ముంబయి, సెప్టెంబరు 24:** బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. డిశ్చార్జ్ అయ్యాక ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. 300కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన యాక్షన్ కింగ్‌గా, బాలీవుడ్ హీమ్యాన్‌గా గుర్తింపు పొందారు. భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటులలో ధర్మేంద్ర ఒకరు. ఆరు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు వచ్చాయి. ధర్మేంద్రకు ఇద్దరు భార్యలు కాగా, ఒకరు ప్రకాశ్ కౌర్, మరొకరు హేమమాలిని. ఆయనకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. >>2



సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కొత్త సిజెఐగా సూర్యకాంత్

## సుప్రీం 53వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం

### ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు హాజరు

### తొలి రోజే 15 కేసుల విచారణ

**న్యూఢిల్లీ, నవంబరు 24:** సుప్రీంకోర్టు 53వ ప్రధానన్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ సూర్యకాంత్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సిజెఐగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆదివారం పదవీ విరమణ చేసిన సిజెఐ బిఆర్ గవాయ్‌స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఈ పదవిలో కొనసాగనున్నారు. సిజెఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణావాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర న్యాయశాఖ మంత్రితో సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. అలాగే ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ >>2

# సమాజంలో మార్పుకే నైతిక విలువల విద్య

### మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు

### తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలి

### రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో మంత్రి లోకేష్

### హాజరైన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు



సోమవారం విజయవాడల్లో నైతిక విలువల విద్యాసదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న చాగంటి కోటేశ్వరరావు. చిత్రంలో మంత్రి లోకేష్ తదితరులు

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** "నైతిక విలువల ద్వారా సమాజంలో మార్పు తేవాలని చంద్రబాబు నిర్ణయించారు, ముఖ్యమంత్రి తనను పిలిచి సమాజంలో నైతిక విలువలు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని కేబినెట్ ర్యాంకుతో నియమించారు. ఇది ఒక పవిత్రమైన బాధ్యత" అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నైతికవిలువలపై రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి వద్ద లైఫ్ లాంగ్ లెర్నర్‌ను నేను. నేను అనేకమంది వ్యక్తులను కలిసినపుడు అంతా కేబినెట్ ర్యాంకు హోదా కావాలని కోరుకునేవారు, అలాంటిది చాగంటికి కేబినెట్ ర్యాంకుఇచ్చినా కనీసం కప్పు కాఫీకూడా తాగలేదు. ప్రభుత్వ వాహనం ఉపయోగించలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లుకూడా ఆయనే చెల్లిస్తున్నారు. అలాంటి గొప్పవ్యక్తి ద్వారా ఈరోజు నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించి మీ భవిష్యత్తు కోసం అందిస్తున్నాం" అని వివరించారు.

**నైతిక విలువల ద్వారానే ఉత్తమ పౌరులు**

"మట్టి కుండలామారుతుంది, శిల శిల్పంలా తయారవుతుంది. చిన్న విత్తనం పెద్ద చెట్టుగా ఎదుగుతుంది. అలాగే బడిలో పిల్లలు చదువుతో పాటు నైతిక విలువలు నేర్చితే సమాజంలో ఆశిస్తున్న మార్పును సాధించగలుగుతాం. అణుశక్తిని బాబులా వాడటం వల్ల హిరోషిమా, నాగసాకీ నగరాల్లో ఎంత వినాశనం జరిగిందో అందరం చూశాం. అదే అణుశక్తిని విద్యుత్ తయారీకి వాడితే దేశానికి వెలుగు, అభివృద్ధి లభిస్తుంది. అలాగే పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపైనా ఉంది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**మహిళలను గౌరవించాలి**

"మహిళలను, పెద్దలను గౌరవించాలి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా నాకు ఈ నైతిక విలువలు నేర్పారు మా తల్లి భువనమ్మ. నా చిన్ననాటి నుంచీ ఆమె నాకు క్రమశిక్షణ నేర్పించారు. ఆమె ఎప్పుడూ కష్టపడాలి, నీవంతు ప్రజలకు సేవచేయాలని మాత్రమే చెప్పారు. ప్రభుత్వంగా చేయాల్సింది మేం చేస్తాం. చాగంటి గారి లాంటి గొప్పవ్యక్తులతో పుస్తకాలు రూపొందిస్తాం. కానీ అది సరిపోదు. మార్పు మన ఇంటి >>2

## ఐఎస్ జగన్నాథపురం నరసింహస్వామి

# ఆలయ అభివృద్ధికి చర్యలు



నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షిణ మండపానికి భూమిపూజ చేస్తున్న డిసిఎం పవన్

### రూ. 8.7 కోట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

### ఆలయ విస్తరణకు 30 ఎకరాలు కేటాయింపు

### మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**కొయ్యలగూడెం, నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐఎస్ జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చినసందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతో పాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ.8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధిపనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. సోమవారం ఐఎస్ జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రూ.3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ.3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. >>2

## నకిలీ మద్యం కేసు

## పోలీసు కస్టడీకి ఆరుగురు నిందితులు

**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో ఆరుగురు నిందితులను ఎక్సైజ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నిందితులను మూడు రోజుల పాటు సిట్ అధికారుల ప్రశ్నించనున్నాఉ. బాలాజీ, సుదర్శన్, కట్టా రాజు, కొడాలి శ్రీనివాసరావు, చైతన్యబాబు, అష్రఫ్‌లను అధికారులు విచారించి సమాధానాలను రాబట్టనున్నారు. కస్టడీ లోకి తీసుకోవడానికి ముంఆదు వారికి వైద్య పరీక్షలను చేయిస్తున్నారు. అందులో భాగంగా వారిని మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. అనంతరం వారిని వేర్వేరుగా విచారించనున్నట్లు అధికారులు తెలిపారు. వారిని పోలీసులు పలు అంశాలపై లోతుగా విచారిస్తున్నారు.

# ఇక 'ఆరోగ్యాంధ్ర'

### 10 మంది అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ

### వచ్చే నెల సిఎం అధ్యక్షతన సమావేశం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** బహుముఖ వ్యూహాలతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి రాష్ట్రప్రభుత్వం 10మంది ప్రముఖ అంతర్జాతీయ నిపుణులతో ఉన్నతస్థాయి సలహా మండలిని నియమించింది. ఈమేరకు తగు చర్చల అనంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనను సిఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆమోదించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా...2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ విడుదల చేసింది. ఈదిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయి. అత్యధికంగా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న 10 వ్యాధులకు సంబంధించి ఒక్కోవ్యాధికి అడ్వయిజరీ గ్రూపు ఏర్పాటు చేశారు. వ్యాధుల వారీగాప్రణాళికలను రూపొందించి ఆయా వ్యాధుల భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆధునిక సాంకేతికతో మెరుగైన వైద్య సేవల్ని అందించడానికి గేట్స్ ఫౌండేషన్, టాటా ఎండి, ఐఐటి చెన్నై మరియు స్వస్థి వంటి సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రణాళికలు అమలవుతున్నాయి. వీటితో పాటు పలు ఇతర >>2

## లిక్కర్ స్కాం నిందితుడు చెవిరెడ్డి ఆస్పత్రికి..

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత,మాజీ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉనన్ర ఆయన ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులోఉన్నారు. కాళ్ల వాపుతో బాధపడుతున్నానని భాస్కరరెడ్డి పోలీసులకు తెలిపారు. ఈమేరకు వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలను నిర్వహించారు. చికిత్స అనంతరం భాస్కర్ రెడ్డిని తిరిగి జైలుకు తరలించనున్నారు. గతంలో జూన్ నెలలో కూడా ఆయన గుండె నొప్పిగా ఉందనడంతో పోలీసులు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించారు. అయితే ఇటీవలే విజయవాడ ఎసిబికోర్టు కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి,సజ్జల శ్రీధర్‌రెడ్డి,అనిల్‌చోక్రా,చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు,బూనేటి చాణక్యులకు డిసెంబరు 5 వరకు రిమాండును పొడిగించింది.

# అన్నదాత అభివృద్ధికి 5 సూత్రాలు

### నీటి భద్రత, ప్రకృతిసేద్యం, టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సాయం- సూత్రాలతో రైతే రాజుగా ఉండే రాష్ట్రం నిర్మిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు



సోమవారం ఘంటసాల గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం కృష్ణ జిల్లా, ఆవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల గ్రామంలో ..రైతన్న మీకోసం.. కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్‌తో కలిసిప్రారంభించారు.ఈసందర్భంగా ఘంటసాల గ్రామంలో రైతులకు పంచసూత్ర ప్రణాళిక ఉద్దేశాన్ని, ఉపయో >>2

# రైతుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు: జగన్



**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులను చంద్రబాబు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు.రైతుల కష్టాల పట్ల ప్రభుత్వానికి కనీస కనికరం లేదన్నారు.రికార్డు స్థాయిలో పంటల ధరలు దారుణంగా పతనమైనా ప్రభుత్వం రైతుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని తెలిపారు. కూటమి పాలన కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక, ప్రభుత్వం నుంచి ఆసరా లేక రైతులు వేసిన పంటలను ట్రాక్టర్లతో దున్నేసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. రైతుల సమస్యలపై చర్చ జరగకుండా డైవర్షన్ చేయడానికి చేపట్టిన >>2

25-11pg2exHMNWJQETR 2_25-11pg2exHMNWJQETR.qxd 25/Nov/25 12:21 AM Page 1





సోమవారం కోల్‌కతాలో 'సర్' సర్వే చేస్తున్న బూత్ స్థాయి అధికారులు నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం

# ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం

>> ఆ డేటాను అవేర్ - 2.0కు లింక్ చేయాలి. దీన్ని అవేర్2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలి. ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో పెట్టాలి. ఈ మేరకు అనుమతులిచ్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలి. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 12 రోజులు, ఆరెంజ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 10 రోజులు, గ్రీన్ జోన్‌లో ఉన్న పరిశ్రమలకు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు అన్నింటినీ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మైనింగ్ పొల్యూషన్ విషయంలోనూ ఫోకస్ పెట్టి చర్యలు చేపట్టాలి. రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని కూడా అవేర్ లోకి తీసుకుంటాం. మైక్రో ఇరిగేషన్‌లోనూ పంటపొలాల్లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల దీర్ఘ కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీని కోసం బయో షీట్స్ వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. పొల్యూషన్ కంట్రోల్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయండి అని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కోరగా దీనికి సీఎం అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇక 'ఆరోగ్యాంధ్ర'

>> కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పథకాలు నడుస్తున్నాయి. ఈ ప్రణాళికల అమలు, ఫలితాలను సమీక్షి స్తూ ఆరోగ్యాంధ్ర సాధన దిశగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి 10 మందితో కూడిన ఉన్నతస్థాయి నిపుణుల సలహా మండలి ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

**నిపుణుల సలహా మండలి బాధ్యతలు..**

ప్రపంచ వ్యాప్త విధానాలు మరియు అనుభవాలు, సాంకేతిక నైపుణ్యం, వ్యూహ రచన మేళవింపుతో రాష్ట్రాన్ని ఆరోగ్య రంగంలో అగ్రస్థానంలో నిలపడానికి సలహా మండలి చేపట్టాల్సిన బాధ్యతలను ప్రభుత్వం ఈ క్రింది విధంగా స్పష్టం పేర్కొంది. స్వర్ణాంధ్ర విజన్2047 మేరకు రాష్ట్ర ప్రజలకు పూర్తి ఆరోగ్యం మరియు ఆర్థికం కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపకల్పన, మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ మరియు అసంక్రమిత(ఎన్సీడీ) వ్యాధుల నిర్మూలనకు అవసరమైన సృజనాత్మకత(ఇన్నోవేషన్)తో కూడిన, విస్తృత స్థాయిలో అమలు చేయగలిగిన మార్గాలను సూచించడం. వివిధ పథకాల పటిష్ట సమన్వయం కోసం సాంకేతిక ఆధారంగా లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యల్ని సూచించడం రాష్ట్రాన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ హెల్త్ హబ్ గా రూపొందించడం

**వచ్చే నెలలో మొదటి సమావేశం.**

డిసెంబరు మధ్యలో ఈ ఉన్నతస్థాయి అంతర్జాతీయ నిపుణుల సలహా మండలి మొదటి సమావేశం సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగనుంది. ఈ సమావేశంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యానికి సంబంధించి విధి విధాన అంశాలపై విస్తృత చర్చలు జరుగుతాయి. సలహా మండలి ఏడాదిలో కనీసం రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. సలహా మండలిలో సభ్యులుగా సర్ పీటర్ పయట్, యుఎన్ ఎయిడ్స్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్., డాక్టర్ సౌమ్య స్వామినాథన్, డబ్ల్యూహెచ్ఓ మాజీ ప్రధాన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టేవ్, డీన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, సింగపూర్ విశ్వవిద్యాలయం, డాక్టర్ గగన్ దీప్ ఖాన్, డైరెక్టర్ , బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్, ఏఐజి హాస్పిటల్ హైదరాబాద్. ప్రొఫెసర్ మార్గరెట్ ఎలిజిబెత్ క్రుక్, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డాక్టర్ నిఖిల్ టాండన్, ప్రొఫెసర్ ఎయిమ్స్ న్యూఢిల్లీ, రిజ్వాన్ కొయిట, ఛైర్మన్ నేషన్ ఎక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పటల్స్, శ్రీకాంత్ నాదముని, ఖోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకులు. మిస్ ఆర్తి అహూజా, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఉంటారు.

# కొత్త సిజెఐగా సూర్యకాంత్

>> స్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును రాష్ట్రపతి భవన్ వద్ద వదిలేసి, తన స్వంత కారులో ఇంటికెళ్లిపోయాడు. అధికారిక కారును కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం వదిలివెళ్లినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన కేసులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. సత్వర న్యాయాన్ని అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేసులు భారీగా పేరుకుపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. వాటిని పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యమని చెప్పారు. జిల్లా, సబ్-కోర్టుల పనితీరులో ఉన్న సవాళ్లను గుర్తించడానికి హైకోర్టులతో సంప్రదింపులు జరుపుతానని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించడానికి ఐదు, ఏడు, తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాలను నియమిస్తానని, అతి త్వరలోనే ఈప్రక్రియ పూర్తవుతుందని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కోర్టులపై భారాన్ని తగ్గించడానికి మధ్యవర్తిత్వం, ఇతర ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రాలు, కేంద్రం మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి కమ్యూనిటీ మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతల చేపట్టిన రోజునే 15 కేసులు విచారించి తనదైన ముద్ర వేశారు. అందరికీ సత్వర న్యాయమందించడమే లక్ష్యమని చెప్పిన మాటలకు కట్టుబడి సిజెఐ కార్యరూపంలోకి దిగారు.

**ఎవరీ జస్టిస్ సూర్యకాంత్ అంటే...**

1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో సూర్యకాంత్ ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బీహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.

# ధర్మేంద్ర ఇకలేరు

>> ఆయన సూపర్ హిట్ చిత్రాల్లో షోలే, ధరమ్ వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే, గజబ్, దో దిశాయే, ఆంఖే, షికార్, ఆయా సావన్ ఝూమ్ కే, జీవన్ మృత్యు, మేరా గావ్ మేరా దేశ్, యాదోం కీ బారాత్ సహా మరెన్నో ఉన్నాయి. 1935 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. సన్నీ డియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్ ఆయన సంతానమే. 1960లో దిల్ బీ తేరా హమ్ బీ తేరాతో ధర్మేంద్ర నటుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఆయన చివరి చిత్రం ఇక్కీస్ త్వరలో విడుదల కానుంది. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి బిజెపి ఎంపీగా గెలుపొందారు. ఆమిర్ ఖాన్, అభిషేక్ బచ్చన్ వంటి ప్రముఖులు విలే పార్లేలోని శ్మశానవాటికకు చేరుకుని ఆయనకు నివాళులు అర్పించారు. 1935లో పంజాబ్‌లో జన్మించిన ధర్మేంద్ర, 1950ల చివర్లో ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ నిర్వహించిన జాతీయ స్థాయి టాలెంట్ హంట్ ద్వారా వెలుగులోకి వచ్చారు. ఎందరో యువకులతో పోటీపడి విజేతగా నిలిచి, సినీ రంగంలోకి అడుగుపెట్టారు. అందమైన రూపం, సహజమైన నటనతో అనతికాలంలోనే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. రొమాంటిక్ హీరోగా, యాక్షన్ స్టార్‌గా, కామెడీ నటుడిగా ఇలా అన్ని పాత్రలలోనూ అద్భుతంగా రాణించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచారు. తొలి సినిమాకు సంతకం చేసే సమయంలో తనకు పెద్ద మొత్తంలో అడ్వాన్స్ వస్తుందని ధర్మేంద్ర ఎంతో ఆశపడ్డారు. కనీసం 500 రూపాయలైనా ఇస్తారని ఉత్సాహంగా ఎదురుచూశారు. కానీ, నిర్మాత టి.ఎం. బిహారీ, ఆయన సహచరుడు ఠక్కర్ తమ జేబుల్లో ఉన్న డబ్బంతా తీసి కేవలం 51 రూపాయలను ఆయన చేతిలో పెట్టారు. ధర్మేంద్ర స్వయంగా 1977లో ఓ ఉర్దూ మ్యాగజైన్‌లో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. వాస్తవానికి ఆయన మొదట షోలా ఔర్ షబ్నమ్ సినిమాకు సంతకం చేసినప్పటికీ, దిల్ భీ తేరా హమ్ భీ తేరేభి ముందుగా విడుదల కావడంతో అదే ఆయన తొలి చిత్రంగా నిలిచింది. కష్టకాలంలో ఆయనకు అండగా నిలిచింది తొలి చిత్ర దర్శకుడు అర్జున్ హింగోరానీ. చేతిలో ఆ 51 రూపాయలు తప్ప ఏమీ లేని ధర్మేంద్రకు హింగోరానీ తన ఇంట్లోనే ఆశ్రయంకల్పించారు. అంతేకాదు, భోజనానికి కూడా ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత కూడా వీరి బంధం కొనసాగింది. హింగోరానీ తీసిన అనేక చిత్రాలలో, ముఖ్యంగా కె అక్షరంతో మొదలయ్యే టైటిల్స్ ఉన్న కహానీ కిస్మత్ కీ, ఖేల్ కిలాడీ కా, కాతిలోం కే కాతిల్ వంటి సినిమాల్లో ధర్మేంద్రనే హీరోగా నటించారు. కొన్ని చిత్రాల్లో ఆయన కుమారుడు సన్నీ డియోల్ కూడా నటించడం విశేషం. ఫూల్ ఔర్ పత్తర్ చిత్రంతోస్టార్‌గా ఎదిగిన ధర్మేంద్ర, షోలేలో పోషించిన వీరూ పాత్రతో చరిత్రలో నిలిచిపోయారు. చుప్కే చుప్కే తో తన కామెడీ టైమింగ్‌ను నిరూపించుకోగా, యాదోంకీ బారాత్ వంటి చిత్రాలతో యాక్షన్ హీరోగా స్థిరపడ్డారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆయన్ను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. తన నటన, నిరాడంబరతతో కోట్లాది మంది అభిమానులను సంపాదించు కున్న ధర్మేంద్ర, భౌతికంగా దూరమైనా తన సినిమాల ద్వారా ఎప్పటికీ చిరంజీవిగా నిలిచిపోతారు



సోమవారం అమృత్‌సర్‌లోని స్వర్ణాలయం వద్ద సిక్కులు 'నగర కీర్తన' చేసిన దృశ్యం

# ఆలయ అభివృద్ధికి చర్యలు

>> దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరిశీలించారు.

**30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత**

శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పవన్ కల్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కల్యాణ్ ఆలయ అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్‌కి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

**ఐ.ఎస్. జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రెయిన్ పరిశీలించిన పవన్**

ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణంలో ఎన్ని పొరలు ఉంటాయి? ఎంత లోతులో నిర్మించారు? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న ఇంటి నుంచి ఒక బిందె నీటిని వంపి పని తీరుని పరిశీలించారు. రూ.77,173 నిర్మాణ వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేవలం మూడు రోజుల్లో ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు తెలియజేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో మురుగు నీటి నిర్వహణ మెరుగుపర్చేందుకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను తీసుకువచ్చారు. మలి విడత పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐ.ఎస్.జగన్నాథపురంలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్ పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# రైతుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు: జగన్

>> పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం అని జగన్ అభియోగించారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టింగ్‌లో సిఎం చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు.. పంటల ధరలు పతనమై దీన స్థితిలో ధరల స్థిరీకరణకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ 18 నెలల కాలంలో 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సిబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారన్నారు. తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షలాది మంది రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. అలాగే రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. పిఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ రెండేళ్లలో రూ.40 వేలకు రైతులకు ఇచ్చింది రూ.10 వేలు మాత్రమేనని చెప్పారు. చంద్రబాబు మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసారు. ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# నైతిక విలువల విద్య

>> నుంచే మొదలు కావాలి. తల్లిదండ్రులుగా మనపై ఉన్న పెద్ద బాధ్యత ఇది. తెలుగుభాషలో కొన్ని వాడుక పదాలు ఉన్నాయి.. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు అని ఎవరైనా తక్కువగా మాట్లాడితే నాకు చాలా బాధ కలిగేది. అలాంటి మాటలకు పూర్తిగా ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా మా లోకేష్ అన్నకు చెబుతామని చెప్పండి. మహిళలను గౌరవించినపుడే సమాజం బాగుపడు తుంది.. సినిమాల్లో, వెబ్ సీరీస్‌ల్లో మహిళలను అవమానించే డైలాగులు, సన్నివేశాలు ఉండకూడదు అని సిఎం, ఉప ముఖ్యమంత్రితో చర్చించాం" అని మంత్రి లోకేష్ వివరించారు.

**సమాజంలో మార్పు కోరుకుంటున్నా**

"విద్యాశాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత పాఠ్య పుస్తకాలు పరిశీలించాను. అందులో ఇంటి పనులు చేస్తున్న ఫోటోలన్నీ మహిళలవే కనిపించాయి. వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి, 50-50గా మార్పు చేశాము. పనులు చేస్తున్న మగవారి ఫోటోలు కూడా 50శాతం పెట్టాం. ఇంటిపనుల కూడా ఇద్దరూ సమానంగా చేయాల్సి ఉంది. నేను అమెరికాలో చదుకునేటప్పుడు నా భార్య బ్రహ్మణి నేను ఇంటిపనులు చెరోసగం చేసేవాళ్లం. మాకు ఎలాంటి భేషజం లేదు. అలాంటి మార్పు సమాజంలో రావాలని బలంగా నమ్ముతున్నా అన్నారు.

**తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టండి**

"కెజి నుంచి పిజి వరకు కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. అందులో ఇప్పటికే తొలి అడుగు వేశాం. పిల్లలకు అందించే బ్యాగులు, పుస్తకాలు, బెల్ట్‌లపై రాజకీయపరమైన ఆనవాళ్లు లేకుండా చేశాం. వాటిపై ఎక్కడా మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఫోటోలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి పేరుతో విద్యార్థులకు కిట్స్ అందించాం. డొక్కా సీతమ్మగారి పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రతి శనివారాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించాం. మేము బాధ్యత గల ప్రభుత్వంగా పనిచేస్తున్నాం. ఎంతోమంది మహనీయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థానాలకు చేరుకున్నారు. మీ అందరిలో ఆ శక్తి ఉంది. తల్లిదండ్రులు ఎంతో త్యాగం చేసి ప్రతిరూపాయి మీకోసం ఖర్చుపెడుతున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. సమాజంలో నైతిక విలువలు చాలా అవసరం అన్నారు.

**మాకు చాగంటి దిశానిర్దేశం చేయాలి**

"మాకు మార్గదర్శకత్వం ఇచ్చి నడిపించాల్సిన బాధ్యత చాగంటిపై ఉంది. 42ఏళ్ల వయసులో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. దీనిని ప్రజలు నాపై పెట్టిన పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నా. మీ డైరక్షన్‌లో పనిచేయడానికి విద్యాశాఖ యంత్రాంగ యావత్తు సిద్ధంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలను అన్ని జిల్లాలు, పార్లమెంటు నియోజకవర్గాలు, అసెంబ్లీ కేంద్రాల్లో నిర్వహించాలన్నది నా ఆలోచన. కేవలం ఉపాధ్యాయులు, పిల్లలతోనే కాకుండా ప్రజలను కూడా భాగస్వాములను చేసి చైతన్యం తీసుకురావాలి.. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సాధనలో నెం.1గా చేయాలని మేమంతా తపనతో పనిచేస్తున్నాం. నైతిక విలువలుకూడా ఉన్నపుడు ఎపి అన్నిరంగాల్లో అగ్రగామిగా తయారవుతుంది, అందుకు మీరు మాకు మార్గదర్శకత్వం వహించాలి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్మశా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత అభివృద్ధికి 5 సూత్రాలు

>> గాలను మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వరకూ "రైతన్నా మీకోసం" పేరుతో కార్యక్రమాలు చేపడతున్నామని, డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహిస్తామని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా రైతు నిలబడేలా, వ్యవసాయం కొనసాగించేలా ఒక వ్యవస్థ ఉండాలి. రైతుకి భరోసా ఇవ్వగల శాశ్వత పరిష్కారాన్నిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువస్తున్నారు. ఆ నిర్ణయమే రైతన్న మీకోసం కార్యక్రమం అని పేర్కొన్నారు.

**ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలి..**

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండటంతో, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది. గ్రామం బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. అందుకే ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. రైతు ఆదాయం పెంపు, ఇన్‌పుట్ వ్యయాల తగ్గింపు, పంటలకు హామీ ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలపరచడం వంటి చర్యలు రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా సృష్టిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి పంచసూత్రాలను కనీసం 20 నిమిషాలపాటు వివరించేందుకు పెద్దస్థాయి కార్యక్రమం చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ పంచసూత్రాలు ఏమిటి? రైతుకి ఎలా మేలు జరుగుతుంది? భవిష్యత్తులో ఎలా స్థిర ఆదాయం వస్తుంది? ఏ ఇబ్బందులు లేకుండా వ్యవసాయం ఎలా ముందుకు సాగుతుంది? అనే విషయాలు ప్రతి రైతుకు స్పష్టంగా చెప్పడం మా లక్ష ్యమని తెలిపారు. నీటి పారుదల, రైతు అభివృద్ధికి మొదటి అస్త్రం అని, వ్యవసాయం చేయాలంటే ముందుగా నీరు అవసరం. నీరు లేకపోతే రైతు కష్టమే. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నారని వివరించారు.

**యాంత్రికరణ అగ్రిటెక్ రైతు భవిష్యత్ ఆయుధం.**

వ్యవసాయంలో కూలీల ఖర్చులు పెరుగుతున్నాయని, అందుకే యాంత్రికరణ తప్పనిసరి అని మంత్రి అన్నారు. ఒకప్పుడు ట్రాక్టర్ కనిపించినా ఆశ్చర్యపోయేవాళ్లం, ఇప్పుడు ప్రతి గ్రామంలో యాంత్రికరణే ఆధారం, కోత నుండి మోత వరకు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో అన్ని యాంత్రికరణ పరికరాలు అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని, రైతులు దీనిని వినియోగిస్తేనే లాభాలు ఎక్కువగా వస్తాయని అన్నారు. పంట పండిస్తే సరిపోదు. స్థానికంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఉంటేనే రైతుకి అసలు లాభం వస్తుందని మంత్రి చెప్పారు. అధిక దిగుబడులు వచ్చినా ధరలు రాక రైతులకి జరిగిన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అండగా నిలిచిందని, బడ్జెట్‌లో 300 కోట్లు పెట్టినా, అవసరాన్ని బట్టి దాదాపు 1000 కోట్లు ఖర్చు చేసి రైతు పంటలు కొనుగోలు చేసామన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కు రావాలని, లేదా అసెంబ్లీకి వస్తే చర్చించుకుందామని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

## వారం - వర్జ్యం

**25-11-2025**, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి రా.10.54
ఉత్తరాషాఢ రా.11.55,అనూరాధ కార్తె
వర్జ్యం : తె.4.11-5.53
దు.ఉ.8.32-9.17, రా.10.03-10.48
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:**సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** కొన్నిన మొండి బాకీలు వసూలవుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరుల నుండి శుభవార్తలు.

**మిథునం:** ఉద్యోగులకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

**కర్కాటకం:**సున్నితమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్వల్ప ధనలాభం కల్గుతుంది.

**సింహం:**పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి. వివాహ యత్నాలు ఫలిస్తాయి. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

**కన్య :**బంధువర్గంతో ఏర్పడిన విభేదాలు మరింత ఇబ్బందికరంగా మారక ముందే తగు జాగ్రత్తలు పాటించండి.

**తుల :** చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలుతీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆహార, ఆరోగ్య నియమాలను పాటిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో ఎదురైనా ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. ఋణ బాధలు తొలగుతాయి.

**మకరం:** ముద్రణా, ప్రచురణ వ్యాపార రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి.

**కుంభం:** విదేశాలు, విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. అధిక ధనార్జనకు విదేశీయానమే మేలని భావిస్తారు.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఏ క్షణమైనా జాబ్ క్యాలెండర్

## విభాగాల వారీగా ఖాళీల సమాచార సేకరణ పూర్తి

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ క్షణమైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే విభాగాల వారీగా ఖాళీల సమాచారాన్ని సేకరించింది. ఆయా శాఖల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలు, కాంట్రాక్టు ఉద్యోగుల పూర్తి వివరాలను సేకరించే పనిలో పడింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయిస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. మరికొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇందులో ఖాళీల వివరాలను ఆయా విభాగాధిపతులు నిర్ధారించాల్సి ఉంది. అందిన మాచారం మేరకు అన్ని శాఖల్లో దాదాపు 30 శాతం మేర ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. వీటిలో కొన్ని పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. డీఆర్‌కు వచ్చే ఖాళీలు 99 వేల వరకు ఉండే అవకాశం ఉంది. మరో 24 విభాగాలు ఖాళీల వివరాలను నిర్ధారించలేదు. అలాగే ఇంకో 21 శాఖల వివరాల నమోదు ప్రాసెస్‌లో ఉంది. ఇవన్నీ పూర్తయితే మొత్తం ఖాళీల లెక్క ఓ కొలిక్కి వస్తుంది

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు ఇవే..**

రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలు ఉన్నాయి. ఈ శాఖలోని 4,787 ఖాళీలను అధికారులు నిర్ధారించారు. ఇందులో నేరుగా నియామకాలకు వచ్చేవి 2,552 వరకు పోస్టులు ఉన్నాయి. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసులు తొలగించి భర్తీ చేసేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27వేల ఖాళీల్లో 23 వేల పోస్టులను నియమించుకునే అవకాశం ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకుపైగా ఖాళీలు ఉండగా.. వీటిల్లో 2,600 పోస్టులు నియామకాలకు సిద్ధంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుండగా.. వీటిలో డీఆర్ పోస్టులు 2,400 వరకు ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖలో 26 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మరో మూడు వేల పోస్టులను ఇన్‌సర్వీస్ పదోన్నతులతో భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలు ఉన్నాయి. వీటిలో 1,820 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. పాఠశాల విద్యలో బోధన, బోధనేతర అన్ని రకాల ఖాళీలు కలిపి 30 వేల వరకు ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో 10 వేల వరకు పోస్టులు ఉండే అవకాశం ఉంది. ఇక పాఠశాల విద్య శాఖతో సహా దాదాపు 24 విభాగాల్లో ఖాళీల వివరాలను ఇంకా నిర్ధారించలేదు. వీటన్నింటి లెక్కలు తేలితే నిరుద్యోగుల ఆశలు మళ్లీ చిగురించే అవకాశం ఉంది.

# తూర్పు తీరానికి వైజాగ్‌ను ఆర్థిక ఇంజిన్‌గా మారుస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతూ, దేశంలోనే అత్యంత శక్తివంతమైన తీరప్రాంత కేంద్రంగా రూపాంతరం చెందుతోందని ప్రముఖ జాతీయ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన కథనంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ కథనంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, విశాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వ లక్ష్యాలను స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా విస్తరిస్తున్న టెక్ రంగం, ఏఎంటిజెడ్ నాయకత్వంలోని మెడ్‌టెక్ హబ్, అద్భుతమైన సహజ సౌందర్యం కలగలిపి విశాఖలో అనంతమైన అవకాశాలకు తలుపులు తెరుస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గూగుల్ ఎఐ పెట్టుబడుల నుంచి అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌ల వరకు, హిల్‌టెక్ క్యాంపస్‌ల నుంచి కొత్త ఎయిర్‌పోర్ట్, మెట్రో రైల్ నిర్మాణం వరకు ప్రతీ అంశం వైజాగ్ ప్రగతికి నిదర్శనమని ఆయన వివరించారు.

# హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

## రూ.20 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2024 నుండి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.20 లక్షలునుండి రూ.25 లక్షలుకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినట్లు మంత్రి తెలిపారు.

# ధర్మేంద్ర మృతికి పవన్ సంతాపం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ నటులు ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ధర్మేంద్ర మృతిపై సంతాప ప్రకటన విడుదల చేసారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారు. ధర్మేంద్ర గారి కుమారులు శ్రీ సన్నీ డియోల్, శ్రీ బాబి డియోల్, సతీమణి శ్రీమతి హేమమాలినికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# నేటి నుంచి కడప జిల్లాలో మూడు రోజుల పాటు జగన్ పర్యటన

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కడప జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించ నున్నారు. ఈ నెల 25,26,27 తేదీల్లో అయన జిల్లాలో పర్యటన షెడ్యూలు విడుదలైంది. వ్యక్తిగత కార్యక్రమాలు,ప్రజాదర్బార్‌తో పాటు పలు కీలక ప్రైవేట్ కార్యక్రమాలలో జగన్ పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా, నవంబర్ 25వ తేదీన ఆయన మధ్యాహ్నం బెంగుళూరు నుంచి ప్రత్యేక వాహనంలో కడప జిల్లా పులివెందులకు చేరుకుంటారు. ప పులివెందులకు చేరుకున్న అనంతరం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ కార్యకర్తలు,నాయకులతో ఆయన సమావేశమై వారి సమస్యలను,వినతులనను స్వీకరించే అవకాశం ఉంది.నవంబరు 26వ తేదీన ఆయన పూర్తి స్థాయిలో ప్రైవేట్ కార్యక్రమాలకు కేటాయించారు. ఈ రోజు ఆయన స్థానిక నాయకులకు సంబంధించిన వివాహ వేడుకకు హాజరవుతారు. దీంతో పాటు పలువురిని వ్యక్తిగతంగా లిసి మాట్లాడనున్నారు. అనంతరం, పర్యటన ముగించుకుని నవంబర్ 27వ తేదీన పులివెందుల నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి బెంగుళూరుకు పయనం కానున్నారు. మూడు రోజుల పర్యటన నేప థ్యంలో, పులివెందుల లోని క్యాంప్ కార్యాలయం,పరిసర ప్రాంతాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా ఏరా ్పట్లు చేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు చర్యలతో వక్ఫ్ ఆస్తుల రక్షణకు మార్గం

## - రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**సచివాలయం,నవంబర్ 24,ప్రభాతవార్త :** ఉమ్మీద్‌చట్టం అమలు ప్రారంభదశలో ముతవల్లిల నిరసన,న్యాయపరమైన అనిశ్చితి అలాగే ఉమ్మీద్ పోర్టల్లో నెలకొన్న సాంకేతిక సమస్యల వలన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 4,748రిజిస్టర్డ్,10వేలకు పైగా అన్‌రిజిస్టర్డు వక్ ఫ్ఆస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ తీవ్రంగా నెమ్మదించిందని ఏపి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.ప్రస్తుత గడువుతో వేలాది వక్ ఫ ఆస్తుల డేటా అప్‌లోడ్ పూర్తి చేయడం కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ఈ నెమ్మ దింపుతో ముస్లీం సమాజంలో ఆందోళన పెరిగిందని తెలిపారు.ఈ మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నివేదించగానే ఆలస్యం చేయకుండా ఉమ్మీద్ పోర్టల్ అప్‌లోడ్ గడువును మరో 12నెలలు పొడిగించగానే ఆలస్యం రిజిజు జీ కి లేఖ రాశారని వివరించారు. చంద్రబాబు వేగవంతమైన నిర్ణయం వక్ ఫ ఆస్తుల రక్షణపై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన,కట్టుదిట్టమైన ధోరణిని చూపుతుందని తెలిపారు.వక్ ఫ ఆస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఏ ఒక్క ఆస్తి డేటా కూడా మిస్ కాకుండా అన్ని వివరాలను ఖచ్చితంగా నమోదు చేస్తున్నామని తెలిపారు.వక్ఫ్ ఆస్తులు ఒక తరానికి చెందినవి కాదని తరత రాలకు రక్షించాల్సిన విశ్వాస సంపదని,వాటి రక్షణ తమ కర్తవ్యమే కాదు కట్టుబాటు అని అన్నారు.మొత్తం 14వేలకు పైగా ఉన్న వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్ పూర్తి చేసి భద్ర పరచడానికి వక్ ఫ బోర్డు సిద్దంగా ఉందన్నారు.

# అవగాహన రాహిత్యం



**ఉపయోగంలోకి రాని సొంత నెయ్యిప్లాంట్ ! - నిర్వహణ భారమనే రిబ్బన్ కత్తిరింపునకు దూరం!**

**ప్రభాతవార్తప్రతినిధి - తిరుమల:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాల తయారీనుండి అన్నప్రసాదాల తయారికీ వినియోగించేందుకు అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యిని టిటిడినే సొంతంగా సమకూర్చుకునేందుకు ఏర్పాటుచేసిన నెయ్యిప్లాంట్ రెండున్నరేళ్ళుగా ఉపయోగంలోకి రాకపోతోంది. దాదాపు ఇరవైకోట్లరూపాయల వరకు పక్కాభవనం, అత్యాధునిక యంత్రాల కొనుగోలుకు టిటిడి నిధులు వెచ్చించింది. నెయ్యిప్లాంట్‌ను ఎప్పుడో అందుబాటులోకి తీసుకురావాలని గత టిటిడి బోర్డు పెద్దలు నిర్ణయించినా నిర్వహణకు ఆసక్తిచూపేవారే లేకపోవడంతో ఈ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. నెయ్యిప్లాంట్ భవన నిర్మాణాన్ని కూడా ఆప్కాన్స్ సంస్థ చేపట్టింది. అప్పటి బోర్డు ఇందుకు అన్ని రకాల సన్నాహాలు చేసింది. అయితే రిబ్బన్‌కత్తిరించేందుకు ముహూర్తం ఖరారుకాలేదు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ మూడుపూటలా రుచికరంగా నెయ్యితో తయారుచేసే నైవేద్యప్రసాదాలతో బాటు అన్నప్రసాదాలకు స్వచ్ఛమైన ఆవునెయ్యి వినియోగిస్తుంటారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలతో బాటు తిరుమలలోని గోశాలలో దేశవాళీ గోవులు 500 వరకు ఉన్నా యి. ఇవన్నీ కూడా గతంలోనే దాతల సహ కారంతో గోశాలకు చే ర్చారు. వీటితో పాల ఉత్పత్తి పెరిగింది. రెండు వేల వరకు ఆవులు గోశాలలో ఉన్నాయి. ప్రతిరోజూ వీటిద్వారా దాదాపు వెయ్యిలీటర్లపైగా పాలు సేకరిస్తున్నా 700 లీటర్ల వరకు పాలు తిరుమలకు వస్తున్నాయి. అన్నప్రసాదాలతో బాటు తిరుమలలోని క్యూలైన్లు, కంపార్టు మెంట్లలో వేచివుండే భక్తులకు పాలు, టీ,కాఫీ ఈ పాలనే వాడుతూన్నారు. ఇదేగాక ప్రతి శుక్రవారం వేకువజామున మూలవిరాట్టుకు నిర్వహించే అభిషేకసేవలో స్వచ్ఛమైన దేశవాళీ గోవుల పాలనే వినియోగిస్తున్నారు. గతంలో టిటిడికి అవసరమైన ఆవునెయ్యి స్వచ్ఛమైనది రాకపోతుందనే గ్రహించిన టిటిడి అధికారులు సొంతంగా దేశవాళీ గోవుల నుండి సేకరించిన పాలద్వారా నాణ్యమైన నెయ్యిని రాబట్టాలని యోచించారు. తిరుపతిలోని టిటిడి నెయ్యిప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకు రావడానికి రోజుకు 2వేల లీటర్లు పాలు అవసరం. దీనిద్వారా 80 కిలోల నెయ్యి తయారుచేయవచ్చునేది నిపుణుల అంచనా. రోజుకు 15వేల లీటర్లు పాలు సేకరిస్తే 650కిలోల నెయ్యి ఉత్పత్తి చేయవచ్చునే ఆలోచనతో తిరుపతిలో ప్లాంట్ నెలకొల్పడం సదుద్దేశం. కానీ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నెలకొల్పినా వినియోగంలోకి తీసుకురాలేకపోతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోని టిటిడి బోర్డు పూర్తిగా వ్యయాన్ని తగ్గించి స్వామివారి నిధులు దుబారా కాకుండా చూస్తున్నా నెయ్యిప్లాంట్‌ను అందుబాటులోకి తెస్తే ఇంకా కొంతవరకు ఖర్చులు తగ్గుతాయి. అంతేగాక స్వచ్ఛమైన ఆవునెయ్యితోనే దేవదేవునికి నైవేద్యప్రసాదాలు తయారీచేసేందుకు మార్గం సుగమమనేది టిటిడి వర్గాల సమాచారం. మరీ టిటిడి బోర్డు, అనుభవజ్ఞుడైన ఇఒ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ నెయ్యిప్లాంట్‌ను వినియోగించుకునేలా చూడటంలో మరింత సఫలీకృతులవుతారేమో చూడాల్సిందే.

# ఇక స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

## ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష



**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షి ంచాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచనలు ఇచ్చారు.

# లడ్డూ కల్తీపై పవన్ మరోసారి భావోద్వేగ స్పందన

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** లడ్డూ కల్తీపై పవన్ కల్యాణ్ మరోసారి బావోద్వేగంగా స్పందించారు. వారు మన నమ్మకాన్ని విచ్చిన్నం చేశారని భావోద్వేగంతో ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఐదేళ్ల కాలంలో సగానికి పైగా భక్తులు ఇచ్చిన లడ్లూ నెయ్యి కాని నెయ్యితో తయారు చేశారని సిట్ గుర్తించింది. ఈ అంశంపై మీడియాలో వచ్చిన కథనాన్ని షేర్ చేసిన పవన్ కల్యాణ్.. తన ఆవేదన వ్యక్తం చేసారు. మన తిరుమల కేవలం ఆలయం కాదు అది మన భక్తికి మూలం. గత ప్రభుత్వ హయాంలో (2019-24) అంచనా ప్రకారం 10.97 కోట్ల మంది మీరు.. మీ బంధువులు.. తనతో సహా అందరూ తిరుమల ఆలయానికి వెళ్లామన్నారు. ప్రతిరోజూ 60,000 మంది భక్తులు సామాన్యుడి నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తితో సహా అత్యున్నత రాజ్యాంగ ప్రముఖుల వరకు వెళ్లారన్నారు. మనం ఎంతో భక్తి భావంతో వెళ్తే.. మునుపటి టిటిడి బోర్డు, అధికారులు మన హృదయాలను విచ్ఛిన్నం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారు మన భక్తికి ద్రోహం చేశారు.. ప్రతి ఒక్క భక్తుడు మోసపోయాడు. వారు నియమాలను ఉల్లంఘించలేదు మనం వారిపై ఉంచిన పవిత్ర నమ్మకాన్ని వారు విచ్చిన్నం చేశారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఘోరంగా కల్తీ చేసి.. మళ్లీ అందులో అది కల్తీ కాలేదు.. ఇది కల్తీ కాలేదని కబుర్లు చెబుతున్నారు.

# ఆ రోజు చోరీ చేసినా చూడలేదా?

## - విజిలెన్స్‌వాళ్లకు ఎలా చిక్కాడు

## - అప్పటి పరకామణి విధుల్లోని సిబ్బందిని ప్రశ్నించిన సిఐడి

**తిరుపతి,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల కానుకలు లెక్కించే తిరుమలలోని పరకామణిలో 2023 ఏప్రిల్‌లో విదేశీకరెన్సీ చోరీజరిగినా అక్కడి సిబ్బందిగా మీరు చూడలేదా, విధుల్లోని విజిలెన్స్ అధికారి ఎలా పట్టుకున్నాడనే కోణంలో సిఐడి అధికారులు అప్పటి సిబ్బందిని ప్రశ్నించినట్లు తెలిసింది. పట్టుబడిన అతను ఇలా ఎన్నిరోజులుగా ఎంతకాలంగా విలువైన విదేశీ కరెన్సీని చోరీచేసినా మీరెవరు గమనించలేదా అనే ప్రశ్నలు అడిగారని తెలుస్తోంది. అయితే వాళ్ళు విధుల్లో ఉంటే అవేమీ చూడబోమని, లెక్కింపు వరకే భక్తితో దృష్టి పెడతామని చెప్పినట్లు సమాచారం. సోమవారం తిరుపతిలో సిఐడి అధికారులు కొందరు సిబ్బందిని విచారణ చేశారు. సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఎస్పీ,డిఎస్పీల బృందం వేర్వేరుగా విచారణ చేపట్టి అనేక కోణాల్లో రవికుమార్ తీరుపై సమాధానాలు రాబట్టింది.

# సమాజ ఉద్ధరణకు విద్య తోడ్పడాలి

## అమ్మకు చెప్పలేని పని జీవితంలో చేయకూడదు

## విలువల విద్యాసదస్సులో చాగంటి

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నిర్వహించిన "విలువల విద్యాసదస్సు "లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ.. విలువల విద్య గురించి ప్రవచిస్తూ నాకు ఈ కర్తవ్యాన్ని అప్పగించినప్పుడూ సిఎం చంద్రబాబు నాతో ఒక మాట అన్నారు. నైతికత అనేది కుటుంబంలో ప్రారంభం కావాలని అన్నారు. తల్లి మాట వినడం, తండ్రి మాట వినడం, అన్నదమ్ములను ప్రేమించడం ప్రారంభమైతే.. సమాజాన్ని ప్రేమించడం తనంత తానుగా అలవాటవుతుంది. ఇవాళ కుటుంబాల్లో విలువలు తగ్గిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అవగాహన తగ్గిపోతోంది. కాబట్టి మీరు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేసినా, ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసినా కుటుంబ విలువలను దృష్టిలో పెట్టుకుని కుటుంబ విలువలు పెరగడానికి దోహదపడే విధంగా మీ ప్రవచనాలు, ప్రసంగాలు చేయాలని సిఎం చంద్రబాబు కోరారు" అని గుర్తుచేశారు. "కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం. తల్లి కడుపున పుడతాం. నిజానికి ఈ తల్లి కడుపున పుట్టాలి అని ఎవరూ నిర్ణయించుకోరు. తల్లి కడుపులో 9 నెలలు పెరుగుతాం. కంటికి రెప్పలా తల్లి తన పిల్లలను కాపాడుకుంటుంది. తండ్రి గొప్ప ధనవంతుడు కావొచ్చు, గొప్ప అధికారి కావొచ్చు.. కానీ పుట్టినటువంటి పసిబిడ్డ ఆకలితో ఏడుస్తుంటే.. ఆ పసిబిడ్డకు పాలు పట్టగలిగినటువంటి శక్తి అమ్మకు మాత్రమే ఉంటుంది. బిడ్డను రక్షి ంచుకోవాలనే తాపత్రయం, తిరుగులేని ప్రేమ తల్లికి మాత్రమే ఉంటుంది. అది కేవలం మనిషిలోనే కాదు.. ప్రతి ప్రాణిలో ఉంటుంది. స్త్రీ ప్రాణి ఎక్కడున్నా బిడ్డలను కడుపులో పెంచుకోవడం, కడుపును గర్భాలయం చేయడం, కన్నబిడ్డలకు పాలిచ్చి పెద్దచేయడం, అంత ప్రేమతో స్త్రీ చేసే త్యాగం లేకపోతే సమాజం లేదు. శంకరాచార్యుల వారు అమ్మ మీద మాత్రమే ఐదు శ్లోకాలు చెప్పారు. అమ్మలాంటి ప్రాణి లోకంలో లేదు" అని చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ॥అమ్మ అంటే ప్రేమైక మూర్తి. అమ్మలాంటి వ్యక్తి జీవితంలో ఇక దొరకదు. జీవితంలో అన్నిటికన్నా పెద్ద నేరం ఏమిటంటే.. అమ్మకు చెప్పలేము అన్న పని మనం చేయడమే. ఏం పని మనం చేస్తామో ఆ పని అమ్మకు చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని జీవితంలో మీరు ఎప్పుడూ చేయకూడదు. భగవంతుడు ఎంతో అమ్మ కూడా అంతే.

# మరింత మెరుగైన పౌరసేవలు

**విజయవాడ,నవంబరు24,ప్రభాత వార్తప్రతినిధి:** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలు మరింత మెరుగ్గా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# అండర్ 14 హాకీ ఛాంపియన్లుగా కడప జట్లు - విజయవంతంగా రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్




**చంద్రగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 హాకీ పోటీలలో వైఎస్ఆర్ కడప జిల్లా బాలురు, బాలికలు జట్లు ఛాంపియన్లుగా సత్తా చాటుకుని రెండు ట్రోఫీలను పట్టుకుపోయారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం మూడవ రోజు జరిగిన ఫైనల్స్‌లో బాలుర విభాగంలో వైఎస్ఆర్ కడప - విశాఖపట్నం జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో కడప జట్టు 5/1 స్కోర్‌తో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుని ట్రోఫీ అందుకున్నది. విశాఖపట్నం జట్టు రన్నరప్‌గా నిలిచింది. అదేవిధంగా బాలికల విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లా - అనంతపురం జట్లు పోటీ పడ్డాయి. ఇందులో కడప జట్టు 4/1 స్కోర్‌తో ఏకపక్ష విజయంతో ట్రోఫీని కైవశం చేసుకున్నది. అనంతపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి హాకీ పోటీలలో విజయం సాధించి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల మాట్లాడుతూ బాలికలు వివక్షను అధిగమించడానికి

విజయంతో సమాధానం చెప్పాలన్నారు. సింగిల్‌విండో ఛైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించడానికి నేటి నుండే సాధన చేయడంపై దృష్టి సారించారు.

# తిరుమల సమాచారం

## నేటి పద్మావతి అమ్మవారి పంచమీతీర్థానికి పటిష్ట ఏర్పాట్లు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరగా అత్యంత పవిత్రంగా జరిగే పంచమితీర్థం మహోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు పుష్కరిణిలో పుణ్యాస్నానాలా చరించేందుకు వేలాదిమంది తమిళనాడు, కర్నాటక, తిరుపతి పరిసరాల మండలాల వాసులేగాక కడప,నెల్లూరుజిల్లాల నుండి మహిళ భక్తులు సోమవారం సాయంత్రానికి తిరుచానూరుకు చేరుకున్నారు. అన్ని దారులు ముందుగా మూసివేశారు. మంగళవారం కావడం, అమ్మవారి పంచమీతీర్థం జరగనుండటంతో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంలో అటు టిటిడి ఇటు పోలీసుయంత్రాంగం నిమగ్నమైంది. అవసరమైన క్యూలైన్లు, బారీకేడ్లు, పుష్కరిణిలోకి ప్రవేశ,నిష్క్రమణ గేట్లు, సూచికబోర్డులు తదితర చక్కటి ఏర్పాట్లుచేశారు. ఇప్పటికే భక్తులు భారీగా తిరుచానూరు శివార్లలో నిండిపోయారు. రెండువేలమందితో భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేకంగా 50 అన్నప్రసాద కౌంటర్లు, తోళప్పగార్డెన్, నవజీవన్ ఆస్పత్రి, పూడిమార్గంలో, అదనంగా మరో వందవరకు అన్నప్రసాద కౌంటర్లు సిద్దమయ్యాయి. భక్తులను నియంత్రించి క్రమపద్ధతిలో పుష్కరిణిలోకి అనుమతించేందుకు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటుచేశారు.ఆయా ప్రాంతాలనుండి భక్తులు పుష్కరిణిలోకి చేరుకునేలా చూస్తారు. నేటి మధ్యాహ్నం 12.10గంటలకు కుంభలగ్నంలో పంచమీతీర్థం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. భక్తులు రోజంతా ఈ పుణ్యస్నానాలాచరించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కోరారు. కాగా నేటి ఉదయం తిరుమల శ్రీవారి నుండి పద్మావతిఅమ్మవారికి కాలినడకన సారె తీసుకురానున్నారు.

## మొదటిఘాట్‌లో మరో కారు బోల్తా

### - తమిళనాడు భక్తులకు గాయాలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుపతికి తిరుగుప్రయాణమైన తమిళనాడు భక్తుల కారు సోమవారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపు తప్పింది. రెండవకిలోమీటర్ మైలురాయి వద్ద ఈ ప్రమాదం జరిగింది. కారుకు బ్రేకులు ఫెయిల్ కావడంతో డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న తమిళనాడు భక్తులు నలుగురు స్వల్పగాయాలకు గురయ్యారు. ప్రమాదం జరగడంతో కారు ఘాట్‌లో అడ్డుగా మారడంతో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్,సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనాన్ని తప్పించారు. ప్రమాదం జరిగిన సమయంలో వెనుక వాహనాలు రాకపోవడంతో దిగేఘాట్‌లో ప్రమాదం తప్పిందని భక్తులు తెలిపారు.

## శ్రవణం పిల్లలకు వినికిడి పరికరాలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని శ్రవణం ప్రాజెక్టులో శిక్షణపూర్తిచేసుకున్న పిల్లలకు అవసరమైన వినికిడి పరికరాలను దాత సహకారంతో అందజేశారు. సోమవారం ఉదయం దాత తిరుపతికి చెందిన నగరం విరాట్ 20లక్షలు రూపాయలు విలువైన 105 వినికిడి యంత్రాలను టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌ద్వారా పిల్లలకు అందజేశారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ తీసుకున్న పిల్లలకు ఈ వినికిడి యంత్రాలు అందజేస్తారు. వీటిద్వారా వినికిడి లోపం లేకుండా చక్కగా ఉపయోగపడుతుందని దాత విరాట్ తెలిపారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.15.00 లక్షల విలువ గల 01 (ఒక పనికి) షార్ట్ నిట్ నెం. 56EE/R&B/GNT 2025-26, తేది: 21.11.2025 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 28.11.2025 సా.4.00గం.

సం/-, కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.

DIPR.NO. 18136/CL/ADVT/1/1/2022-23 తేదీ: 24.11.2025

VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY LIMITED
TN No :- 11/2025-2026/SGM/GM(VIWSCO) dt 24.11.2025
No. of Works = 1 Value of Work - Rs. 99.11 Lakhs
Downloading starting Date : 24-11-2025
Tender Closing Date : 02-12-2025
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o GM (VIWSCO) Cell No. 8187898428
Sd/- GM (VIWSCO) Sd/- SGM (VIWSCO)

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.15.12.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు ఆస్తుపై ఎలాంటి రుణభారాలు లేవని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.15.12.2025, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 15.12.2025, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 15.12.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
| --- | --- | --- | --- |
| బ్రాడీపేట బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సాయి చరణ్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ శ్రీనివాస్ బేతంచర్ల, తండ్రి : బి. వెంకటేశ్వర్లు, హామీదారు: శ్రీ వివిఎల్ నరసింహారావు సీలం, తండ్రి : నారాయణ. బకాయి మొత్తం : రూ.46,59,883.23 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | (డాక్యుమెంట్ నెం.1093/1994 ప్రకారం) శ్రీనివాస్ బేతంచర్ల గారి పేరున కలదు: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, బ్లాక్ నెం.7, గాంధీపేట, పాత పోస్ట్ ఆఫీస్ రోడ్డు, డోర్ నెం.7-262 లోని 101 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస ఇంటి యావత్తు ఆస్తి శ్రీ బేతంచర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. పైన తెలిపిన ఆస్తి CERSAI Id : 400056582359 | రూ. 36.81 లక్షలు | రూ. 3.68 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.12.12.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్ : support.baanknet@psballiance.com

తేది : 20-11-2025, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త

నీతిగా జీవించడమంటే మనం మన మనసు మీద, కోర్కెల మీద అధికారం సంపాదించాలి.

-మహాత్మా గాంధీ

# సమష్టి పోరాటం కావాలి

మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. నవ జీవనంతో ఆటలాడుకుంటున్న మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఈ మహమ్మారిని సమూలంగా నిర్మూలించే అవకాశాలు కన్పించడం లేదు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణను రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, ప్రణాళికలు మార్చుకుంటూ ప్రపంచమంతా విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవికప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్‌ద్వారా మత్తు మందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతానికి పెరిగిపోయిందని అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. రెండు దశాబ్దాల క్రితం భారతదేశంలో కోటి డెబ్భైలక్షల మంది మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పది, పన్నెండు కోట్లకుపైగా చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. మత్తుమందు వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పదివేల కోట్ల రూపాయలకుపైగా మత్తు మందులపై ఖర్చుపెడుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆమాటకొస్తే భారతదేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే మరో దశాబ్దం నాటికి పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు చేపట్టిన భారీ ఆపరేషన్‌లో రెండువందల అరవైరెండు కోట్ల రూపాయల విలువైన మూడువందల ఇరవై ఎనిమిది కిలోల మెథాన్ పెట్టమైన్ అనే సింథటిక్ డ్రగ్ పట్టుబడింది. ఢిల్లీ శివారులోని ఒక ఫామ్‌హౌస్‌లో ఈ మాదకద్రవ్యాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మొన్న 20వ తేదీన ఎన్‌సిబి అధికారులు దాడి చేయగా కొందరు విదేశీయులు పట్టుబడ్డారు. ఆ విచారణలో ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లా మంగ్రౌలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పేరు వెలుగుచూసింది. సదరు వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి నాగాలాండ్‌కు చెందిన ఒక మహిళతోసహా ఇద్దరిని అరెస్టు చేసి మరికొందరు అనుమానితులను విచారిస్తున్నారు. ఈ ముఠా వెనుక ఉన్న అసలు నేరస్తుల కోసం గాలిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇలాదేశంలో ఎక్కడో ఒకచోట నిత్యం పట్టుబడుతూనే ఉన్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైఒక్కవేల కోట్లరూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింక్‌లు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరా కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువభాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్, మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కశ్మీర్ ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తు మందు సరఫరాదారులకు గట్టి సంబంధాలు ఉన్నట్లే బయటపడింది. అయితే పట్టుబడుతున్నవి పదోవంతు కూడా లేదని చెప్పొచ్చు. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలాలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారు చేసే యంఫెటామైన్ టైప్‌స్టిమ్‌లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతోసంబంధంలేకుండా సరాసరి ఒక ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టో కరెన్సీ' వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండా పోతున్నది. గతంలో మత్తు మందులు కొనేవారు తెలిసిన వాడకందారులు, నమ్మకం ఉన్నవ్యాపారిని సంప్రదించేవారు. మత్తుమందును తీసుకొని డబ్బును చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారం కూడా అత్యంత రహస్యంగా, మూడోకంటికి తెలియకుండా మత్తు మందు తెప్పించి అప్పగించేవారు. అయితే ఇది అత్యంత పకడ్బందీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్నువేయడంతో ఎక్కడో దగ్గర దొరికిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్నమత్తుమందు వ్యాపారికి ఆర్డర్ ఇవ్వొచ్చు. మత్తు మందు రవాణా, చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇలా ఈ మహమ్మారి ప్రపంచమంతా విస్తరించింది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్నిదేశాల్లో ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు రెండువేల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. అందుకే ఈ మహమ్మారిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడివ్యూహం రూపొందించి నిర్మూలనకు అడుగులు వేయాలి. అంతే కాదు ఈబాధ్యతంతా పాలకులపైవదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాల్సిన సమయమిది.

తోటివారికి మీ వల్ల సాధ్యమైనంత హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్టు చూసుకోవడమే సరైన ప్రవర్తన.



హెచ్. లాంగ్‌ఫెలో

నీవెవరినోచూచి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంచాలి

భారత విద్యావ్యవస్థలో పరిశోధనా దృష్టిని విస్తరించాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు,లక్షలాదిపాఠశాలలు, ఉపాధ్యాయులు ఉన్న పరిస్థితిలో, పిల్లలలో జిజ్ఞాస, విచారణ, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన బాధ్యతగా నిలిచింది. చదువు అనేది కేవలం పాఠ్యపుస్తకాలు వల్లె వేయడంకాదు, ప్రశ్నించడం, అన్వేషించడం, వివిధ కోణాలలోఆలోచించడం అనేదృక్పథాన్నిచిన్నప్పటి నుంచే అభివృద్ధి చేయాలి. పాఠశాల స్థాయి నుంచే గురువులు విచారణాత్మక పద్ధతులను బోధనా ప్రక్రియలో చేర్చాలి. తరగతి గదిలో చిన్నపాటి అన్వేషణా పనులు, పరిశీలన ఆధారిత కార్యాచరణలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తి విస్తరిస్తుంది. వారు'ఎందుకు', 'ఎలా'దీనికి కారణం ఏమిటి' వంటి ప్రశ్నలు అడగడంప్రారంభిస్తారు. ఈప్రశ్నించేగుణమే సమాజ పురోగతికివిస్తరణకు పునాది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాదరణ కలిగిన నాయకుడు కావాలి

రాజకీయాలలో శాశ్వతమిత్రులు శాశ్వతశత్రువులు ఉండరనేదిరాజకీయ సంస్కృతిలోనే కానస్తుంది. గతంలో తొమ్మిదిసార్లుబీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నితిష్ కుమార్ అదృష్టం కలసివచ్చి పదోసారి ముఖ్యమంత్రి అయ్యారు. విశేషమేమంటే ఈయన గతంలో ప్రస్తుతప్రధాని నరేంద్ర మోడీగారితో సంబంధాలు తెంచుకున్నారు. అనేక విషయాలలో విభేదించారు. జీవితంలో బి.జె.పి.తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్నారు. ఒకవేళ ఈయన తన అవసరార్థం మనసు మార్చుకుని బి.జె.పి.లోకి వస్తానన్నా రానీయమని అమిత్‌షా గారనట్టు ఎక్కడో చదివిన గుర్తు. ఈ రెండు పార్టీల నాయకులు గతాన్ని మరచారు. మరల కలసిపోయారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### హెడ్ కుక్ బాధ్యత

గురుకుల భోజనశాల బాధ్యత హెడ్‌కుక్ వహించాలి. డిప్యూటీ వార్డెన్ ఇచ్చిన సరకులను సక్రమంగా వండాలి. డైనింగ్ హాల్ బాధ్యత హెడ్‌కుక్‌కు కూడా కొంత బాధ్యత పెట్టాలి. సరుకులను బ్యాగ్‌లలో ఇంటికి తీసుకోని వెళ్తున్నారు. స్టాక్ రిజిస్టార్ బాధ్యత అన్ని హెడ్‌కుక్‌దే.

- రాపాక రవీందర్, జనగాం

### మాదకద్రవ్యం, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి

జి-20 వేదికపై భారతదేశం పిలుపు జి-20 సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన సమస్యలలో ఒకటైన మాదకద్రవ్యాల అక్రమ రవాణా-ఉగ్రవాదం అనుబంధ పై మరోసారి దృష్టిని కేంద్రీకరించాయి. నేటి సమస్యల్లో ఇది అత్యంత సంక్లిష్టమైనది. అక్రమ మాదకద్రవ్యాల వాణిజ్యంద్వారా ఉగ్రవాద సంస్థలు నిధులు సమకూర్చుకుని ఆయుధాలు కొనుగోలు చేయడం, తమ నెట్‌వర్క్‌లను విస్తరించుకోవడం ఒక బహిరంగ రహస్యంగా మారింది. ఈ నేపథ్యంలో మోడీ ప్రపంచ దేశాలు కలిసి సమగ్ర వ్యూహంతో ముందుకు సాగాలని కోరడం అత్యంత సమయోచితంగా చెప్పాలి. మాదకద్రవ్యాల వ్యసనాన్ని కేవలం నేరంగా కాకుండా ఆరోగ్య సమస్యగాచూడాలి అనేప్రధానమంత్రి సూచనకూడా ప్రసక్తి వహించేది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### స.హ. చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను ప్రభుత్వంతెలుపాలి. సమాచారహక్కు చట్టంకింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్నిఇవ్వాలి. ప్రతిప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలి. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలి. తెల్ల రే షన్ కార్డు ఉన్నవారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలి. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సమాచార కమిషనర్స్ అన్ని జిల్లాలు పర్యటించాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. నిద్రసరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. కొన్నిసార్లు అనుచితమైన కంటెంట్ చూసే ప్రమాదం ఉంది. అందుకే తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని పరిమితం చేయాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరే రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


# సెక్స్‌స్కాండల్ బిల్లు ట్రంప్‌ను దెబ్బతీస్తుందా?

**మన ప్రధాని మోడీ ట్రంప్‌కు మంచి స్నేహితుడిగా ఆ మధ్యకాలంలో దగ్గరయ్యారు. కానీ తర్వాత దూరం అయ్యారు. ట్రంప్ రెండవసారి గెలిచిన తర్వాత పూర్తిగా మారిపోయారు. తనకు సహకరించిన భారతీయులను అక్కడ అనేక రంగాల్లో పైకి వస్తున్న వారు అమెరికాలో అగ్రస్థానాలు వహిస్తున్నారని, చిన్నచూపు చూడటమేకా కుండా కిందికి తోసే ప్రక్రియలో చెడ్డపేరు తెచ్చుకుంటున్నారు. బహుశా ఎపిస్టైన్ సెక్స్ స్కాండల్స్ విస్తృత ప్రచారం ఆదేశంలో పొందటంతో,టారిఫ్ వ్యవహారం సాకుతో, అమెరికన్ దేశస్తులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ ఎపిస్టైన్ వ్యవహారం దృష్టి మళ్లించడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అవినీతి భాగోతాలతో పాటు లైంగిక నేరస్థులకు సహకరించే రాజకీయ నాయకులకు ఏదేశంలోనైనా ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారు. ప్రస్తుతం ఈ బిల్లు అందుకే రాజకీయ ప్రాముఖ్యత సంతరించుకుంటున్నది.**



రావులపాటి సీతారాం రావు

అనుకోని వృత్తాంతాలు అకస్మాత్తుగా బయటకు రావటం ఎప్పుడో గాని జరగదు. మానవ సంకల్పం వలనా, దైవ సంకల్పం వలనా, చెప్పటం కష్టం! కానీ కనపడని శక్తులు మానవ జాతిలోని బలాలనూ, బలహీనతలూ, బయటపెట్ట తలపెట్టినప్పుడు ఎవరూ ఏదీ ఆపలేరు. ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్నదదే! రెండవసారి అమెరికా దేశం అధ్యక్షుడిగా ఎన్నికయి తర్వాత క్లిష్ట సమస్య ఒకటి డొనాల్డ్ ట్రంప్ ఎదుర్కోవాల్సి వచ్చింది. దాదాపు ఎన్నో నెలలు, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ రాజకీయ రహస్యాన్ని యు.యస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బయటపెట్టే బిల్లు మీద సంతకం పెట్టక తప్పలేదు. కాంగ్రెసు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డి.ఓ.జి)ను జెఫ్రీ ఎపిస్టైన్ (పేరు మోసిన ఫైనాన్షియల్ సెక్స్ అఫెండర్‌గా చేసిన నేరాల గురించి జరిపిన దర్యాప్తును బయటపెట్టమని ఆ బిల్లు ద్వారా ఆదేశించడంతో, ఆ బిల్లు పాస్ చేయడానికి ట్రంప్‌కు మరో దారి లేక సంతకం పెట్టాల్సి వచ్చింది. డెమాక్రట్స్, రిపబ్లికన్ పార్టీలోని వారు ఆయన మీద బాగా ఒత్తిడి తేవడం వల్ల ఎపిస్టైన్ సమాచారం రహస్యాల ఉదంతం బయటపెట్టే బిల్లును అందరూ ఒక్కరు తప్ప దాదాపు ఏక గ్రీవంగా ఆమోదించారు. అలాంటి స్థితిలో ప్రెసిడెంట్ ఆ బిల్లు మీద ఆమోదముద్ర వేయక తప్పింది కాదు. క్షుణ్ణంగా తయారు చేసిన అన్ని డాక్యుమెంట్లు ఎపిస్టైన్‌ను గురించి బయట పెట్టడానికి సిద్ధపడక తప్పలేదు. మైనర్ బాలిక రేప్‌తో సహా ఒక వ్యక్తి కోర్టు విచారణను ఎదుర్కోలేక ఆత్మహత్య చేసుకున్న ఉదంతంతోసహా అన్నీ డి.ఓ.డి ముప్ఫయి రోజులలోపు బయట పెట్టాలన్న ఆదేశంతోపాటు వ్యక్తుల వివరాలు, అదేవిధంగా ఇబ్బంది కలిగించే విషయాలకు మినహాయింపు ఇవ్వడం కూడా జరిగింది. ఈ బిల్లు ఆమోదం వెనుక ఇంత ఆర్భాటం ఉండటానికి కారణం ఎపిస్టైన్ ట్రంప్‌కు స్నేహితుడవటం వల్లనే. ట్రంప్ ఎపిస్టైన్ నేర పూరిత వ్యవహారాలతో తనకు సంబంధం లేదని, తెలియదని, ఖండితంగా చెప్పినప్పటికిని ఒత్తిడి తగ్గలేదు. ఎన్నో రోజుల క్రిందటే తను సంబంధాలు తెగతెంపులు చేసుకున్నానని ట్రంప్ చెప్పినా ప్రజలూ, లెజిస్లేటర్లూ నమ్మలేదు. నేర పూరిత సంబంధం విషయం ఆ ఎంక్వైరీలో తేలకపోయినా, 20వేల పేజీల ఆ డాక్యుమెంట్‌లో ట్రంప్ పేరు చాలాసార్లు ఉండటం విశేషం. ఈ డాక్యుమెంట్లన్నీ ఎపిస్టైన్ ఎస్టేట్ నుంచి సేకరించినవే. లెజిస్లేచర్ సభ్యులు విడుదల చేశారు. ఎపిస్టైన్ చాలా మందిపెద్దలతో, యు.కె ఫార్మర్ ప్రిన్స్ ఆండ్ర్యూతో సహా సంబంధాలు పెట్టుకున్న విషయాలు ఈ డాక్యుమెంట్ల వల్ల బయటకు వచ్చాయి. స్టీవ్ బానన్, ట్రంప్ పూర్వసలహాదారు, హార్వర్డ్ పూర్వ ప్రెసిడెంట్ హ్యారీ సమ్మర్స్‌ను కూడా ఈ డాక్యుమెంట్లు బయటపెట్టాయి. బాధితుల వివరాలు అనేకం బయటకొచ్చాయి. అయితే ఈ బిల్లుకు ఆమోదం తెల్పుతూనేట్రంప్ మొత్తం వ్యవహారానికి ఒక పీటముడి వేశాడు. అటార్నీ జనరల్ పాంబొండితో (తమ వ్యవహారం నుంచి దృష్టి మళ్లించడానికి) ఇంకా ప్రముఖులు ఎవరెవరితో అంటే బిల్‌క్లింటన్, జె.పి మోర్గాన్, లింక్‌డిన్ ఫౌండరయిన రియిడ్ హాఫ్‌మాన్, (డెమాక్రటిక్ పార్టీలో విరాళాలు ఇచ్చే ప్రముఖుడు) ఛేజ్ బ్యాంక్ లాంటి సంస్థలు ఎపిస్టైన్‌తో ఉన్న లాలూచీల విషయాల్లో కూడా దర్యాప్తుచేసి ఫైళ్లనుబయటకు తీయాలని ఆదేశించాడు.



ట్రంప్‌కు ఎపిస్టైన్ నిర్వహించే సెక్స్ వ్యవహారాలతోపాటు లైంగికపరమైన విషయాల్లో సంబంధాలున్నాయని అమెరికన్ సొసైటీ ఎంతకాదనుకున్నా నమ్ముతున్నట్లు కనపడుతున్నది. ట్రంప్‌కు సపోర్టు చేసిన మహిళలను దూరం చేయడానికి వేసిన ఎత్తుగడగా, అసలే అస్తవ్యస్తంగా ఉన్న ట్రంప్ పాలన మీద మరిన్ని నీలినీడలు ప్రసరింపచేయడానికి ఈ ఉదంతం పనికి వస్తుందని మీడియా నమ్ముతున్నది. ఇలాంటి స్కాండల్స్ అమెరికా దేశ ప్రముఖుల విషయంలో చోటు చేసుకోవడం కొత్తేమీ కాదు. వాటర్ గేట్ స్కాండల్ నిక్సన్‌ను అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు ముప్పుతిప్పలు పెట్టింది. బిల్‌క్లింటన్ వ్యవహారాలు విపరీతంగా చెడ్డపేరు తెచ్చుకోవడంతో హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పదవికి రెండుసార్లు పోటీ చేసినా (రెండోసారి) 2016లో డొనాల్డ్ ట్రంప్ పైన కూడా గెలవలేకపోయింది. అమెరికాలోని ప్రజలు స్వేచ్ఛా జీవులైనా అక్రమ సంబంధాలు స్కాండల్స్‌లో ఇరుకున్నవారి వ్యవహారాల్లో తీవ్రంగా స్పందిస్తారు. రాజకీయాల్లో నైతిక విలువలకు కొంత ప్రాధాన్యత ఇవ్వటం, గమనించదగ్గ విషయం. ప్రపంచ దేశాల్లో క్రమేపీ రాజకీయ విలువలు అడుగంటుతున్న దాఖలాలు కనపడుతున్నాయి. భారతదేశంలో చాలా సంవత్సరాలు స్వాతంత్ర్యం సాధించిన తర్వాత మంచి నడవడిక, మచ్చ లేని జీవితాలు గడిపిన నాయకులను రాజకీయాల్లో ప్రజలు గౌరవించటమే కాకుండా ప్రలోభాలకు లొంగకుండా, శాసన సభలకూ, లోక్‌సభకూ ఎన్నుకొనే వారు. శాసన మండలిలో, రాజ్యసభలో కూడా సాహిత్య, సంగీత స్పోర్ట్స్‌లలోనే కాకుండా వివిధ కళారంగాల్లో పేరు తెచ్చుకున్న వారిని నామి నేట్ చేసి గౌరవించేవారు. ఆ రోజులు కనుమరుగవుతున్నాయి. ఎక్కువగా ప్రస్తుతం వాణిజ్యంలో, వ్యాపారాలలో మునిగి తేలుతూ ఆర్థికంగా ఎదిగిన వారు ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నారు. చట్ట సభలలో సభ్యత్వం, ధనసహాయంతో పొందుతున్నారు. రాజకీయ పార్టీలు కూడా ఆ రంగాల్లోని వారికి పెద్ద పీటవేస్తున్నాయి. అవినీతి రాజకీయపరంగా ఇప్పుడు పెద్ద సమస్యగా ఓటర్లూ ప్రజలూ పట్టించుకోవడం లేదు. భారత్‌లో కూడాస్కాండల్స్ మీడియా ద్వారా ప్రజల దృష్టికి వస్తున్నా, ఎందుకోగాని, ఎన్నికలలో గెలిపించడానికి ఓటర్లు సంశయించడం లేదు. బిజినెస్‌మాన్‌గా డొనాల్డ్‌ట్రంప్ అమెరికాలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తర్వాతనే రాజ కీయాల్లోకి వచ్చి, రిపబ్లిక్ పార్టీలో ప్రముఖ స్థానం పొంది అనతికాలంలోనే రెండు సార్లు (వరుసగాకాదు) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మొదటి సారి ఎన్నికయినప్పుడే వ్యాపార రంగంలోని వారు, బాగా సహకారం అందించడంతో బిల్‌క్లింటన్ సతీమణి, హిల్లరీ క్లింటన్‌ను రిపబ్లిక్ కాండి డేట్‌గా ఓడించగలిగారు. అక్కడ మన యన్.ఆర్.ఐతోపాటు శాశ్వతంగా నివాసం ఏర్పరుచుకున్న భారతీయులు కూడా ట్రంప్‌కు అండదండలుగా ఉండి ఎన్నికలలో సహకరించా రు. రెండవసారి అధ్యక్షుడిగా గెలిచినప్పుడు భారతదేశ మూలాలు ఉన్న వనితను పెళ్లాడిన జె.డివాన్స్ ఉపాధ్య క్షులయ్యారు. మన ప్రధాని మోడీ ట్రంప్‌కు మంచి స్నేహి తుడిగా ఆ మధ్యకాలంలో దగ్గరయ్యారు. కానీ తర్వాత దూరం అయ్యారు. ట్రంప్ రెండవసారి గెలిచిన తర్వాత పూర్తిగా మారిపోయారు. తనకు సహకరించిన భారతీయులను అక్కడ అనేక రంగాల్లో పైకి వస్తున్న వారు అమెరికా లో అగ్రస్థానాలు వహిస్తున్నారని, చిన్నచూపు చూడటమేకా కుండా కిందికి తోసే ప్రక్రియలో చెడ్డపేరు తెచ్చుకుంటున్నా రు. బహుశా ఎపిస్టైన్ సెక్స్ స్కాండల్స్ విస్తృత ప్రచారం ఆదేశంలో పొందటంతో,టారిఫ్ వ్యవహారం సాకుతో, అమెరికన్ దేశస్తులకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ ఎపిస్టైన్ వ్యవహారం దృష్టి మళ్లించడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అవినీతి భాగోతాలతో పాటు లైంగిక నేరస్థులకు సహకరించే రాజకీయ నాయకులకు ఏదేశంలోనైనా ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారు. ప్రస్తుతం ఈ బిల్లు అందుకే రాజకీయ ప్రాముఖ్యత సంతరించుకుంటున్నది. •

# 'స్థానిక' ఎన్నికలు యువతకు ఒక సువర్ణావకాశం

బైరబొయిన వెంకటేశ్వర్లు

ఇటీవల బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో ఆలీనగర్ నియోజకవర్గం నుండి గెలిచిన మైథిలి ఠాకూర్, బీహార్ అసెంబ్లీ చరిత్రలో అతిపిన్న వయస్కురాలిగా ఎన్నికైన శాసనసభ్యురాలుగా చరిత్ర సృష్టించింది. ఆమె గెలుపును దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి. ప్రపంచ దేశాలతో పోలిస్తే అత్యధిక యువత కలిగిన దేశం మనది. ఎదుగుతున్న యువతే మన దేశబలం. దేశప్రస్తుత వర్తమానం రేపటి భవిష్యత్తుయువతదేనని యువతరం గ్రహించాలి. తాజా రాజకీయ పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ఢంకామ్రోగనుంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గెలుపు ధీమాలో అధికార, ప్రతిపక్షాలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికలు రాజకీయంగా ఎదగలనుకునే యువతకు ఒక సువర్ణావకాశం అని చెప్పవచ్చు. శాసనసభ సభ్యుల, పార్లమెంట్ సభ్యుల ఎన్నికలతో పోలిస్తే పంచాయితీ ఎన్నికలు భిన్నం. స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులకు ప్రత్యక్షంగా ప్రధాన అధికార, విపక్షాలకు సంబంధించిన పార్టీ గుర్తులు ఉండవు. ప్రధాన పార్టీలు అభ్యర్థులకు మద్దతు తెలిపిన,ఎన్నికల్లో ప్రధాన పార్టీల ప్రభావంతో పాటు ముఖ్యంగా అభ్యర్థుల వ్యక్తిత్వ కూడా విజయావకాశాలను నిర్ణయిస్తుంది. వారసత్వపు రాజకీయాల పరంపరకు పంచాయతీ ఎన్నికలు వేదిక కావు. రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికల అవకాశాన్ని గ్రామాల్లోని యువత అందరు సద్వినియోగం చేసుకొని రాజకీయ బాటలో తొలి అడుగులు వేయాలి. యువతతో సాధ్యం కానిదంటూ ఏది లేదు. దేశ స్వాతంత్ర్యానికై బానిస సంకెళ్లు తెంచడానికి 23ఏళ్ల యుక్త వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్ వారసులమని యువత గుర్తుంచుకోవాలి. విశాలమైన స్వతంత్ర భారతంలో, శాస్త్ర సాంకేతిక, విద్య వైజ్ఞానిక ,వ్యాపార రంగలోనే కాకుండా దేశ పరిపాలనలో భాగమైన రాజకీయ రంగంలోకి యువత ప్రవేశించాలి. మారుతున్నకాలంతో పాటు అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని,సామాజిక మాధ్యమాలను ఉపయోగించి సుపరిపాలిన అందించే సామర్థ్యం యువతకి ఉందని చాటిచెప్పాలి. నవ సమాజ నిర్మాణం కోసం సమాజంలో మార్పుతీసుకురావడంలో యువత తనదైన శైలి చూపించాల్సిన అవసరం ఉంది. ప్రతి గ్రామపంచాయతీలో ఐదు వందల నుండి వేయికి పైగా కుటుంబాలుంటాయి. వీరిలో వ్యవసాయ,వ్యాపార,విద్య సాంకేతిక, క్రీడ, కళా రంగాల్లో ఆరితేరినవారితో పాటు పి జిలు, పి. ఎచ్.డిలు చదివిన యువతి యువకులుంటారు. వీరందరు గ్రామ ప్రథమపౌరుడిగా ఎన్నిక కావడానికి అర్హులే అని యువత భావించాలి. ఎన్నికల ఆవశ్యకత, సమర్థవంతమైన నాయకత్వపు ఎంపికల గురించి ప్రజలను చైతన్యపరచాలి. జెండాలను మోయడానికి,బ్యానర్లు కట్టడానికి, నేతలకు జై కొట్టడానికే కాకుండా యువత ప్రధాన రాజాకీయ పార్టీలమద్దతుతో లేదాస్వతంత్ర అభ్యర్థిగానైన ఎన్నికల్లో పోటీచేయాలి. ఎన్నికల్లో యువత గెలుపు అవసరం అని ఇతరులకు తెలియచేయాలి. ఉద్యోగాలలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన చట్టాలు అమలు చేయడానికేనని, చట్టాలు మార్చాలన్న, కొత్త చట్టాలు చేయాలన్న అది సాధ్యమయ్యేది రాజకీయ అధికారంతోనే అన్నది యువత గ్రహించాలి. రాజకీయంలోకి రావాలనే ఆసక్తిగల యువత తక్కువే. ఇప్పటికైనా యువత రాష్ట్రంలో జరగబోయే 12500 పైగా పంచాయతీ ఎన్నికలను ఒక రాజకీయ అవకాశంగా భావించి , ఎన్నికలలో పాల్గొని గ్రామాల్లో ప్రధాన సమస్యలైన పేదరిక నిర్మూలన, నిరుద్యోగం వంటి వాటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల అమలు, గ్రామాల్లో సామాజిక ఆర్థిక అసమానతలు, బాల్య వివాహాలు,మూఢనమ్మకలు, భ్రుణహత్యల వంటి అంశాలపై యువత ప్రజలకు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో విష సంస్కృతిల పాకుతున్న మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిర్మూలనలో భాగం కావాలి. యువత రాజకీయ ప్రవేశానికి కొన్ని అవరోధాలు కూడా ఉన్నాయి. రాజకీయాల్లో చురుగ్గా ఉండాలంటే గ్రామాన్ని అంటిపెట్టుకొనే ఉండాలి. యువకులతో పోలిస్తే యువతుల భాగస్వా మ్యం చాలా తక్కువ. గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికైన వారికి గ్రామ అభివృద్ధి పనుల్లో అన్ని అధికారలున్న వచ్చే నెలవారీ వేతనం తక్కువ ఇది ఒకవిధంగా అవినీతికి దారితీసే అవకాశంఉంది. పంచాయతీ ఎన్నిక పదవీకాలం ఒక కారణంగా చెప్పవచ్చు. కొందరు నేతలు యువతకు డబ్బును మద్యన్ని ఆశచూపి తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. ఇలాంటి ఉబిలోనుండి యువత బయటకు వచ్చి రాజకీయ శక్తిగా ఎదగాలి. సమకాలీన ఆలోచనలతోసమాజ మార్పుకోసం రాజకీయాల్లో ప్రవేశించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలి. •

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి. అత్మనూన్యతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్య రాజ్యసమితి ఒక తీర్మానాన్ని చేసి, ప్రతి ఏడు నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసావ్యతిరేక దినంగా పాటించాలని తీర్మానించింది. అనాది నుండి అబలలుగా ముద్ర వేయబడిన ఆడవారికి అడుగు వేస్తే ఆపద, గడియ గడియకో గండం, అనుక్షణం ఆందోళన,మహిళలపై అణచివేతలు కొనసాగుతుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియకపోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కానిపరిస్థితి. పుట్టక ముందే భ్రూణహత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగాభారతీయ శిక్ష స్మృతిలోని కొన్ని ప్రధాన సెక్షన్‌లు సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్షపడదు. 166(బి) సెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరుసంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354సెక్షన్ ప్రకారం స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద మహిళల అనుమతి లేకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యా నేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్టప్రకారమే చేసినా పురుషుడికి పోస్కోచట్టం క్రింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. భార్యఉండగా, మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్షపడుతుంది. 498(ఏ) సెక్షన్ ఓ వివాహితను ఆమె భర్తకానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నంకింద



ధన, వస్తు, ఆభరణాలు అడిగితే ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహినులను శారీరకంగా, మానసికంగా,హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టం కింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. 509 సెక్షన్ మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకుఅర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా మహిళను వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్షపడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లోతోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షపడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా,బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాదినుంచి మూడేళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించబడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒకచర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడిచేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతివ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించబడుతుంది. సెక్షన్ 376బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్షవిధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆస్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి. •

# నగరంలో అన్, అండర్ అసెస్మెంట్లు ఉండటానికి వీలు లేదు

## సచివాలయాల క్లస్టర్ల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

**గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో అన్ అసెస్మెంట్ లు, అండర్ అసెస్మెంట్ లు ఉండటానికి వీలులేదని, ప్రతి ఒక్కరికి ఇంటి పన్ను వితంచాల్సిందేనని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. నగరంలో రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయాల రెవిన్యూ సెక్రటరీలతో సోమవారం వెంకటేశ్వర్ విజ్ఞాన మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం నుంచి ప్రతి సచివాలయాల కార్యదర్శిలు ఇంటింటికి తిరిగి ఆస్తి పన్ను, ట్యాబ్ కనెక్షన్ పన్ను, ప్రభుత్వ సర్వేలలో కవర్ అయ్యారా లేదో వెరిఫికేషన్ చేయాలన్నారు. మీడియా డిస్ప్లే బోర్డులు, అనధికార నిర్మాణాల పై సమగ్ర సర్వే చేయాలన్నారు. వాటికి సంబంధించిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. సర్వే నివేదికలు ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆస్తి పన్ను లేకుండా నివాస, నివాసేతర గృహాలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన పురమిత్ర, మనమిత్ర యాప్లను ప్రజలు డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, వెంకట కృష్ణయ్య, బి శ్రీనివాసరావు, సీఎం ఓయ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ భాష, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు: కలెక్టర్

**గుంటూరు వెస్ట్, నవంబరు 24, ప్రభాతవార్త:** జిల్లాలో డేట్ ఆఫ్ భర్త్ సర్టిఫికేట్ లేని కారణంగా అధార్ కార్డులు లేనివారిని గుర్తించి వారికి ఆధార్ కార్డులు జారీ చేసేలా రెవెన్యూ అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ రెవెన్యూ అంశాలు రీ సర్వే , గృహనిర్మాణం, గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఉపాధి హామీ పథకం అంశాలపై సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రీసర్వేలో మ్యూటేషన్ల ధరఖాస్తులపై రెవెన్యూ డివిజన్ అధికారులు పత్యేక శ్రద్ధ తీసుకొని పరిశీలించాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంను మరింతగా మెరుగుపర్చాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని పీఎం అవాస్ యోజన గ్రామీణ్ లో డిమాండ్ సర్వేలో నమోదు చేయాలన్నారు. ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా నిర్మాణాల చర్యలు తీసుకోవాలి. తల్లికి వందనం పథకం ఎన్ పీ సీ , ఆటో డ్రైవర్ల సేవలో కేవైసీ పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కౌసలం సర్వేను పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షి ంచాలన్నారు. మండలస్థాయిలో సచివాలయం ఉద్యోగులతో వారానికి ఒకసారి ఖచ్చితంగా ఎంపిడివోలు సమావేశం నిర్వహించి సమీక్షించాలన్నారు. ఉపాధిహామీ పథకం శ్రామికుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. పల్లెపండుగలో మంజూరు చేసిన పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రీసర్వే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం నిర్వహించేలా తహశీల్దార్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో నింతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతి బసు, హసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, డీపీఓ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అరటి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

## శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు

**గుంటూరు వెస్ట్, నవంబర్ 24,ప్రభాతవార్త:** గుంటూరు: శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పత్రిక సమావేశంలో పార్టీ అధ్యక్షులు వినోదుల నరసింహ రావు మాట్లాడుతూ ..ఇటీవల ఉల్లి, మామిడి రైతులకు పట్టిన దుస్థితే.. నేడు అరటి రైతులనూ వేధిస్తోందని పండించిన ఉల్లి, మామిడి పంటలను రైతులు రోడ్డు మీద పడబోసుకున్న ఘటనలు చూశాం. తాజాగా అరటి రైతులు కూడా గిట్టుబాటు ధర లేక అరటి గెలలను పొలాల్లో పారబోసుకోవాల్సిన దయనీయ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా మిగల్చలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామని కర్షకులు వాపోతున్నారు. మొన్న ఉల్లి, నిన్న మామిడి, నేడు అరటి పంటకు ఎందుకీ దారుణ పరిస్థితి అని రైతులు కన్నీరు పెడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతుల ఇబ్బందులపై శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహా రావు ఆవేదన వ్యక్తం చేశారు. అరటికి కిలో ధర రూ.1 నిర్ణయించిన కూటమి ప్రభుత్వం రైతులపై ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. సిరులు కురిపించే అరటి పంట నేడు రైతన్న కంట కన్నీరు తెప్పించే పరిస్థితి వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. టన్నుకు రూ.28 వేల వరకు ఉన్న ధర ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పడిపోవడం వల్ల రైతులు తీవ్ర దుస్థితిని ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇలా అన్నదాత ఆరాటపడుతుంటే కూటమి ప్రభుత్వానికి మాత్రం రైతు సమస్యలు పట్టడపోవడం సిగ్గుచేటన్నారు.ఉద్యానవన శాఖ అలసత్వంగా వ్యవహరిస్తోందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహా రావు తీవ్ర విమర్శలు చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన అరటి గెలలను పశువుల మేతగా వదిలే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో రైతు సంక్షేమం ఏ స్థితిలో ఉందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి చివరకు వేలల్లో కూడా ఆదాయం రాకపోతే రైతు సుభిక్షం ఎలా సాధ్యం అవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే జోక్యం చేసుకొని అరటి రైతుల సమస్యల పరిష్కార చర్యలు చేపట్టాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహా రావు కోరారు. ధరల పతనం కారణాలను సమగ్రంగా సమీక్షించడమే కాకుండా గల్ఫ్, యూరప్ దేశాలకు ఎగుమతులు ఎందుకు తగ్గాయో పరిశీలించాలని సూచించారు. రైతుకు టన్నుకు కనీసం రూ.25,000 గిట్టుబాటు ధర వచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన శివసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు.



# 'మెప్మా' వార్షిక సంచిక 'అవని' ఆవిష్కరణ

**గుంటూరు వెస్ట్, నవంబరు 24, ప్రభాతవార్త :** మెప్మా వార్షిక సంచిక ఖ అవనిఖ ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మెప్మా రూపొందించిన అవని వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖ అవనిఖ సంచికలో స్ఫూర్తి గొలిపే గాథలు ప్రచురించడమే కాకుండా వివిధ జిల్లాల్లో మహిళా సంఘాలు సాధించిన విజయ గాథలు



ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామిక విప్లవానికి గట్టి పునాదులు పడుతున్నాయన్నారు. ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్త తయారుచేయాలనే ముఖ్యమంత్రి సంకల్పం. రాష్ట్రంలో మహిళా శక్తిని.. మహిళల శక్తిగా మార్చే ప్రక్రియకు నాంది పలికిందన్నారు. ఈ క్రమంలో ఒక్కో అడుగు వినూత్నంగా వేయడం జరుగుతుందని, మెప్మా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపుతూ... వారికి సరికొత్త అవకాశాలను చూపిస్తూ.. ముందుకు సాగుతుందని తెలిపారు.మెప్మా చేపట్టిన 9 ప్రాజెక్టులకు ఇటీవల వచ్చిన స్కోచ్ అవార్డులు మెప్మాను దేశంలోనే అగ్రగామిగా నిలిపాయన్నారు. ఇందులో జిల్లాలోని ప్రతి మహిళా సంఘం వినూత్న రీతిలో కార్యకలాపాలు చేపడుతూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి ్మ కుమారి, శ్రీనివాస్, మెప్మా పిడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



# అభివృద్ధి పనులు చేయని కాంట్రాక్టర్ల టెండర్లు రద్దు చేయండి

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు

**గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు దక్కించుకొని పనులు చేయని కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం ఉద్యోగ నగర్, విజయపురి కాలనీ, రెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులు,



పారిశుద్ధ్య పనుల పనితీరును తనిఖీ చేశారు. నగరంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు దక్కించుకొని అసంపూర్తిగా పనులు చేపట్టే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏ ఈల వారీగా రద్దయిన టెండర్ల స్థానంలో నూతనంగా పనులు చేసేందుకు కొత్తగా టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఉద్యోగ నగర్ లో ప్రజల ఫిర్యాదు మేరకు స్పందించి నూతనంగా డ్రైన్ల నిర్మాణం కోసం అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఇళ్ళ నుంచి పారిశుద్ధ్య కార్మికులు సేకరించే వేద్దాలను తడిపొడిగా విభజించి డంపింగ్ కి తరలించాలన్నారు. ఈ పర్యటనలో డి ఈ ఈ రమేష్ బాబు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

**గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ లో భాగంగా ఫోన్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించారు. డయల్




యువర్ కమిషనర్ లో వచ్చిన 25 ఫిర్యాదులను కులం కుశంగా పరిశీలించి సక్షేమ పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులకు పంపించారు. అనంతరం జరిగిన అర్జీలో స్వీకరణలో 27 మంది నగరంలో వివిధ సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని ప్రాధాన్యత క్రమంలో నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయిలో అక్కడకు వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత విభాగాల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, కార్పొరేషన్ సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్చార్జి ఎస్ ఈ సుందర్ రామిరెడ్డి, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ భాష, అన్ని విభాగాల సూపర్ ఇంటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

గుంటూరు వెస్ట్, నవంబర్ 24,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ద ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు వారికి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ద



సహకారంతో గౌరవ మంత్రివర్యులు మరియు మంగళగిరి శాసన సభ్యులు శ్రీ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో ఈ నెల 29112025వ తేదీన స్థానిక వి.టీ.జె.ఎం, ఐ.వి.టీ.ర్ డిగ్రీ కళాశాల, మంగళగిరి, గుంటూరు జిల్లా నందు జరగబోవు ఉద్యోగ మేళా పోస్టర్ను శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియ, ఐ.ఎ.ఎస్., కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ గారు, ఎస్.ఆర్. శంకరన్ కాన్ఫరెన్స్ హాల్, గుంటూరు కలెక్టరేట్ నందు జాబ్ మేళ పోస్టర్ ను విడుదల చేసిన్నారు. జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది అని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయి, మరియు 262 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశములు ఉన్నాయి. కావున జిల్లా లో వున్నా యువతి యువకులు ఈ జాబ్ మేళాలో లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం, చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి ్మ కుమారి, శ్రీనివాస్, పీడీ డీఆర్డీఏ టీ.వి. విజయ లక్ష్మి ్మ, గుంటూరు జిల్లా ఉపాధి కల్పనా అధికారి శ్రీమతి దుర్గాబాయి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీ కొండా సంజీవరావు గారు తదితరులు పాల్గొన్నారు గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ కొండా సంజీవరావు గారు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు చదువు కొన్న ప్రతి ఒక్కరు ఈ జాబ్ మేళ లో పాల్గొని ఈ గొప్ప అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. జీతం వారి విధ్యర్హతను బట్టి సుమారు 10,000 - 30,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 1825 సం++ల వయసు గల నిరుధ్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

# అమరావతి ఎన్.జి.ఓ టవర్ల నిర్మాణ పనులలో 10 లక్షల సురక్షితమైన పనిగంటల నమోదు

**గుంటూరు. నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఎన్.జి.ఓ టవర్ల నిర్మాణ పనులలో 10 లక్షల సురక్షితమైన పనిగంటల నమోదు అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డిఏ) రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న హౌసింగ్ బిల్డింగ్ ప్రాజెక్టులలో భాగంగా ఎన్.జి.ఓ టవర్స్ 9 మరియు 12 నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ కన్స్ట్రక్షన్ సంస్థ చేపట్టింది. ఎల్ టీ కన్స్ట్రక్షన్ సంస్థ ఈ ప్రాజెక్టులో ఈ నెల 18 వరకు 10 లక్షల సురక్షితమైన పనిగంటలను ˇలాస్ట్ టైమ్ ఇంజరీ లేకుండా విజయవంతంగా పూర్తిచేసింది. ఈ ప్రాజెక్టులో సాధించిన ఈ మైలురాయి నిర్మాణ రంగంలో సిఆర్డిఏ పాటిస్తున్న భద్రతా ప్రమాణాలు, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ మైలురాయి సాధించేందుకు ప్రధాన కారణాలను



దిళిదీతి అధికారులు వివరించారు. నిర్మాణ ప్రాంతంలో సురక్షిత విధానాలకు కట్టుబడి పనిచేయడం, కార్మికులకు క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాలు, మరియు ప్రాజెక్టులో అమలు చేస్తున్న ముందస్తు భద్రతా చర్యల కారణంగా ప్రమాదాలు జరగకుండా నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు.



అలాగే ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొన్న ప్రతి ఉద్యోగి, కాంట్రాక్టర్, ఇతర భాగస్వాములకు ఏపీ సిఆర్డిఏ అభినందనలు తెలియజేˆస్తోందన్నారు. ఈ సందర్భంగా సిఆర్డిఏ నిళీలీ విభాగం డైరెక్టర్ నితిన్ శర్మ మాట్లాడుతూ ఎన్.జి.ఓ టవర్ల నిర్మాణ పనులలో సాధించిన ఈ ఘనత రాజధాని అమరావతి నిర్మాణంలో కార్మికుల భద్రతకు సిఆర్డిఏ తీసుకుంటున్న ప్రణాళికలను స్పష్టంగా తెలియజేస్తుంది. అమరావతి నిర్మాణ ప్రాజెక్టులలో భద్రత అత్యున్నత ప్రాధాన్యత. జాగ్రత్త, బాధ్యతతో కలిసి పనిచేస్తే ఎలాంటి ప్రమాదాన్ని అయినా నివారించగలమన్న నమ్మకాన్ని ఈ మైలురాయి మరింత బలపరుస్తోంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిఆర్డిఏ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ PBN కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.అనితావాణి, సీనియర్ స్పెషలిస్ట్ జి.గోపికృష్ణ , సీనియర్ లేబర్ వీబీళీ స్పెషలిస్ట్ బి.శ్రీధర్ రెడ్డి, మేనేజర్ హెచ్.నీలాంచల్, ప్రాజెక్టు మేనేజర్ వి.మణికందన్ తదితరులు పాల్గొని సంబంధిత సిబ్బందికి అభినందనలు తెలిపారు. సిఆర్డిఏ ESM విభాగం, , సిఆర్డిఏ బృందం, ప్రాజెక్టు బృందం మరియు ఎల్ టీ కాంట్రాక్టర్ బృందాలు పాల్గొన్నాయి.

# పిజిఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**గుంటూరు వెస్ట్, నవంబర్ 24,ప్రభాతవార్త:** సోమవారం ఉదయం 9 గంటలకే జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. త్వరగా కార్యాలయానికి ఎందుకు విచ్చేశారా ? అని సిబ్బంది ఆలోచిస్తుండగానే ... వడివడిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించే ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం దిశగా అడుగులు వేశారు. పి.జి.ఆర్.ఎస్కు వస్తున్న ప్రజలు, వారు అందిస్తున్న అర్జీలు, వాటి నమోదు, సంబంధిత శాఖలకు వెళుతున్న తీరు, సంబంధిత కార్యాలయాల్లో నమోదు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు వివరంగా పరిశీలించారు. అర్జీదారులతో వ్యవహరిస్తున్న తీరును అంచనా వేశారు. అర్జీదారులతో ప్రేమగా మెలుగుతూ, సహృదయంతో వారి సమస్య అవగాహన చేసుకుని అర్జీలను స్వీకరించాలని సిబ్బందికి




ఆదేశించారు. సమస్య పరిష్కారం కోసం ఆశతో వస్తారని, వారితో మొదటగా మర్యాదపూర్వకంగా మెలగవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు.

**ప్రతీ అర్జీ నమోదు కావాల్సిందే:** ప్రతీ అర్జీ నమోదు కావాల్సిందేనని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ లో భాగంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్ కు 290 అర్జీలు అందాయి. కొన్ని ఆర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

వట్టి చెరుకూరు మండలం చమళ్ళమూడి గ్రామానికి చెందిన బేతంపూడి సుధారాణి మానసిక వికలాంగురాలైన 12 సంవత్సరాల తన కూతురుకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

మేడికొండూరు గ్రామంలోని సాయిరాం పొదుపు మహిళ సంఘం సభ్యులు స్త్రీ నిధి ద్వారా 2023 సంవత్సరంలో రూ. 4,25,000 రుణం తీసుకొని వడ్డీతో సహా పూర్తిగా చెల్లించామన్నారు. కానీ విఏవో ఇంకా రూ. 45,000 చెల్లించాలని చెబుతున్నారని, దీనిపై వివరాలు అడగ్గా నిరక్ష ్యంగా సమాధానం చెబుతున్నారని, గతంలోను ఇదేవిధంగా రుణం తీసుకున్న వారికి అదనంగా డబ్బులు ఇవ్వాలని కోరారని దీనిపై విచారించి న్యాయం చేయాలని సంఘ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

గుంటూరుకు చెందిన షేక్ బషీరున్నీసా పెదకాకాని మండలం కంతేరు గ్రామంలో వేసిన వెంచర్ లో 1994 లో 200 గజాల స్థలం కొనుగోలు చేశారని, గత పది సంవత్సరాల నుంచి వెంచర్ లో స్థలం హద్దులు చూపించాలని అమ్మిన వారిని కోరుతున్న పట్టించుకోవటం లేదని, విచారించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

గుంటూరుకు చెందిన కనుమూరి మరియమ్మ చంద్రబాబు నాయుడు కాలనీలో తనకు చెందిన 120 గజాల స్థలాన్ని కొంత మంది ఆక్రమించారని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు బీసీ గణన చేయాలని, జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని., నల్ల మడ రైతు సంఘం నాయకులు మార్క్ ఫెడ్ కొన్న నల్లబర్లీ పొగాకుకు డబ్బులు ఇప్పించాలని, నలమడ వాగు గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి నల్లమడ ఆధునికీకరణ వెంటనే చేపట్టాలని, గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించుటకు అన్ని గ్రామాలకు గజిట్ నోటిఫికేషన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి ్మ కుమారి, శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్‌జెసిలో సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ నేషనల్ లెవెల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**గుంటూరు విద్య, ప్రభాతవార్త:** స్మార్ట్ సిటీ ఎకోసిస్టమ్ అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు తమ కళాశాలను వేదికగా తీసుకుని అధ్యాపకులకు శిక్షణ అందించడం గర్వకారణమని, ఈ కార్యక్రమానికి తిగితిలి మరియు తిఁదిగిని అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో పర్యావరణ హిత నగరాల రూపకల్పనకు అధ్యాపకులకు అవసరమైన శిక్షణను అందించే లక్ష్యంతోనవంబర్ 24 నుండి 29, 2025 వరకు నిర్వహించబడుతున్న ˇఇంటిగ్రేషన్ అఫ్ గ్రీన్ ఎనర్జీ అండ్ తిఁ ఇన్ యుటిలిటీ అండ్ ట్రాన్స్ఫ్రోర్టేషన్ సిస్టమ్స్ ఫర్ షేపింగ్ సస్టైనబుల్ స్మార్ట్ సిటీ ఎకోసిస్టమ్స్" ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సోమవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభించారు. సస్టైనబుల్ స్మార్ట్ సిటీల నిర్మాణానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సస్టైనబుల్ స్మార్ట్ సిటీల రూపకల్పనలో కీలకమైన ఆధునిక సాంకేతికతలపై అధ్యాపకులు అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు పరిశోధనల వైపు మరింత ప్రోత్సాహించే అవకాశం ఉంటుందని తెలుపుతూ, ఈ కార్యక్రమానికి దేశంలోని 16 రాష్ట్రాల నుండి 137 కళాశాలలకు చెందిన 283 మంది అధ్యాపకులు హాజరైనట్లు వెల్లడించారు.



పల్నాడు జిల్లా వార్త



## నాణ్యమైన విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం: డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త: క్రీడల వల్ల శారీరక,మానసిక ఉల్లాసం పెరుగుతుందని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెదేపా నాయకులు,మాజీ ఎమ్మెల్యే,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర యంలో పట్టణంలోని ఎన్నార్టీ రోడ్డు నందు గల లయోలా స్కూల్ క్రీడా మైదానం నందు ఏర్పాటు చేసిన 69వ అంతర్ జిల్లాల క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న మక్కెన వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో కరచాలనం చేసి ఉత్సాహపరిచారు. జయాపజయాలతో నిమిత్తం లేకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్స హించేందుకు అనేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో ఆడుదాం ఆంధ్ర పేరిటి వేల కోట్లు జగన్ దోపిడి చేశారన్నారు. ఒక్క పీఈటీ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యార్థులను క్రీడలకు దూరం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత మెగా డిఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. 1000 పైగా పీఈటీ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సంస్కరణలతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం 3శాతం వరకు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను పెంచడం జరిగందని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. అనంతరం పలు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## విశ్వమాత గో సంరక్షణ ఆశ్రమం నందు స్వర్ణ కుటీర భూమి పూజ కార్యక్రమం

వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త: స్థానిక కొండమెట్ల వద్ద గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని విశ్వమాత గో సంరక్షణ ఆశ్రమం నందు స్వర్ణ కుటీర భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఏజీపీ పొట్లూరి సైదారావు పాల్గొని శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ కుటీర కాశి వజ్ర వారాహి అమ్మవారి మందిర కార్యక్రమంలో అందరూ పాల్గొనడం ఎంతో అదృష్టం అన్నారు. మరో ముఖ్య అతిథిగా మేలిశెట్టి ఉషారాణి మాట్లాడుతూ కాశీకి



క్షేత్రపాలకులు అయిన వారాహి అమ్మవారు కార్యక్రమం వినుకొండలో ఏర్పాటు చేస్తున్నందుకు ఆలయ సేవకులను అభినందించారు. కార్యక్రమానికి దాతలు గాంధ్ల నాగేంద్రుడు సామ్రాజ్యం దంపతులు ఒక లక్ష ఎమిమిది వేలు,స్థానిక నివాసి తీరువాయిపాటీ నరసింహారావు సరోజిని దంపతులు కుటుంబసభ్యులు ఒక లక్ష ఎమిమిది వేలు,చిలుకూరి సురేష్‌కుమార్ లక్ష్మీప్రజా(దుబాయ్) దంపతులు ఒక లక్ష ఎమిమిది వేలు,గుంటూరు పట్టణానికి చెందిన తీరువాయిపాటీ సత్యనారాయణ అంజినీదేవి కుటుంబసభ్యులు ఒక లక్ష ఎమిమిది వేలు,తాడేపల్లిగూడెం నివాసులు ఆత్కూరి కామేశ్వరరావు ఒక లక్ష ఎమిమిది వేలు అందజేశారు. ఆలయ ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి విరాళాలు అందజేసిన భక్తులు,దాతలను ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏటుకూరి కృష్ణవేణి,భ్రమరాంబ,సుజాత,యామిని,నాగలక్ష్మి,తీరువాయిపాటి వెంకట హనుమంత సూరి పిచ్చయ్య,బద్దక నరసింహారావు,కాకుమాను రామారావు,భక్త బృందం పాల్గొన్నారు.


## బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను పటిష్టం చేద్దాం

పెదకూరపాడు, నవంబర్ 24 ప్రభాతవార్త. మండలం 75 తాళ్లూరు సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త సిబ్బంది తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు .కమిటీలు పటిష్టంగా పనిచేయాలన్నారు. బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలలు, పిల్లలపై పని భారం పడనీయకూడదు అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంజయ్ బరాయి మాట్లాడుతూ ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులు కాపాడాలి ఇద్దరి సమన్వయంతో బాల్య వివాహాలు గాని బాల కార్మిక వ్యవస్థను గాని నిర్మూలించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ అమరావతి పెదకూరపాడు క్రోసూరు తాడికొండ మండలాల్లో గ్రామస్థాయిలో బాల పార్లమెంట్ ఏర్పాటు చేసి పిల్లలకు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు బాలల సంఘాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఎలక్షన్ జరిపించి మినిస్టర్స్ గా ఎన్నుకొని వారి చేత ఆ పార్లమెంటును సక్రమంగా జరిగే విధంగా వాళ్లకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముందుకు నడిపించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అని వారి విధంగా ఒక పార్లమెంట్ ని ఏర్పాటుచేసి వారి భవిష్యత్తుకి ఒక దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు అందుకే ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలందరూ బడికి వెళ్లే విధంగా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, సిస్టర్ స్మిత, పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొలతల ద్వారా ఇంటి పన్ను

పెదకూరపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త: వివాదాలు లేని స్థిరాస్తుల క్రమబద్ధీకరణకు రీసర్వే ఉపయోగమని 75త్యాళ్లూరు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ భవ్య తెలిపారు.స్వమిత్వ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎంపీడీఓ ఆదేశాలమేరకు గ్రామంలో నివాసగృహాలు,స్థలాలు కొలతలు తీసుకున్నట్లు తెలిపారు.సరియైన కొలతల నిర్ధారణ అయిన తరువాత ఇంటి యజమానికి, స్థలం యజమానికి ప్రాపర్టీ కార్డు అధికారికంగా ఇవ్వడం జరుగుతుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్బమ్మ తెలిపారు.కొలతల ద్వారా ఇంటిపన్ను వేస్తారని కొందరు ప్రజలు అపోహపడుతున్నారని అది నిజం కాదన్నారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కల్యాణ్ ,మహిళా పోలీస్ మున్నీ తదితరులున్నారు.



## విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

ముప్పాళ్ళ, నవంబర్24 ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం మాదల మెయిన్ రోడ్డు నందుగల మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు ..హెల్ప్...ఫౌండేషన్..(సత్తెనపల్లి) ఆధ్వర్యంలో మాలేంపాటి.సౌజన్య పుట్టినరోజు సందర్భంగా 5 వ తరగతి విద్యార్థినిలకు భోజనం ప్లేట్లు పంపిణీ మరియు గుంటూరు కు చెందిన ..నిర్మల.. సహకారంతో అమ్మానాన్న లేని పిల్లలకు ..చలి కోట్లు పంపిణీ.. . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవనీయులు పెద్దలు



ప్రిన్సిపల్ లక్ష్మి సునీత మాట్లాడుతూ మీ ఆలోచన విధానమే ఉన్నతికి అభివృద్ధికి కారణమని, సానుకూల దృక్పథంతో ముందుకు వెళితే ప్రశంశంతంగా చదవగలరని రాయగలరని, మంచి భవిష్యత్తుకు పునాదులు చిన్న తరగతి నుంచే వేసుకోవాలని అన్నారు. ..మాలెంపాటి సౌజన్య.. మాట్లాడుతూ, చదువు ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమానికి హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పేద పిల్లలకు సహాయం చేయటం ఎంతో శుభ పరిణామం అని అన్నారు . కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు నిర్మల్ రాజు, రాజశేఖర్ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మునిరత్నం, ఉపాధ్యాయులు రత్న ప్రభ, రాజారెడ్డి. పి టి ఇ అనూష ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో వ్యక్తి దారుణ హత్య





నరసరావుపేట క్రైమ్, నవంబర్ 24 ప్రభాతవార్త : నరసరావుపేట రూరల్ పరిధిలోని ఎస్ఆర్కెటీ కాలనీలో సోమవారం తెల్లవారుజామున షేక్. బాజీ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. డిఎస్పి.ఎం హనుమంతరావు, రూరల్ సీఐ సుబ్బారావులు హత్య జరిగిన ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం డిఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ఎస్.ఆర్.కే.టి కాలనీ వద్ద గత కొన్ని రోజులుగా షేక్. బాజీ టీ స్టాల్ నిర్వహిస్తున్నాడని, అతన్ని గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున కత్తితో పొడిచారని, రక్తపు మడుగులో ఉన్న బాజీని స్థానికులు గుర్తించి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లగా చికిత్స చెందుతూ మరణించాడని తెలిపారు. చంపారని తెలిపారు. ఇప్పటివరకు అయితే తమకు ఎటువంటి క్లూస్ దొరకలేదని, హత్య ఎందుకు జరిగిందనే కారణాలు ఇంకా తెలియ రాలేదన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్ ని పరిశీలించి, దర్యాప్తును ముమ్మరం చేస్తామన్నారు. ఇప్పటికే రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐలు హత్య కేసు నమోదు చేశారని తెలిపారు. మృతుడు బాజీకి భార్య, ఒక పాప ఉంది.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్‌కు 40 కంప్యూటర్లు బహూకరణ

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కార్పొరేట్ సంస్థలు రాష్ట్ర అభివృద్ధిలోభాగస్వాములుగా మారుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. కార్యక్రమా వివరాలను జాయింట్ కలెక్టర్ సూరజ్, అధికారులు తెలిపారు. హైదరాబాదులో జరిగిన దక్షిణ భారతదేశ సిఎస్ఆర్ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారని పేర్కొన్నారు. తన నియోజకవర్గ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కోరారన్నారు. ఫలితంగా సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ ద్వారా కంప్యూటర్ సిస్టమ్స్ మరియు బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ, హైదరాబాదు సమ్మిట్‌లో సిఎస్ఆర్ ప్రతినిధులను నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని కోరినట్లు తెలిపారు. స్థానిక అవసరాలను అర్థం చేసుకుని జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలని సూచించినట్లు తెలిపానన్నారు. ఈ నేపథ్యంలోనే కార్పొరేట్ ప్రతినిధులు నరసరావుపేటలో పర్యటించి, ఎస్సీ/ఎస్టీ/బిసి హాస్టల్స్ లో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించారని, సిఎస్ఆర్ నిధులతో 40 కంప్యూటర్లను బహుకరించారని చెప్పారు. భవిష్యత్తులోనూ ఈ సహకారం కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ సూరజ్ ధనుంజయ, డిఆర్వో మురళి, సమక్షంలో ఈ కంప్యూటర్లను హాస్టల్ సిబ్బందికి అందజేశారు.



## అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదు : డి.ఎస్.పి హనుమంతరావు


### కార్డెన్ సెర్చ్ లో 40 ద్విచక్ర వాహనాలు, కొడవళ్ళు, గొడ్డళ్లు స్వాధీనం

నరసరావుపేట క్రైమ్,నవంబర్ 24 ప్రభాతవార్త :శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల, నేర నియంత్రణ కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశ్యమని నరసరావుపేట ఇంచార్జ్ డిఎస్పి ఎం. హనుమంతరావు తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం నరసరావుపేట 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీలో పోలీసులు సోదాలు నిర్వహించారు.శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా, ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, కర్రలు, కొడవళ్ళు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ కాలనీలో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత కేసుల నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కాలనీలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట 2వ పట్టణ సీఐ ప్రభాకర్ నరసరావుపేట 1వ పట్టణ సీఐ షేక్.టీ. ఫిరోజ్, వినుకొండ పట్టణ సిఐ బి.ప్రభాకర్, వినుకొండ రూరల్ సర్కిల్ సిఐ బ్రహ్మయ్య, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## క్లీన్ అండ్ గ్రీన్ సిటీ లక్ష్యంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు: ఎమ్మెల్యే

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన నరసరావుపేట ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే లక్ష్యంగా పారిశుద్ధ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు.సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 69వ రాష్ట్ర స్థాయి అండర్17 బాలురు బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సన్నాహ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్టేడియంను పరిశీలించి, అన్ని సౌకర్యాలు, వసతులను ఏర్పాటు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. గ్రౌండ్ స్థితిగతులు, మార్కింగ్, గ్రాస్ క్వాలిటీ, డ్రెస్సింగ్ రూమ్స్, సందర్శకుల గ్యాలరీ తదితర అంశాలను స్వయంగా పరిశీలించిన ఆయన, పోటీలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వాకింగ్ ట్రాక్ ను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ కార్మిక సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసిఎమ్మెల్యే అరవింద బాబు స్టేడియంలో చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఏం. హనుమంతరావు, వన్ టౌన్ సిఐ ఫిరోజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, గుత్తా అంకమ్మ చౌదరి, షేక్. మాబు, అత్తులూరి సుబ్బు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలో సోమవారం హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే డా.అరవింద బాబు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి, ఆటలో పాల్గొన్న యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, ఐక్యత, క్రమశిక్షణ పెంపొందుతాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యాల ప్రతినిధులు, పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో నరసరావుపేట పరిసర ప్రాంతాల నుంచి పలు జట్లు పోటీ పడుతున్నాయి. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాష్, క్రీడాకారులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన రైతన్నా మీకోసం కార్యక్రమం : ఏవో

యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త : స్వర్ణాంధ్రా 2047లక్ష్యంలో7 భాగంగా మన రాష్ట్రంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో సగటున 15శాతం వృద్ధిరేటు సాధించాలన్న లక్ష్యంతో రైతన్నా మీకోసం అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి ఎ హరి ప్రసాద్ తెలిపారు. దీనికోసం ప్రభుత్వం 5విధానాలతో కూడిన కార్యాచరణ అమలు చేస్తుందని, అవి నీటి భద్రత, డిమాండ్ అధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించటం కొరకు ప్రతి రైతు సేవ కేంద్రాలలోని అధికారులు టీంలుగా ఏర్పడి ప్రతి రైతు ఇంటికి వెళ్లి వారికి సిఎమ్ కరపత్రం ఇచ్చి వారికి ప్రభుత్వ కార్యాచరణ గురించి వివరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నేటి నుండి 29వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.



## క్రీడా పోటీలలో సత్తాచాటిన సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు

యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని సెయింట్ అన్స్ హైస్కూల్ విద్యార్ధిని, విద్యార్థులు ఈ నెల 21,22 తేదీలలో నంద్యాలలో జరిగిన రీజనల్ క్రీడా, సాంస్కృతిక పోటీలలో ఇంటర్ స్కూల్ క్రీడా మరియు డాన్స్ పోటీలలో పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు త్రోబాల్, కోకో, కబడ్డి విభాగాలలో రన్నర్‌గా నిలచి ప్రతిభను కనపర్చారు. ఇంటర్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు డాన్స్ పోటీలలో మొదటి బహుమతిని సాధించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నంద్యాల ఎమ్మెల్యే మహమ్మద్ ఫరూక్ విచ్చేసి విజేతలకు మహుమతులు అందజేయటా జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎమ్ రోజా సిస్టర్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రీతి సిస్టర్ విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మదర్ జ్ఞానమేరి స్టార్ సిస్టర్, శాంత సిస్టర్ పాల్గొన్నారు.



## ఎం ఏ ఎం కళాశాలలో 77వ ఎన్‌సిసి డే

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :కేశానుపల్లిలోని ఎంఏఎం కళాశాలలో సోమవారం నిర్వహించిన 77 వ ఎన్సీసీ డే వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి ఎం. హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువతకు డ్రగ్స్, రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, ఉమెన్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఎం విద్యాసంస్థల చైర్మన్ ఎం. శేషగిరిరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. డైరెక్టర్ దరువూరి శ్రావ్య మాట్లాడుతూ ఎన్సిసి క్యాడేట్స్ క్రమశిక్షణతో పాటు మానసిక శారీరక ఆరోగ్యం కలిగి ఉంటారని అన్నారు. నరసరావుపేట 1 టౌన్ సీఐ ఫిరోజ్, ఎస్ఎస్ ఎన్ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్కే. రాజు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొన్నారు.



## రాష్ట్ర కబడ్డీ మీట్‌కు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

రొంపిచర్ల, నవంబర్ 24 ప్రభాతవార్త : వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర కబాడీ జట్టుకు ఎంపికయ్యారు. వివరాలను సోమవారం కళాశాల సెక్రటరీని కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ ఓగూరుసోమవారం కళాశాల సెక్రటరీని కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు.ఈనెల 19 న ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ జిల్లా సెలక్షన్లు జరిగాయి అన్నారు. తమ కళాశాలకు చెందిన నక్కా అనిల్ కుమార్ మంచి ప్రతిభ చూపి మంచి ప్రతిభ చూపి,స్టేట్ మీట్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. జట్టుకు ఎంపికైన విద్యార్థి ఈ నెల 21, 22, 23 తేదీలలో కర్నూలులో జరుగబోయే స్టేట్ మీటికి గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అనిల్ కుమార్ ను అభినందించారు.



## అర్జీల పరిష్కరంపై ప్రత్యేక దృష్టి : జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్

రొంపిచర్ల, నవంబర్ 24 ప్రభాతవార్త :పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి రకరకాల సమస్యలతో వచ్చిన అర్జీలు తీసుకు వచ్చి ప్రజల నుండి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ అర్జీలను స్వీకరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ తోపాటు జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఆర్డీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు రకాల సమస్యలు పరిష్కారించమని కోరుతూ 122 అర్జీలను ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ జిల్లా అధికారులు అత్యధిక ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అన్నారు. జిల్లా అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించాలని, ఆయా మండలాలకు వెళ్ళినప్పుడు గ్రీవెన్స్ జాబితా సిద్ధం చేయాలనే విషయం అధికారులకు చెప్పాలన్నారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు ఒకటి, రెండు అర్జీలను స్వయంగా తనిఖీ చేయాలన్నారు. దీని ద్వారా గ్రీవెన్స్ నాణ్యత తెలుసుకుని ఫీడ్ బ్యాక్ అందించాలని, ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసినప్పుడు అర్జీల పరిష్కారంలో నాణ్యత సరిగా లేదని తెలుసుకోవడం జరిగిందని, ఆర్డీవోలు, జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంలో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తహసిల్దార్ లు వారి దగ్గరికి వచ్చిన గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించారా అనేది చూడాలని, దీనిపై దృష్టి పెట్టాలని, అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉందన్నారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత మరింత పెంచాలని, కింది స్థాయిలో కొన్ని లోపాలు ఉన్నాయని, వారిని సరిదిద్దుకోవాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు కలెక్టరేట్ నుంచి ఏ అర్జీ వచ్చినా వ్యక్తిగతంగా పరిశీలన చేసి పరిష్కరించాలని, వ్యక్తిగతంగా పరిశీలనకు వెళ్లకుండా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులు తెలియజేయాలన్నారు. విఐపి, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన రిఫరెన్స్ లను పెండింగ్ లేకుండా పరిష్కరించాల్సినవి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా తపాల్ లను పంపించడం జరుగుతోందని, రోజువారీగా వాటిని చూసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

### ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాడుగున్నల శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బీసీ జనగణన వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం జరిగిందన్నారు . రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా, ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియడానికి 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున, మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున, కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు, సుతారం విశ్వేశ్వరరావు, సరికొండ తిమ్మరాజు, తన్నీరు వెంకట్, ముదిరాజ్ జిల్లా నాయకులు బిల్లాకంటి శ్రీనివాసరావు, శీలం వెంకట్రావు, అమ్రోజు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నాగోజు విజయ్ కుమార్, బొమ్మలాట సంఘ నాయకులు వనపర్తి ప్రసన్నకుమార్, బాలు గౌడ, ఎరగాని నరసింహారావు, జంగం సంఘ నాయకులు జల్లి ఉమాశంకర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఆర్డీవోకు ఐదు అర్జీలు

రేపల్లె, నవంబరు 24,ప్రభాతవార్త:పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి ఐదు అర్జీలు స్వీకరించారు.రేపల్లె మండలంలోని మైనేనివారిపాలెంకు చెందిన నార్ల వెంకట రామారావు ఆక్రమణలు తొలగించాల్సిందిగా అర్జీ అందజేశారు.మైనేనివారిపాలెం నాలుగు కూడలి,పెద వంతెన పరిసరాలు ఆక్రమణల వలయంలో చిక్కుకున్నందున అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రేపల్లె మండలంలోని కారుమూరుకు చెందిన కారుమూరు సుబ్బారావు హరిజన ఫిషరీస్ సొసైటీ ఎన్నికల అవకతవకలపై విచారణ కోరుతూ అర్జీ అందజేశారు.రేపల్లె పురపాలక సంఘంలోని 3వ వార్డులో తన వీధికి జాయింట్ రహదారి ఆక్రమణకు గురైందని విచారణ జరిపి తొలగించాలని లోయ వెంకట రాఘవరావు అర్జీ సమర్పించారు.పురపాలక సంఘం 4వ వార్డులోని ప్రభుత్వ పురాతన భవనంలో చెత్తా చెదారాల నిల్వల కారణంగా భరించలేనంత దుర్వాసన వెదజల్లుతుంటే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఎం.మాధవరావు ఫిర్యాదు చేశారు.నగరం మండలంలోని చలకాలవారిపాలెంకు చెందిన కొప్పుల వెంకటేశ్వరరావు తనకు ఏలేటిపాలెంలో ఉన్న భూమికి సర్వే చేయించి ఆన్లైన్‌లో నమోదు చేయించాలని అర్జీ అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



రేపల్లె, నవంబరు 24,ప్రభాతవార్త:పర్యావరణ పరిరక్షణలో భాగంగా రేపల్లె మండలంలోని పెనుమూడి-మోర్తోట ముక్తేశ్వర దేవాలయం వరకు కరకట్ట ఆధునీకరణతో పాటు రహదారి మార్గానికి ఇరువైపులా మామిడి, జామ,వేప, నేరేడు,గానుగ,మర్రి వంటి మొక్కలను నాటించాలని రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్‌బాబు సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎన్.రామలక్ష్మిని కోరారు.దక్షిణకాశీగా మోర్తోట ముక్తేశ్వరస్వామి పుణ్యక్షేత్రం ప్రసిద్ధి చెందినందున అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నందున ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మొక్కలను పెంచాలన్నారు.పర్యాటక రంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కిషోర్‌బాబు సూచించారు.ఇరిగేషన్,కరకట్ట,పర్యాటక శాఖల అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారంతో వృక్షాలను పెంచి భూగర్భ జలాలను రక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు,రేపల్లె టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్,రేపల్లె మండల రెవెన్యూ శాఖ అధికారి ఎం.శ్రీనివాసరావులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొడాలి ఆనంద్,పి.సుజాత,టి.శ్రావణసంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ఆఫీసర్ పార్వతికి పురస్కారం



రేపల్లె,నవంబరు 24,ప్రభాతవార్త:గుంటూరులో జరిగిన ఎన్‌సిసి దినోత్సవ వేడుకలలో ఉత్తమ పురస్కారం పొందిన భట్టి ప్రోలు ఎన్‌సిసి అధికారిణి కె.వి.ఎల్.పార్వతి అభినందనీయురాలని భట్టి ప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందులూరి రామకోటేశ్వరరావు అన్నారు.సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారిణి కె.వి.ఎల్.పార్వతి,కాడెట్స్ తిరుపతమ్మ,యాసీఅకునాలను అభినందించారు.ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ గత 26 సంవత్సరాల పాటు ఎన్‌సిసి అధికారిణి పార్వతి అందించిన సేవలకు ప్రతిఫలంగా 10(ఎ) గరల్స్ బెటాలియన్ సిఒ సుదర్శన,ఎవో లీలా అవినాష్,బెటాలియన్ సిబ్బంది సత్కరించటం ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టిఎంరావు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు,ఎస్‌ఎంసి ఛైర్‌పర్సన్ సుగుణకుమారి,సహ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ,ఎస్.రత్న,చెన్న ఉమా మహేశ్వరరావు,మురళీధరరావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ కూరగాయలతోనే ఆరోగ్యం

నిజాంపట్నం,నవంబరు24,ప్రభాతవార్త:సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన కూరగాయలతోనే సాధ్యపడుతుందని నిజాంపట్నం ఎంపిడిఓ నర్రా నాగలక్ష్మి అన్నారు.సోమవారం మండలంలోని ప్రజ్ఞం,కూచినపూడి,బొర్రావారిపాలెం,పల్లపట్ల,ఆముదాలపల్లి



గ్రామాల నుండి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను మండల కార్యాలయం వద్ద మార్కెట్ స్టాల్‌లో పెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలు లేని ఆరోగ్యవంతమైన పోషక విలువలు కలిగిన కూరగాయలను పండించటం ప్రకృతి వ్యవసాయంతోనే కుదురుతుందన్నారు.ప్రతి రైతు తమ పెరట్లోనే సొంతంగా కూరగాయలను పండించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి సిహెచ్.విజయరాజు,ఎపిఎం మస్తాన్‌రావు,హౌసింగ్ ఎఇ లక్ష్మీనారాయణ,పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు,టిఎ జాఫర్,మండల కో ఆర్డినేటర్ వై.శివకుమారి,ప్రకృతి వ్యవసాయం రైతు సుబ్బారావు,ఐసిఆర్‌పిఎస్ సంధ్యారాణి,పూర్ణ,రాధిక,నాగ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కోటి సంతకాల సేకరణ

రేపల్లె,నవంబరు 24,ప్రభాతవార్త:పట్టణంలోని 3వ వార్డులో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి సంతకాలను నమోదు చేయించారు.ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు చెప్పారు. ఈ



కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు,రేపల్లె టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు,రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి నీలం వీరేంద్ర,బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్.ప్రభుకిరణ్,బాపట్ల జిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శి ఎన్.నాంచారయ్య,రేపల్లె నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి,2వ వార్డు కౌన్సిలర్ ఆనంద్,పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఎ.రాజగోపాల్,21,26,27 వార్డుల ఇన్‌ఛార్జిలు ఖాదర్,ఖుద్దూస్,గౌస్,రేపల్లె టౌన్ మైనారిటీ నాయకుడు ఎల్.బాషా,నాగిశెట్టి పవన్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు



రేపల్లె,నవంబరు 24.ప్రభాతవార్త:మండలంలోని బేతపూడి గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం వారోత్సవాలు నిర్వహించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్,రేపల్లె మండల రెవెన్యూ శాఖ అధికారి ఎం.శ్రీనివాసరావులు రైతుల నివాసాలకు వెళ్ళి పంచ సూత్రాలలో భాగంగా రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు సందేశ కరపత్రాలను పంపిణీ చేశారు.రైతుకు సంబంధించినమొబైల్ యాప్ గురించి అవగాహన కల్పించారు.వారం రోజుల పాటు ఇంటింటికీ వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది వెళ్తారని వ్యవసాయ శాఖలో మూడు సీజన్లకు సంబంధించిన అభివృద్ధి,పంచ సూత్రాల ప్రాముఖ్యతను వివరిస్తారని మహేష్,శ్రీనివాసరావులు తెలిపారు.రేపల్లె మండలంలోని 8 క్లస్టర్లలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని రైతులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. మండలంలోని నల్లూరు,కైతేపల్లి,గుడ్డికాయలంక, రాజుకాల్వ, గంగడిపాలెం, సింగుపాలెం, పేటేరు,బేతపూడి రైతు సేవా కేంద్రాల వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాంబాబు,వ్యవసాయ సహాయకులు శివకృష్ణ,వీఆర్ఓ వెంకటేశ్వర్లు,సచివాలయ,మత్స్యశాఖ,మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే



రేపల్లె,నవంబరు 24,ప్రభాతవార్త:మండలంలోని బేతపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో రేపల్లె ఎబిఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సోమవారం 3వ రోజుకు చేరింది.ఓడిఎఫ్ అవగాహన,గృహ సందర్శన సర్వే కార్యక్రమం నిర్వహించారు. వాలంటీర్లు ఇంటింటికీ తిరిగారు.వ్యక్తిగత శుభ్రత,పారిశుధ్యం,శౌచాలయాల వినియోగంపై అవగాహన కల్పిస్తూ సర్వే వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.దాసు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు కోసం ధర్నా




రేపల్లె,నవంబరు 24,ప్రభాతవార్త:కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు.సోమవారం రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ,ఎస్‌డబ్ల్యూఎఫ్,ఆటో,ముఠా,రైస్‌మిల్,రిక్షా,కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు ధర్నా చేశారు. కేంద్రం జారీచేసిన ఆదేశాల పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పు చేసి కార్పొరేట్ వ్యాపారులకు,పరిశ్రమల అధిపతులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చిందన్నారు. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాల్సిన ఉద్యోగాలలో తాత్కాలిక కార్మికులను నియమించి దోపిడీకి పాల్పడుతున్నారని మణిలాల్ ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ప్రమాదకరమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఈ నెల 26వ తేదీ కార్మిక,కర్షక,రైతాంగం ఆందోళనకు దిగుతున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధాల నాయకులు ఎన్.వి.సాగర్, శివప్రసాద్, యు.రామకృష్ణ,కె.ఆశీర్వాదం,పి.విజయబాబు,ప్రసాద్,కె.చిట్టిబాబు,సత్యనారాయణ,ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేద్దాం

తెనాలి టౌన్ నవంబర్24(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యురాలు,సౌమ్య రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలపరిచేందుకు పరిశీలకు రాలిగా నియమితులైన సౌమ్యారెడ్డి,సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్




పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పునరుజీవం కల్పించే దిశగా, హై కమాండ్ దృష్టి పెట్టినట్లు దానిలో భాగంగానే తాను రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావటంలో కార్యకర్తలు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎందరో మేధావులు,దేశ నాయకులు కాంగ్రెస్ పార్టీ ద్వారా దేశాన్ని పరిపాలించారని,కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెన్నుదన్నుగా నిలబడిందని, మళ్లీ పూర్వస్థితికి తీసుకురావడంలో కార్యకర్తలను లో నూతన ఉత్తేజం కలిగించే దిశగా నాయకులు, దిశ నిర్దేశం చేయాలని ఆమె సూచించారు. అనంతరం తెనాలి అనంతరం తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ, దేశంలో ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుటలో గత కాంగ్రెస్ పార్టీ ప్రధానుల కృషి ఎనలేనిదని, మేధావులను తయారుచేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గత వైభవం తీసుకురావడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకుల పనితీరును గమనిస్తే ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నడుతున్నారని మళ్లీ రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడికొండ వెంకటేశ్వరరావు తెనాలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

తెనాలి మున్సిపాలిటీ, నవంబర్24(ప్రభాతవార్త): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన



అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించారు.1)హెల్త్ విభాగము నందు కీర్తి టవర్స్ అపార్ట్మెంట్ నందు మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా ప్రతి రోజు శుభ్రపరచుటకు సంబంధించిన ఫిర్యాదు.2)టౌన్ ప్లానింగ్ విభాగము నుండి అర్జిదారుని ఆస్తిని పొరపాటున 22తి నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చినందున, దానిని జాబితా నుండి తొలగించవలసిందిగా చేసిన ఫిర్యాదు.వచ్చినట్టు కార్యాలయం సిబ్బంది తెలిపారు.

## అన్యాక్రాంతమైన మా భూములు ఇప్పించండి



తెనాలి టౌన్, నవంబర్24 (ప్రభాతవార్త): తెనాలి పరిసరప్రాంతంలో షుమారు 350 జంగమ కుటుంబాల వారము నివసిస్తున్నామని,మేము బీసీ ఏ కు చెందిన వారము, అత్యంత వెనుకబడిన కులం, విద్య, ఆర్థికంగా వెనుకబడిన వారము, మా భూములను ఇతరులకు కట్టబెట్టాలి అని దేవాదాయశాఖ చేస్తున్న ప్రయత్నం ను నిలువరించవలసిందిగా కోరుకుంటూ సోమవారం పట్టణంలోని జంగమ దేవర సంఘీయులు ఆర్డిఓ కి వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళితే,పట్టణంలోని నందులపేట,వినాయకుని గుడి రోడ్ నందు, కిర్తి శేషులు సోము బసవయ్య ధర్మ పత్ని శ్రీమతి సోము రాజమ్మ 1924 సం లో నిర్మించిన శ్రీ బసవ మందిరం ను నిర్మించి య 6.06 సెంట్ల మాగాణి భూమిని, య 0.40 1/2 సెంట్ల వినాయక తోట (ఫలపుష్పం ల కొరకు )ను ఆర్థిక వనరులు గా ఏర్పరిచి జంగమ కులస్తులకు పవిత్ర మైన కార్తీక మాసం నెల రోజులు శ్రీ బసవమందిరం లో లింగధారణ లు, గణర్చన, శివ పూజలు, దాతల పేరు మీద అన్నదానం లు జరుపుకొనుటకు ఒక సెటిల్ మెంట్ డిడ్ ను నియమ నిబంధన లతో రాసి, జంగమ కులస్తులను మాత్రమే ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించినారు,

గతం లో య 507సెంట్లు బీసీ కాలనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ ను ప్రభుత్వం వారు చేసి ఉన్నారు, దాని తాలూకా రెన్యూమరేషన్ గా రూ 3,70,05356 పై బ్యాంక్ నందు డిపాజిట్ చేసి యున్నారు, దానిపై వచ్చు స్వల్ప వడ్డీ తో ప్రస్తుతం కార్యక్రమం లు నిర్వహించడం జరుగుతుంది, మిగిలిన ఎకరా భూమిని సెర్వె నెంబర్ 514/2 ను అధికారులు ప్రస్తుతం దారి మళ్ళించే ప్రయత్నం చేయుచున్నారు,దీనిని జంగమ కులస్తులు గా అభ్యన్తరం తెలుపుతున్నాము, అధ్యాత్మిక ముసుగులో దేశావ్యాప్తగా ఆస్తులు కూడబెట్టుకునే ఇస్కాన్ వారికీ 11 సం, గాను దేవాలయం ఏర్పాటుచేసుకొనుటకు, సంవత్సరము నకు 50 వేలు అద్దె ప్రతిపదికన ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అధికారులు ఒత్తిడి తో, కొందరు నాయకుల ప్రొద్బాలంతో ముందుకు వెళ్ళు చున్నారు అని తెలుస్తున్నది, ఒక క్రమం ప్రకారం పూర్వికుల సమాధులను తెలగించినరు, కనీసం మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు, సమాధులు తొలగించటం అత్యంత బాధాకరం, మా మనో బావాలు దెబ్బతిన్నాయి,ఇది మా దాతల ఆశయాలకు విరుద్ధంగా జరుగుతుంది, మాది వీర శైవ సంప్రదాయం, ఇస్కాన్ వారిది వైష్ణవ సంప్రదాయం, పైగా వారు దేవాలయం నిర్మించిన పక్షం లో తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకోవటం అసాధ్యం, కావున ఎండోమెంట్ అధికారులు తాక్షణమే ఈ ప్రయత్నంనువిరమించుకునేలా తమరు అజ్ఞాపించవలసింది గా కోరుకుంటున్నాము,

గతం లో కూడా ఈ భూమిని కొందరు అన్యాక్రాంతం చేయటానికి ప్రయత్నం చేసి ఇడ్ల స్థలము లుగా ఏర్పాటు చేసికోగా, మేము సంఘం పరంగా పోరాటం చేసి సాధించుకున్నాము,ఆస్తులను కాపాడుకోవాలి దాతల ఆశయం నెరవేరాలని సొంత నిధులు దాదాపు 15000 వెచ్చించి సాగు భూమిగా బాగుచేయంచినాము.ఇప్పుడు అధికారులు స్వార్థం తో మతపర ముసుగులో కొందరికి కట్టబెట్టాలి అని చూడడం మా జంగమ కులస్తుల మనోభావాలు దెబ్బతిన్ టున్నాయి, మాకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏకైక ఆస్తిగా మరియు మా సంప్రదాయం పాటించుకోవటానికి ఉన్న ఏకైక సంస్థ గా ఉన్నదానిని మా కులస్తులు అభివృద్ధి చేసుకోవాలి అని ప్రయత్నం చేయుచున్నాము,

ఎంబీసీ కులం (అత్యంత వెనుక బడిన ) కులం కి చెందిన మాకు ఏ ప్రభుత్వం సంక్షేమ భవనం లను నిర్మించకపోగా ఉన్న ఆస్తులను పరుల పాలు చేయటం ఎంతవరకు న్యాయం? మీరు మా యందు దయవుంచి మా ఆస్తులను కాపాడవలసింది గా కోరుకుంటున్నామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

తెనాలి టౌన్ నవంబర్24(ప్రభాతవార్త): రాష్ట్రస్థాయి మహిళల మరియు పురుషుల త్రో బాల్ జట్ల ఎంపిక, పట్టణంలోని వివేకానంద సెంట్రల్ స్కూల్లో జరిగాయి.ఈ సెలక్షన్స్ లో ఎంపికైన జట్లు జనవరి 1,2,3 తేదీలలో మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొంటారు.ఈ సెలెక్షన్ లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం మరియు వివేక సెంట్రల్ స్కూల్ గుంటూరు జిల్లా



త్రో బాల్ అసోసియేషన్ లు సంయుక్తంగా నిర్వహించారు.సెలెక్షన్ కి 30 మంది మహిళలు 25 మంది పురుషులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ,మన రాష్ట్రం నుండి ఎన్నికైన జట్టు మధ్యప్రదేశ్లో జరిగే జాతీయస్థాయి కాంపిటేషన్లో ప్రథమస్థానం పొందాలని, క్రీడాకారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు: ఎంఏఓ



తెనాలి మున్సిపాలిటీ నవంబర్24(ప్రభాతవార్త): రైతు సేవా కేంద్రాల ద్వారా, నేరుగా ప్రభుత్వమే రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించిన ఆయన రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతు సేవా కేంద్రాల ఏర్పాటు ద్వారా, ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని,కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మొబైల్ ఫోన్ నుంచి, వాట్సప్ ద్వారా కూడా షెడ్యూల్ చేసుకోవచ్చని తెలిపారు.

## అభివృద్ధికి మారుపేరు కూటమి ప్రభుత్వం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: పట్టణంలో వివిధ వార్డుల్లో కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయాల నిధులను కేటాయించి అభివృద్ధికి మారుపేరుగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలో వివిధ వార్డుల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను



తీర్చడంలో ఎప్పుడూ ముందుండేది టిడిపి ప్రభుత్వ మన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తనను నమ్ముకొని, తనకు ఓట్లేసిన ఈ నియోజకవర్గ ప్రజలకు కట్టుబడి పనిచేయడమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నానన్నారు. 15వ వార్డులో రూ.26లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ డ్రెయిన్‌ను ఆయన ప్రారంభించారు. 8వ వార్డులో రూ.10.57లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36.57లక్షలతో సీసీడ్రెయిన్లు, సీసీ రోడ్లు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ వడ్రాణం మార్కండేయబాబు, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ డిఇ వెంకయ్య, నాయకులు బొర్రు రామారావు, ఎద్దు సోంబాబు, జాగర్లమూడి సుధీర్, బండ్లమూడి బాబూరావు, గోవాడ వెంకటకృష్ణారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, లక్ష్మీకాంత్, లక్ష్మీనారాయణచౌదరి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు ఐదు అర్జీలు



పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు సోమవారం వివిధ రకాల సమస్యలకు సంబంధించి ఐదు అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో రెవెన్యూకు సంబంధించి నాలుగు, సర్వేకి సంబంధించి ఒక అర్జీ ఉన్నట్లు చెప్పారు. వీటిని పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు పంపినట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్‌ను సంప్రదించాలని కోరారు. సత్వర పరిష్కారానికి, జవాబుదారీకి పిజిఆర్ఎస్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఈఓపిఆర్డీ వేముల శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూఠీ చేసింది

### -నాణ్యమైన రక్షిత మించినీరు అందిస్తున్నాం
### -రూ.60లక్షల నిధులతో తాగునీటి అభివృద్ధికి ఖర్చుచేశాం
### -ప్రజలకు జవాబుదారీ కూటమి ప్రభుత్వం-ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: ప్రజలకు సేవ చేయాల్సిన గత ప్రభుత్వం వారి స్వలాభం కోసం ప్రజా ధనాన్ని లూఠీ చేసిందని,పాలనను గాలికొదిలేసిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ పరిధిలో నాణ్యమైన రక్షిత మంచినీటిని అందించకుండా తూ.తూ మంత్రంగా పనులను చేసి భారీగా ప్రజా దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.60లక్షల నిధులతో మంచినీటి శుద్ధి



చేసే ప్లాంట్‌ను ఆధునీకరించి నాణ్యమైన శుద్ధ జలాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రోజుకు ఏడుసార్లు నీటి నమూనాలను పరీక్షించి తాగునీటిని అందిస్తున్నామన్నారు. పొన్నూరు పట్టణంలోని తాగునీటి పథకం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పనులు చేయాలంటే నాయకులకు 30శాతం కమిషన్లు ముట్ట చెప్పాల్సి వచ్చేదన్నారు. పట్టణంలో రాబోయే రోజుల్లో ప్యూరిఫైడ్ వాటర్‌ను ప్రతి ఇంటికి అందించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. నిడుబ్రోలు 100ఎకరాల చెరువు వద్ద పట్టణ ప్రజలు శుభకార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అటవీశాఖతో కలిసి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటి వరకు రూ.10కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్, జనసేన పార్టీ నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ డిఇ వెంకయ్య, నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, లక్ష్మీనారాయణచౌదరి, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, జాగర్లమూడి సుధీర్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్



కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కోటి సంతకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రతులను నాయకులు, కార్యకర్తల వద్ద నుంచి స్వీకరించారు. పొన్నూరు రూరల్ మండలంలో 15వేలు, పట్టణంలో 4వేలు సంతకాలు చేసిన ప్రతులను స్వీకరించినట్లు చెప్పారు. కోటి సంతకాల కార్యక్రమంలో కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హయాంలో రాష్ట్రానికి ఎన్నడూ లేని విధంగా కళాశాలలు వస్తే, వాటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ చేయడం పేదలకు వైద్య విద్యను దూరం చేయడమేనన్నారు. ప్రైవేటీకరణను విరమించుకునే వరకు వైకాపా నేతృత్వంలో జగన్మోహనరెడ్డి ఆదేశాలమేరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు చింతలపూడి మురళీకృష్ణ, ఎందేటి వెంకటసుబ్బయ్య, మరియరాణి, సాంబశివరావు, దక్కుమళ్ళ రవి,షేక్ మహమ్మద్(మాము), మంద్రు అనిత, మోపర్తి లాబాను, గేరా సంజీవ్, ఈశ్వరయ్య, ఆకిశెట్టి గాంధీ, వేముల మూర్తిరాజు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును చేపట్టిందని, ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రం నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. సాధారణ రకం



75కిలోల బస్తా రూ.1,777, గ్రేడ్-ఎరకం రూ.1,792 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ తడిశాతాన్ని 17శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించుకొని మోసపోవద్దన్నారు. ప్రతి రైతు రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించుకొని మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు నేరుగా రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి అందుకు సంబంధించిన పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలున్నారు.

## రాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో ధూళిపాళ్ళకు తృతీయస్థానం



పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: బల్గేరియా చెస్ ఫెడరేషన్ సారథ్యంలో ఈ నెల 21నుండి 23వ వరకు బల్గేరియాలోని అసినోవ్‌గ్రాడ్ నగరంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో నిడుబ్రోలుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ధూళిపాళ్ళ బాలచంద్రప్రసాద్ మూడవ స్థానాన్ని కైవసం చేసుకొన్నాడు. మొత్తం 11రౌండ్లకు గాను 8పాయింట్లు సాధించి తృతీయస్థానంలో నిలిచాడు. కాగా ఈ నెలలో తుర్కియోలో టర్కిష్ చెస్ ఫెడరేషన్ సారథ్యంలో నిర్వహించిన అంతర్జాతీయ చదరంగ టోర్నమెంట్‌లో నాల్గవస్థానం, బల్గేరియా చెస్ టోర్నమెంట్ బ్లిట్జ్ విభాగంలో ఛాంపియన్‌గా నిలిచిన బాల చంద్రప్రసాద్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకొన్నాడు. ఈ సందర్భంగా బాలచంద్రప్రసాద్‌ను పలువురు క్రీడాకారులు, అభిమానులు, కోచ్‌లు, అభినందించారు.

## బాలికలు క్రీడల్లో రాణించి ఉన్నతస్థితికి చేరుకోవాలి

### - అస్మిత అథ్లెటిక్ లీగ్ పోటీల్లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త: బాలికలు క్రీడల్లో రాణించి అత్యున్నత శిఖరాల వైపు పయనించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్ అన్నారు. సోమవారం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఏఎన్‌యు వేదికగా అస్మిత అథ్లెటిక్ లీగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అండర్ 14, అండర్ 16 బాలబాలికల విభాగంలో




విశేష స్పందన లబించింది. దాదాపు 100మంది బాలికలు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నారు. లీగ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్, మంగళగిరి రూరల్ ఎస్ఐ సి.హెచ్.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఫ్రోజ్‌ఖాన్ మాట్లాడుతూ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సహకారంతో జిల్లాఽ అథ్లెటిక్స్ లీగ్ నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని ఇస్తాయన్నారు. అథ్లెటిక్ అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు నిర్వహించడం వల్ల జిల్లాలో ఉన్న ప్రతిభను గుర్తించవచ్చునన్నారు. ఈ పోటీలకు లెవల్ 2 కోచ్ రజనీకుమార్ హాజరై క్రీడాకారులకు తగు సూచనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు కె.కృష్ణమోహన్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఛైర్మన్ జి.శేషయ్య, అథ్లెటిక్స్ క్రీడాకారులు, శిక్షకులు ఎస్.శివారెడ్డి, వెంకటేశ్వర్లు, కె.రవి, కె.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు దూరవిద్య పరీక్షల షెడ్యూల్ విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త: ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం డిసెంబరు 26నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ సయీద్ జెనులాబ్దిన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. యూజి డిగ్రీ 1,2,3,4,5,6 సెమిస్టర్‌లు, పీజీ డిగ్రీ 1,2,3,4 సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. సి21, సి22, సి23, సి24, సి25, ఏ21, ఏ22, ఏ23, ఏ24, ఏ25 రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసినట్లు వివరించారు.

## ప్రతిష్టాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమం

పెదనందిపాడు నవంబర్ 24 (ప్రభాతవార్త)నేటినుండి డిసెంబర్ 3 వ తారీకు వరకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతన్న మీకోసం ప్రోగ్రామ్ ప్రారంభించిందని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం నాగులపాడు రైతు భరోసా కేంద్రం వద్ద కరపత్రాలను రైతులతో కలిసి వారు ఆవిష్కరించారు.గ్రామ వ్యవసాయక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ ఒక టీం గా ఏర్పడి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ లబ్ది పొందిన రైతులకు కరపత్రాలను అందజేసి



రానున్న ఐదు సంవత్స రాలలో రైతును రారాజు గా చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవడం, అగ్రిటెక్ రైతు వేసిన పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ అదే విధంగా రైతులకు ప్రభుత్వం నుంచి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20, వేలు రైతులకి జమ చేస్తున్నారన్నారు. వీళ్ళందర్నీ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి రైతులను కలిసి సమగ్ర సర్వే చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై రైతులందరూ మొగ్గు చూపాలన్నారు. పాడి రైతులను ఉద్యాన శాఖ రైతులను కలిసి సర్వే చేయడం ద్వారా భవిష్యత్తులో రైతులకి ఇంకా మంచి చేయడానికి అవకాశం దొరుకుతుందని, అందుకే ఈ రైతన్న మీకోసం హౌస్ హోల్డ్ సర్వేని రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని సుబ్రహ్మణ్యం సూచించారు. మంగళవారం అన్నవరం .పాలపర్రు గ్రామాలను సందర్శించి త్వరిత గతిన ఈ సర్వే పూర్తి చేయాలని సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు .

## సాయి అన్నపూర్ణాలయానికి రూ.లక్ష 11 వేలు విరాళం అందజేత

పెదనందిపాడు నవంబర్ 24 (ప్రభాతవార్త) పెదనందిపాడు సాయి మందిరం అన్నపూర్ణాలయంలో ప్రతి గురువారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదానానికి. గుంటూరు కు చెందిన బాయర్ క్రాఫ్ సైన్స్ కంపెనీ తరుపున. ప్రతినిధులు బి విశ్వేశ్వరరావు. సిహెచ్ కొండారెడ్డి. జి శ్రీకాంత్. ఆర్



వెంకటేశ్వర నాయక్ లు సోమవారం సాయి మందిర్ నిర్వాహకులు తడవర్తి సురేష్ బాబు. కొల్లా సాంబశివరావు (నవత) కొల్లిపర శ్రీనివాసరావు. సకలా వీరేంద్ర గుప్తా లకు. అన్నపూర్ణాలయంలో అన్నదానం నిర్వహించేందుకు 1 లక్ష 11 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా బాయర్ క్రాఫ్ సైన్స్ కంపెనీ ప్రతినిధులను. సాయి మందిర్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సాయి మందిర్ ప్రధాన అర్చకులు గౌతం పాండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావిపూడి అర్జున్ రావు. దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీ

కాకుమాను నవంబర్ 24 (ప్రభాతవార్త): స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఒక అర్జీ అందినట్లు తహసిల్దార్ బి. వెంకటస్వామి మీడియాకు తెలిపారు. అర్జీను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వరమే అర్జీలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వివిధ మండల అధికారులు పాల్గొన్నారు.



## చెకుముకి సంబరాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పాలపర్రు పాఠశాల విద్యార్థులు

పెదనందిపాడు నవంబర్ 24(ప్రభాతవార్త): రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి పాలపర్రు శ్రీనరసింహ ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. ఆదివారం తెనాలిలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సంబరాలలో పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామంలోని శ్రీ నరసింహ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా , ఆ విద్యార్థినీ విద్యార్థులు ఎస్.కె.ఫజీల తబుసుం(10వ తరగతి),ఎం.దివ్య(9వ తరగతి), ఎస్.కె.రఫాన్(8వ తరగతి) లను



రమేష్ బాబు,జంపని రామారావులు సోమవారం పాఠశాలలో బహుమతులు అందించి ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఇలాంటి మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు.భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు , చదివిన పాఠశాల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు .డిసెంబర్ 21, 22, 23 తేదీలలో కాకినాడలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలలో కూడా రాణించి ప్రథమ బహుమతి సాధించాలని కోరారు. పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం సహకారంతో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి సంబరాలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముద్దన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్.కె.రహీమ్, ఎస్.కె.ఆదం షఫీ,వి.శివశంకరరావులు పాల్గొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల పూర్వ విద్యార్థు లు పలువురు అభినందనలు తెలియజేశారు.

## మంగళగిరిలో చేనేత కార్మికులకు 12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం

మంగళగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త: మంగళగిరి లో చేనేత కార్మికుల మజూరి పెంచాలని ఈ నెల 12వ తేదీ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత ఉత్పత్తి మరియు విక్రయదారుల సంఘం వారికి మెమోరాండం సమర్పించి 40 శాతం మజూరి పెంచాలని డిమాండ్ చేయటం తో ఈరోజు ది 24112025 సోమవారం ఉదయం 10 గంటలకు చర్చల కు రావాలని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీకి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేయగా అసోసియేషన్ హాలు నందు జరిగిన నాలుగు గంటల చర్చల్లో ఇరువురి అంగీకారంతో ఇప్పుడు ఇస్తున్న మజూరిపై12 శాతం మజూరి



పెంపుదలకు ఏకగ్రీవంగా ఆమోదించటంతో ఒప్పందం కుదిరింది. చేనేత ఉత్పత్తిదారులు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ మరియు చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఒప్పంద పత్రం పై సంతకాలు చేశారు. ఈ చర్చల్లో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ తరఫున కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ ప్రతినిధులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కూరపాటి కోటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు జన్మదిన వెంకట సుబ్బారావు కవితరపు వెంకటేశ్వరరావు భీమిశెట్టి బాల తేడేరు వి దుర్గాప్రసాద్ డోకుపర్తి రామారావు బత్తుల గిరిబాబు గజవల్లి వెంకట కృష్ణారావు దొడ్డి ఈశ్వరరావు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ చేనేత ఉత్పత్తి వస్త్ర విక్రయదారుల సంఘం తరఫున.. జొన్నాదుల వరప్రసాద రావు (మని) రావెల శివ సత్యనారాయణ, కాసుల రవి, పొట్లబత్తుని లక్ష్మణరావు, ఊట్ల సుబ్బారావు, పనిదపు వీరాస్వామి, మునగాల సీతారామస్వామి, నీలి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కుదిరిన ఒప్పందం ప్రకారం మజూరి ది 1122025 నుండి ది3011207 వరకు అమలులో ఉంటుందని ఇరువురు తెలియజేశారు. చర్చలు మంచి వాతావరణంలో జరగటంతో ఇరువురు ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు..

## కురగల్లు సహకార సంఘంలో కోట్లాది రూపాయల ఎఫ్‌డీల కుంభకోణం

### డిపాజిట్ల పేరుతో సహకార సంఘం సీఈఓ రమేష్ దోపిడీ

### ఆందోళనలో రాజధాని రైతులు

### ..రైతులను మోసం చేసిన సంఘటనపై సమగ్ర విచారణకు రైతుసంఘం, సిపిఐ డిమాండ్

మంగళగిరి నవంబర్ 24, ప్రభాతవార్త : కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణం చోటుచేసుకోవడం దారుణమని రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతుల డిపాజిట్లను నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ బాండ్లతో మోసం చేసిన సొసైటీ సీఈఓ రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2012 నుంచి సొసైటీలో పనిచేస్తున్న సీఈఓ రమేష్, రైతులు పెట్టిన



డిపాజిట్లకు నకిలీ బాండ్లు ఇచ్చి, ప్రతినెల వడ్డీ చెల్లిస్తున్నట్లు చూపుతూ సంవత్సరాలుగా భారీ మోసం చేశాడని తెలిపారు. గత ఆగస్టు నెల 31న రమేష్‌ను సస్పెండ్ చేసినప్పటికీ, అతని వద్ద ఉన్న డబ్బులను రికవరీ చేయకపోవడం, రికవరీ చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.కుంభకోణ విషయం బయటపడిన తర్వాత రైతులు పెద్ద సంఖ్యలో సొసైటీని ముట్టడి చేయడంతోనే అధికారులు విచారణకు కదిలారని వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఒక్క రైతు కూడా నష్టపోకుండా న్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ, నీరుకొండ-కురగల్లు బ్రాంచ్‌లో 10 నుండి11 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందనే విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సీఈఓ రమేష్ వద్ద నుండి రైతుల డిపాజిట్లను పూర్తిగా రికవరీ చేసి రైతులకు న్యాయం చేయాల్సిందిగా నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు రైతుల వెంట నిలబడతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు....సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు మాట్లాడుతూ, సహకార బ్యాంకుల్లో కూడా ఇటువంటి మోసాలు జరుగడాన్ని అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. రమేష్‌ను సస్పెండ్ చేసే ముందే రికవరీ చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన తరువాత రైతులు ఎవరిని అడగాలనే స్థితికి చేరుకున్నారని అన్నారు. సిపిఐ నాయకులు ఆర్డల వెంకటరామయ్య మాట్లాడుతూ "రైతులను మోసం చేసిన ఎఫ్‌డీ కుంభకోణంలో అప్పటి సొసైటీ సీఈఓ రమేష్ పై తక్షణమే చర్యలు తీసుకుని, రైతులకు డిపాజిట్ నగదును వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆచారవంతుడు నరసింహం అకాల మరణం పల్నాడు పీఠానికి తీరనిలోటు

కారంపూడి, నవంబరు 24 ప్రభాతవార్త: పల్నాటి ఉత్సవాల చివరిరోజు కల్లిపాడులో భాగంగా దైవాలను నాగులేరులో శుభ్రపరుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగ తెగి నాగులేరులో పడటంతో



విద్యుత్తు షాక్‌కు గురై ఆచారవంతుడు జల నరసింహం మృతి చెందాడు. ఈ నేపథ్యంలో గుంటూరులో పోస్టుమార్టం అనంతరం జాలనరసింహం మృతదేహాన్ని పల్నాటి వీరాచార పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్‌కుమార్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసింహం మృతి పల్నాటు పీఠానికి తీరని లోటు అని ఆయన అన్నారు. మృతుని కుటుంబానికి పల్నాడు పీఠం ఎప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు పీఠం నిర్వాహకులు భరోసా ఇచ్చారు. అనంతరం నరసింహం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా రైతన్న మీ కోసం..

కారంపూడి, నవంబరు 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో టీడీపీ నేతలు, వ్యవసాయ అధికారులు కారంపూడిలో రైతులతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు వివరించారు. కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్న విషయాన్ని ంరైతులకు వివరించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నాగారపు రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, నాగులునాయక్, బీసీ సెల్ అధ్యక్షులు బాలవెంకటేశ్వర్లు, కాల్వ పేరయ్య, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

కారంపూడి, నవంబరు 24 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో జరుగుతున్న వీరుల అరాధన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కల్లిపాడు ఉత్సవం సమయంలో దారుణ విద్యుత్తు



ప్రమాం చోటు చేసుకుంది. నాగులేటిలో ఆచారవంతులు పూర్వీకుల ఆయుధాలను శుభ్రపరిచే సమయంలో ఎమర్జెన్సీ ఫీడరుగా లాగిన లైన్ మధ్యలో తెగిపడి నీటిలో పడటంతో విద్యుత్తు ప్రవహించి ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలవడంతో గుంటూరుకు తరలించారు. మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి.

**పాతలైన్ మార్చకపోవడమే ప్రధాన కారణం:** తాజాగా ఆర్డీఎస్ పనుల పేరుతో పాతస్తంభాలు, పాత వైర్లు తొలగించి కొత్త లైన్లు ఏర్పాటు చేసినా, నాగులేటిపై ఇంటర్ లింకింగ్ లైన్‌ను మాత్రం మార్చకపోవడం స్థానికులు తీవ్రంగా ఖండిస్తునారు. కొత్తలైన్లు వేస్తూ కీలకమైన లింక్ వైరు ఎందుకు మార్చకలేదంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**భద్రతా చర్యల పట్ల విమర్శలు:** డబల్ ఫీడింగ్ లైన్లు ఉన్నప్పుడు ప్రమాదాన్ని నివారించేందుకు కనీసం ఒక లైన్‌ను ఐడిల్‌గా ఉంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ, రెండు లైన్లకు కూడా విద్యుత్తును కొనసాగించడం విద్యుత్తు సిబ్బంది పెద్ద నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. ఒక్క స్పాన్ వైర్‌కైనా కరెంటు నిలిపివేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విచారణకు వచ్చిన అధికారులు:** ప్రమాదం అనంతరం మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.సింగయ్య, గురజాల సబ్ డివిజన్ ఇంజినీరు ఆనందరావు, కారంపూడి అసిస్టెంట్ ఇంజినీరు పెద్దమస్తాన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

**వీరాచార వంతులకు న్యాయం చేయాలని డిమాండ్:** విద్యుత్తు శాఖ ద్వారా జరిగిన నిర్లక్ష్యంతో ఒక కుటుంబం విలవిల్లాడుతుంది. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధ్యత వహించే వారిపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీరుల ఆరాధన ఉత్సవాల నడుమ జరిగిన ఈ విషాద ఘటనపై విద్యుత్తు అధికారులు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నల్లమడ వాగు కట్టలపై ఉండే వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలి

పెదనందిపాడు. నవంబర్ 24 (ప్రభాతవార్త): పెదనందిపాడు నల్లమడ వాగు కరకట్ట పై మరియు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సి.పి.ఎం. పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావుసోమవారం పెదనందిపాడు తహసిల్దార్ ని కోరారు. అనంతరం ఈ మేరకురామారావుబాధితులతో కలసి తహసిల్దార్ హేనప్రియ వినతిపత్రం అందజేశారు.రామారావు మాట్లాడుతూనల్లమడ వాగు వద్ద పేదలు గత 30 సం.ల పైగా పూరి గుడిసెలు వేసుకొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవినస్తున్నారన్నారు. కనీన వసతులైన నీరు,విద్యుత్ ,రోడ్లు ,మురుగు కాల్వలు లాంటి సౌకర్యాలు ఏమీ లేవని అన్నారు. వర్షం వస్తే ఇళ్లలోనికి నీరు చేరుతుందని, వరద వచ్చిన ప్రతిసారి వాగుపొంగి వాగులోని నీరు ఇళ్లలోనికి వచ్చి నిలిచిపోతు న్నాయని అన్నారు.వరద వచ్చిన




ప్రతిసారి ప్రభుత్వ సహాయ శిబిరాలకు వారిని తరలిస్తున్నారు తప్ప తదుపరి వీరి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో వీరికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, ఆధార్, రేషన్ ,ఆరోగ్యశ్రీ కార్డులు ,ఇళ్ళ స్తలాలు ఇవ్వాలని పోరాటాలు చేసిన ఫలితంగా ,గత ప్రభుత్వంలో కొంతమందికి ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కొద్దిమందికి 50 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించినా , అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించనందున అడవి తుమ్మ చెట్లతో, ఆ స్తలం అడవిని తలపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు ,గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేయడం జరిగిందని అన్నారు సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, అన్నలదాసు ఆశీర్వాదం, ఫణిదపు భువనేశ్వరి, నల్లమడ వాగు కట్ట బాధితులు పాల్గొన్నారు.

## ప్రమాదాల్లో జనసేన కార్యకర్తల్ని కోల్పోవడం బాధాకరం

### --జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

### --220 మంది జనసైనిక కుటుంబాలకు రూ.11కోట్ల విలువైన చెక్కుల అందజేత

తాడేపల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త : సామాజిక కార్యక్రమాల్లో,పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలు ఊహించని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధను కలిగిస్తుందని,ప్రాణాలు తీసుకురాలేం కానీ మరణించిన వారి కుటుంబాలకు ప్రమాద భీమా ద్వారా ఆర్థిక భరోసా అందించడం తృప్తిగా అనిపిస్తుందని ఎమ్మెల్సీ,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు.



తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన 220మంది క్రియాశీలక జనసైనికుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల చొప్పున మొత్తం రూ.11కోట్ల విలులైన చెక్కులను ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం స్వచ్ఛందంగా పనిచేసిన జనసైనికులు,వీర మహిళల కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి భీమా సదుపాయం అందించి వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో వెలుగులు నింపడం అభినందనీయమన్నారు.జనసేన కార్యకర్తలు,వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల బాగు కోసమే ప్రథమంగా ఆలోచిస్తారని,ప్రమాద భీమా కొరకు కోట్లాది రూపాయాలు తన వ్యక్తిగత సంపాదన వెచ్చిస్తున్నారని తెలిపారు.ఇప్పుడు దాదాపు 220మంది కార్యకర్తలకు రూ.11కోట్ల ప్రమాద భీమా చెక్కులను అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,పార్టీ నాయకులు శివశంకర్,రియాజ్,గాదె వెంకటేశ్వరరావు,గంజి చిరంజీవి,అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

## హైజీన్ అక్రాస్ బోర్డర్స్ క్యాంపెయిన్ ...పరిశుభ్రత పై అవగాహన

తాడేపల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇప్పటం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల్లో ఆర్‌ఏసి హైదరాబాద్ విజనరీస్ సూచనల మేరకు రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో "హైజీన్ అక్రాస్ బోర్డర్ స్ క్యాంపెయిన్" పేరుతో పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రత అలవాట్లను నేర్పించడం,రోగాల నివారణకు అవసరమైన సాధారణ పద్ధతులను పరిచయం చేయడం ఈ కార్యక్రమ ప్రధానలక్ష్యం,చేతుల శుభ్రంగా కడగడం,దంత సంరక్షణ,వ్యకి గత పరిశుభ్రత,పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యత వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.




రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యక్షురాలు జె.కేదారేశ్వరీ లక్ష్మీ,కార్యదర్శి బి.సంజనా,ఖజాంచి సి హెచ్ కారి కేయ శ్రీరామ్ సమన్వయంతో కార్యక్రమం ముందుకు సాగింది కార్యక్రమ నిర్వహణలో విద్యార్థి సమన్వయకర్తలు పి.నివేదిత స్ఫూర్తి,సిహెచ్ నాగేశ్వరరావు, టి.చంద్రీకా,టి.సాయి మనోజ్ఞ ముఖ్యపాత్ర పోషించారు.పాఠశాల ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు ఎన్.మధుబాబు పిల్లలు పాలొ నడంలో సహకరించారు.కార్యక్రమానికి సచివాలయం నుండి ఎన్.పరమేశ్వరరావు,కాలేజీ సెక్రటరీ అండ్ ప్రతినిధి రెవ.సిస్టర్ జి.నిర్మలజ్యోతి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి,జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.అదేవిధంగా ఆర్‌ఏసి హైదరాబాద్ విజనరీస్ అధ్యక్షురాలు అక్షిత ఎమని,కార్యదర్శి విధితా టేకుమల తమ శుభాకాంక్షలు పంపారు.కార్యక్రమంలో నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జాతీయ సేవా పథకం వాలంటీర్లు కూడా పాల్గొని సేవలు అందించారు.పిల్లల్లో శుభ్రతపై అవగాహన పెంచడంలో ఆరోగ్యకరమైన జీవనశైలికి దారి చూపడంలో కార్యక్రమం ముఖ్యంగా నిలిచింది.

## క్యూఎన్ఎక్స్ 1.25కోట్లకు పైగా విలువైన సాఫ్ట్‌వేర్,హార్డ్‌వేర్ శిక్షణ

### --క్యూఎన్ఎక్స్, కెఎల్‌యు సంయుక్తాధ్వర్యంలో అధ్యాపకులకు శిక్షణా శిబిరం

తాడేపల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త : కెఎల్ యూనివర్సిటీలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ క్యూఎన్ఎక్స్‌తో కలసి అధ్యాపకులు,విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు శిక్షణా శిబిరాన్ని వర్సిటీ ఆచార్యులు డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్ లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించడానికి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఎఫ్‌డిపిలు,కేంద్రాల ప్రాముఖ్యత,ఆవశ్యకతను నొకి చెప్పారు.ఈ చొరవ నుండి ఫలవంతమైన ఫలితం కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.క్యూఎన్ఎక్స్ అనే సాఫ్ట్ వేర్ కంపెనీ 1980లో కెనడియన్ కంపెనీ కా ్వంటం సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ స్థాపించిందన్నారు.ఆ తర్వాత దీన్ని క్యూఎన్ఎక్స్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ అనిపేరు మారా ్చరన్నారు.1.25కోట్లకు పైగా విలువైన సాఫ్ట్‌వేర్ హార్డ్‌వేర్ ఏర్పాటుతో సహా దాని శిక్షణ,దృవీకరణ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.తొలి అడుగులో భాగంగా క్యూఎన్ఎక్స్ వరుస ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ల తర్వాత,రాత పరీక్ష,ఇంటర్వ్యూ అనంతరం రాష్ట్రంలోని 19కళాశాలలు,విశ్వవిద్యాలయాల్లో కలిపి మొత్తం 58మంది అధ్యాపకుల సమూహాన్ని ఎంపిక చేసింది,వీరిలో 7గురు అధ్యాపకులు కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందినవారన్నారు. కెఎల్‌యుతో సహా 19 విశ్వవిద్యాలయాలు ,కళాశాలల్లోని విద్యార్థుల సమూహాన్ని ఎంపికచేసి,ఈ సర్టిఫైడ్ ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఇస్తారు.కెఎల్‌యు లో నైపుణ్యాభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కెఎల్‌యు ను ఎంచుకున్నందుకు క్యూఎన్ఎక్స్,పిఐ స్క్వేర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంగళగిరి మండలంలో 'రైతన్న మీకోసం'

తాడేపల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రతి గ్రామంలోని రైతు భరోసా సిబ్బంది ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్ళి రైతన్న మీకోసం..ముఖ్యమంత్రి సందేశాన్ని,రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో కూడిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఏపిఏఐఎంఎస్ 2.0ఇనా ్టల్ చేసి, తద్వారా రైతులకు అందజేస్తున్న సేవలను వివరించారు.పెదవడ్లపూడి గ్రామంలోజరిగిన కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్,వైస్‌ఛైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు,మంగళగిరి ఏడిఏ తోటకూర



శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి జె.శైలజరాణి, ఉద్యానవన అధికారి కె.దీపిక,మార్కెట్‌యార్డు సెక్రటరీ ప్రభారాణి,రైతు భరోసా సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.కార్యక్రమంలో మాదల రమేష్‌బాబు,యేళ్ళ శివరామయ్య,పవన్,గుడిమెట్ల జయరామ్ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు,పథకాల ప్రయోజనాలను ఇంటింటికి వెళ్ళి వివరించారు.

25-11Pg5 9TH_25-11Pg5.qxd 24/Nov/25 9:45 PM Page 1





## అయోధ్య రామమందిరంపై
# నేడు ధర్మధ్వజ వేడుక

### హాజరుకానున్న ప్రధాని మోడీ
### అటునుంచి కురుక్షేత్రకు పిఎం
### బ్రహ్మ సరోవర్‌లో ప్రత్యేక పూజలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** అయోధ్యలో రామమందిరం శిఖరంపై మంగళవారం ధర్మధ్వజారోహణ వేడుక జరుగనుంది. ఈ ధర్మ ధ్వజారోహణ వేడుక కోసం 100 టన్నుల పూలతో రామయ్య సన్నిధిని అలంకరించారు. భారీగా భక్తులు అయోధ్యకు తరలివచ్చారు. రామ మందిరం ప్రధాన నిర్మాణ పనులన్నీ పూర్తయిన సందర్భంగా ఆలయం గర్భగుడిపై కాషాయ రంగులోని 191 అడుగుల ధర్మ ధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎగురవేయనున్నారు. ఈ అరుదైన అవకాశం ప్రధాని సొంతం చేసుకున్నారు. దీనిపై ఓం, సూర్యుడు, కోవిదర చెట్టు చిహ్నాలు ఉంటాయి. అయితే, ఓం అనేది ఆధ్యాత్మిక ధ్వని. సూర్యుడు రాముడి సూర్యవంశ వంశానికి సూచిక. మందార, పారిజాత మొక్కలను రిషి కశ్యపుడు సంకరం చేస్తే కోవిదార్ చెట్టు పుట్టింది. మేవార్ చిత్ర రామాయణంలో అయోధ్య శ్రీరాముడి జెండా పెయింటింగ్ ఉండటాన్ని ప్రముఖ సాంస్కృతిక వ్యవహారాల పరిశోధకుడు లలిత్ మిశ్రా గుర్తించారు. వాల్మీకి రామాయణం అయోధ్య కాండలోనూ ఈ జెండా గురించి ప్రస్తావన ఉందని ఆయన ధ్రువీకరించారు. ఇప్పుడు ఆ సమాచారం ప్రకారమే జెండాను రూపొందించి అయోధ్య రామయ్య సన్నిధిలో ఎగురవేయబోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం ఉదయం అయోధ్యలో రామాలయ శిఖిరంపై ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొననంతరం, హర్యానాలోని కురుక్షేత్రను సందర్శిస్తారు. అక్కడ శ్రీకృష్ణుని పవిత్ర శంఖం గౌరవార్థం నిర్మించిన 'పాంచజన్య' ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మహాభారత అనుభవ కేంద్రాన్ని సందర్శిస్తారు. అలాగే తొమ్మిదవ సిక్కు గురువు శ్రీగురు తేజ్ బహదూర్‌జీ 350వ షహీద్ దివస్ సందర్భంగా ప్రధాని మోడీ నివాళి అర్పిస్తారు. ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును విడుదల చేయనున్నారు. ఆ తర్వాత బ్రహ్మ సరోవర్‌లో పూజలు నిర్వహించనున్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 5 వరకు కురుక్షేత్రలో జరుగుతున్న అంతర్జాతీయ గీతా మహోత్సవంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు.

# సిఎం ఎవరైనా హైకమాండ్ నిర్ణయమే!

### సిఎంగా నేను, డిప్యూటి సిఎంగా డికె కట్టుబడాల్సిందే: సిద్దరామయ్య



**బెంగళూరు, నవంబరు 24:** కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ప్రచారాలు జోరందుకున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు రెండు వర్గాలకు చెందిన నేతలు హస్తినను చుట్టేస్తుండటంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దీనిపై సిద్ధరామయ్య సోమవారంనాడు ఆచితూచి స్పందించారు. కాంగ్రెస్ అధిష్ఠానం కోరుకుంటే తాను ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని చెప్పారు. తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వానిదేనని, అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తానూ, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని చెప్పారు. నాలుగైదు నెలల క్రితమే మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం అంగీకరించిందని, అయితే ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసేంత వరకూ ఆగాల్సిందిగా తాను సూచించానని సిద్ధరామయ్య చెప్పారు. ఇప్పుడు హైకమాండ్ ఏమి చెప్పినా ఆ ప్రకారమే నడుచుకుంటామని అన్నారు. రెండున్నరేళ్లకు అధికార బదలాయింపుపై ఒప్పందం ఏదైనా ఉందా అని అడిగినప్పుడు అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ముక్తసరిగా ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు, డీకే శివకుమార్‌కు విధేయులైన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానం పెద్దలను కలుసుకునేందుకు ఆదివారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. ఎమ్మెల్యేలు హెచ్‌సీ బాలకృష్ణ (మాగడీ), కేఎం ఉదయ్ (మద్దూరు), నయన మోటమ్మ (ముదిగేరి), ఇక్బాల్ హసన్ (రామనగర), శరత్ కుమార్ బచే గౌడ (హోసకోటే), శివగంగ బసవరాజ్ (చన్నగిరి)లు ఢిల్లీ వెళ్లిన టీమ్‌లో ఉన్నారు. మరోకొందరు డీకే అనుకూల ఎమ్మెల్యేలు కూడా హస్తినకు వెళ్లొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం బెంగళూరులో ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీకి తిరిగి వెళ్తుండగా, సీనియర్ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన నుంచి తిరిగి రానున్నారు. గత వారంలోకూడా డీకే విధేయ ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిసారు. సిద్ధరామయ్య సైతం ఖర్గేతో బెంగళూరులో సుదీర్ఘ మంతనాలు జరిపారు. అయితే, మంత్రివర్గ విస్తరణను ముందుగా చేపట్టాలని సిద్ధరామయ్య కోరుతుండగా, నాయకత్వం అంశాన్ని ముందుగా తేల్చాలని డీకే శివకుమార్ కోరుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటకలో సీఎం మార్పుపై ఊపందుకున్న ఊహాగానాలకు ఇటీవల తెరపడినట్లే పడినా వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చినట్లు కనిపిస్తోంది. ఇటు సీఎం సిద్ధరామయ్య వర్గం, అటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం ఎవరికి వారే మొండిపట్టు మీద ఉన్నారు. ఐదేళ్లు తానే సీఎంనని సిద్ధరామయ్య, సిద్ధరామయ్యే పూర్తికాలం సీఎంగా ఉంటారని డీకే శివకుమార్ బయటికి ప్రకటించినా లోపల మాత్రం లొసుగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఏకంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వచ్చి రెండు వర్గాల మధ్య సయోధ్యకు ప్రయత్నించడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. ఈ క్రమంలో తాజాగా సిద్ధరామయ్య మాట్లాడుతూ.. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను, సిద్ధరామయ్య కట్టుబడి ఉండాలని అన్నారు. అధిష్ఠానం నిర్ణయాన్ని ఇద్దరం అంగీకరించి తీరాల్సిందేనని చెప్పారు. హైకమాండ్ నిర్ణయానుసారమే తాము నడుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఐదు నెలల క్రితం తాము హైకమాండ్‌ను కలిసినప్పుడు మంత్రి వర్గాన్ని విస్తరించాలని సూచించారని, అందుకు తాను రెండున్నరేళ్ల పాలన ముగిసిన తర్వాత విస్తరణ చేస్తామని చెప్పానని, ఆ మేరకు ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ కోసం కసరత్తు చేస్తున్నామన్నారు.

# రెండు ఘోర ప్రమాదాలు

## రెండు బస్సులు ఢీ - ఎనిమిది మంది మృతి



**చెన్నై,నవంబరు 24:** తమిళనాడు రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తెన్కాసి జిల్లాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణంగా స్థానికులు చెబుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధురై నుంచి సెంకోట్టైకు వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సు, తెన్కాసి నుంచి కోవిల్పట్టి వైపు వెళ్తున్న మరో బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా సుమారు 28 మంది గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మధురై నుంచి సెంకోట్టైకు వెళ్తున్న బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## లోయలో పడిన బస్సు ఐదుగురు మృతి, పలువురికి గాయాలు




**డెహ్రాడూన్, నవంబరు 24:** ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. తెహ్రీ జిల్లాలోని నరేంద్రనగర్ ప్రాంతంలో ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు కుంజాపురిహిండోలఖల్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి 70 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో బస్సులో 30 నుంచి 35 మంది వరకూ ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. బస్సు ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## భారత్ అమ్ముల పొదిలో మరో అస్త్రం
# వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మహే'!




**ముంబయి, నవంబర్ 24:** భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. తొలి యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ ఐఎన్ఎస్ మాహె సోమవారం నౌకాదళం సర్వీసులో చేరింది. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది దీన్ని నేవీకి అప్పగించారు. కొచ్చిన షిప్‌యార్డులో నిర్మించిన ఈ ఐఎన్ఎస్ మాహెలో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారు. సైలెంట్ హంటర్‌గా పిలిచే ఈ నౌక వెస్టన్ సీబోర్డు ఆధీనంలో కార్యకలాపాలు కొనసాగించనుంది. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణం మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని పై భాగంలో 'ఉరుమి'ని ఏర్పాటు చేశారు. ఇది కలరియపట్టులో ఉపయోగించే ఒక రకమైన ఆయుధం. పొడవైన సన్నని కత్తి ఇది. చురుకుదనం, కచ్చితత్వం, యుద్ధ సమర్థతను ఇది సూచిస్తుంది. ఈ నౌక రాకతో సముద్ర తీరాలపై భారత ఆధిపత్యం మరింత పటిష్టం కానుంది. జలాంతర్గాములను వేటాడేందుకు, తీర ప్రాంతంలో గస్తీని నిర్వహించేందుకు దీన్ని అధునాతన సామర్థ్యాలతో నిర్మించారు. సముద్ర గర్భంలో నిఘాతో పాటు రెస్క్యూ మిషన్లలోనూ ఈ నౌక పాల్గొననుంది. ధ్వని తక్కువగా ఉండే ఈ వాటర్ క్రాఫ్ట్ నీటిలో చాలా నిశ్శబ్దంగా కదులుతుంది. దీంతో శత్రు జలాంతర్గాములు దీని రాకను గుర్తించలేవు. అందుకే దీన్ని 'సైలెంట్ హంటర్'గా పిలుస్తున్నారు. ఇందులోని సోనార్ సిస్టమ్ అదనపు ఆకర్షణ. శత్రు జలాంతర్గాములు, మైన్స్, సముద్రంలో ఇతర ముప్పులను కనిపెట్టేందుకు ఈ వ్యవస్థ నౌకకు కళ్లు, చెవులుగా పనిచేస్తుంది. డిఆర్డీవో అభివృద్ధి చేసిన అభయ్ హల్ మౌంటెడ్ సోనార్ వ్యవస్థను ఇందులో ఏర్పాటుచేశారు. దీంతో నౌకచుట్టూ ఉన్న ప్రాంతాలను నిరంతరం గమనించే వీలు ఉంటుంది. జలాంతర్గాముల శబ్దాలు, వాటి కదలికలను ఇది వేగంగా గుర్తిస్తుంది. ఇందులోని లో ఫ్రీక్వెన్సీ వేరియబుల్ డెప్త్ సోనార్ వ్యవస్థ సాయంతో సమునరదంలో చాలా లోపలి వరకు నిఘా వేసేందుకు వీలు లభిస్తుంది. ఈ నౌక నుంచి ఓ కేబుల్ విడిపోయి సముద్ర గర్భంలో శత్రు ముప్పును పసిగడుతుంది. ఈ నౌకలో ఐఆర్ఎల్ యాంటీ సబ్‌మెరైన్ రాకెట్ లాంఛర్, యాంటీ సబ్‌మెరైన్ మైన్స్, రిమోట్ కంట్రోల్ గన్ వంటి ఆయుధ వ్యసవ్థలు ఉన్నాయి. తక్కువ లోతు ఉండే ప్రాంతాల్లో ఇది చాలా సమరనదంగా పనిచేయగలదు. గంటకు 25 నాటికల్ మైళ్ల వేగంతో వెళ్లగలదు. ఈ నౌకలో 57 మంది సిబ్బంది పనిచేస్తారు.


## షాంఘై ఎయిర్‌పోర్టులో అరుణాచల్ మహిళకు అవమానం



**షాంఘై, నవంబరు 24:** చైనా మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ భారతీయ మహిళను షాంఘై విమానాశ్రయంలో 18 గంటల పాటు నిర్బంధించి తీవ్రంగా వేధించింది. ఆమె పాస్‌పోర్ట్‌పై, పుట్టిన ప్రదేశంగా అరుణాచల్ ప్రదేశ్ అని ఉండటమే ఇందుకు కారణం. ఆ రాష్ట్రం తమ భూభాగమని వాదిస్తూ, ఆమె భారత పాస్‌పోర్ట్ చెల్లదని చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు దురుసుగా ప్రవర్తించారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పేమా వాంగ్ థోంగ్‌డోక్ అనే మహిళ ఈ నెల 21న లండన్ నుంచి జపాన్ వెళ్లేందుకు షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో విమానం మారాల్సి వచ్చింది. అయితే, ఆమె పాస్‌పోర్ట్‌ను పరిశీలించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు, పుట్టిన ప్రదేశంగా అరుణాచల్ ప్రదేశ్ ఉండటంతో ఆమెను అడ్డుకున్నారు. అరుణాచల్ ప్రదేశ్ చైనాలో భాగం, కాబట్టి మీ భారత పాస్‌పోర్ట్ చెల్లదు అని వాదించి, ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా చైనా అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనను ఎగతాళి చేశారని, చైనా పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలని హేళనగా మాట్లాడారని బాధితురాలు సోషల్‌మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 18 గంటల పాటు ఆహారం, ఇతర సౌకర్యాలు నిరాకరించి, జపాన్ వెళ్లాల్సిన విమానాన్ని కూడా ఎక్కనివ్వలేదని ఆమె తెలిపారు. చివరికి యూకేలోని తన స్నేహితురాలి ద్వారా షాంఘైలోని భారత కాన్సులేట్‌ను సంప్రదించడంతో వారి జోక్యం తర్వాత ఆమెను విడిచిపెట్టారు. ఈ ఘటన భారత సార్వభౌమత్వానికి జరిగిన అవమానమని, దీనిపై చైనాను నిలదీయాలని ఆమె ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకొని, తనకు జరిగిన నష్టానికి పరిహారం ఇప్పించాలని కోరారు. అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే.

## సంక్షిప్తంగా..

### ఉక్రెయిన్‌కు కృతజ్ఞత లేదన్న ట్రంప్.. థాంక్స్ చెప్పిన జెలెన్‌స్కీ



**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శాంతి ప్రణాళికను ఒప్పించేందుకు ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. దీనిలో భాగంగా ఆయన ఉక్రెయిన్ ప్రభుత్వానికి కొంచెం కూడా కృతజ్ఞత లేదంటూ ట్రూత్‌లో పోస్టు చేశారు. మరోవైపు ఆంక్షలు ఉన్నా ఐరోపా దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూనే ఉన్నాయని ఆరోపించారు. తాను అధికారంలో ఉంటే ఉక్రెయిన్-రష్యా యుద్ధం అసలు జరిగేదే కాదని పేర్కొన్నారు. ఈ పోస్టు సంచలనం సృష్టించింది. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన స్పందనను ఎక్స్ వేదికగా బలంగా వినిపించారు. తొలుత ఆయన అమెరికాకు ధన్యవాదాలు తెలిపారు. జావెలిన్ క్షిపణులు ఇచ్చి ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు కాపాడారని చెప్పారు. తాము శాంతి, దౌత్యం, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

### అఫ్గాన్‌లో పెట్టుబడులు పెట్టే భారత కంపెనీలకు ఉచిత భూములు!




**కాబూల్, నవంబరు 24:** భారత్‌తో తమకున్న దశాబ్దాల మైత్రీబంధాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం తమ దేశంలో పెట్టుబడులు పెట్టే భారతీయ కంపెనీలకు ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు భారత పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఈ మేరకు భారత కంపెనీలను ఆహ్వానించింది. ఉచితంగా భూములు ఇవ్వడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది. భారత కంపెనీలు తమ దేశంలో పరిశ్రమలు స్థాపించి, ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆఫ్ఘనిస్థాన్ విజ్ఞప్తి చేస్తోంది.

### ఢిల్లీ వాయుకాలుష్యనిరసనల్లో హిడ్మా పోస్టర్లు




**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. ఇండియా గేట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఆందోళనలో నిరసనకారులు పోలీసులపై పెప్పర్ స్ప్రేతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొందరు ఇండియా గేట్ వద్ద నిరసనకు దిగారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు కమాండర్ మాద్వి హిడ్మా పోస్టర్లను కూడా వారు ప్రదర్శించారు. ఇండియా గేట్ వద్ద నిరసనలకు అనుమతి లేదని, జంతర్ మంతర్ వద్దే ఆందోళనలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని పోలీసులు నిరసనకారులకు సూచించారు.

### ఐసియులో బంగ్లా మాజీ ప్రధాని ఖలీదాజియా



**ఢాకా, నవంబరు 24:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) అధ్యక్షురాలు బేగం ఖలీదా జియా (79) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా ఆమెను కుటుంబ సభ్యులు నిన్న రాత్రి ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఖలీదా జియాకు యాంటీబయాటిక్స్‌తో తక్షణ చికిత్స ప్రారంభించినట్లు ఆమెకు చికిత్స అందిస్తున్న వైద్య బృందం వెల్లడించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం క్రిటికల్‌గానే ఉన్నప్పటికీ, త్వరలోనే మెరుగయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె చికిత్సకు అమెరికాలోని ప్రఖ్యాత జాన్స్ హాప్కిన్స్ ఆసుపత్రి నిపుణులు కూడా వర్చువల్‌గా సహాయం అందిస్తున్నారు.

## అమెరికా ఆంక్షల ప్రభావం - భారీగా పెరిగిన చమురు ట్యాంకర్ల ధరలు



**వాషింగ్టన్, నవంబరు 24:** రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరిగాయని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇవి ఐదేళ్ల అత్యధికానికి చేరుకున్నాయని వెల్లడించాయి. పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌లపై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ ఆంక్షలు నవంబరు 21 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకున్నాయి. ఆ సమయంలో డిమాండు అనుగుణంగా మధ్యప్రాచ్యం, అమెరికా ఉత్పత్తిదారుల నుంచి దిగుమతి పెంచాయని ఆ కథనాలు పేర్కొన్నాయి. నిర్దిష్ట మార్గాల్లో మధ్యప్రాచ్యం నుంచి చైనాకు 2 మిలియన్ బారెల్ల చమురును రవాణా చేయగల క్యారియర్ల ధర గత వారం నాటికి రోజుకు 1,37,000 డాలర్లకు పెరిగింది. అంటే ఈ యేడాదిలో 576 శాతం పెరిగిందని వెల్లడించాయి. 2020 తర్వాత ఇదే అత్యధిక ధర కావడం గమనార్హం. ఇదిలా ఉంటే... సమీప భవిష్యత్‌లో రష్యా నుంచి మన దేశ చమురు దిగుమతులు గణనీయంగా తగ్గొచ్చని, అయితే అవి పూర్తిగా ఆగిపోవని విశ్లేషకులు అంటున్నారు. ఈ యేడాది రష్యా నుంచి మన దేశ ముడిచమురు దిగుమతులు రోజుకు సగటున 1.7 మిలియన్ బ్యారెల్లుగా ఉన్నాయి. రిఫైనరీ సంస్థలు రాయితీ కొనుగోళ్లను అధికం చేయడంతో గత నెలలో ఇవి రోజుకు 1.8-1.9 మిలియన్ బ్యారెల్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే డిసెంబరు, జనవరిలో మాత్రం దిగుమతులు గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమీప కాలంలో రోజుకు 4 లక్షల బ్యారెల్లకు పరిమితం కావొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సింధ్‌ప్రావిన్స్ ఏదో ఒకరోజు భారత్‌లో విలీనం

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ,నవంబరు 24:** పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతం ఏదో ఒక రోజు తిరిగి భారతదేశంలో కలవొచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో అంతర్భాగమైన సింధ్‌తో భారత్‌కు విడదీయరాని నాగరికత, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలతో ఆయన కొత్త చర్చకు తెరలేపారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిన్న విశ్వ సింధీ హిందూ ఫౌండేషన్ నిర్వహించిన "సశక్త సమాజ్ సమృద్ధ భారత్" కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భౌగోళికంగా సింధ్ ప్రస్తుతం మనతో లేకపోవచ్చు. కానీ నాగరికత పరంగా అది ఎప్పుడూ భారతదేశంలో అంతర్భాగమే. చరిత్రలో సరిహద్దులు ఎన్నోసార్లు మారాయి. ఎవరు చెప్పగలరు, భవిష్యత్తులో సింధ్ మళ్లీ మన దేశంలో కలవొచ్చేమోనని ఆశాభావం వ్యక్తం చేశారు. సింధ్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీని ప్రస్తావిస్తూ.. దేశ విభజనను సింధీ హిందువులు మానసికంగా ఎప్పటికీ అంగీకరించలేదని అన్నారు. సింధు నది పవిత్రత గురించి మాట్లాడుతూ, హిందువులకు సింధు నది ఎంత పవిత్రమో, అక్కడి ముస్లింలు కూడా ఆ నది నీటిని మక్కాలోని జమ్ జమ్ నీటితో సమానంగా భావించేవారని అద్వానీజీ రాశారు" అని గుర్తుచేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) కూడా ఎలాంటి సైనిక చర్య లేకుండానే భారత్‌లో విలీనమవుతుందని తాను గతంలో మొరాకోలో చేసిన వ్యాఖ్యలను రాజ్‌నాథ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పీఓకే ప్రజలే పాకిస్థాన్ నుంచి విముక్తి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

# భారత్ అంధ మహిళా క్రికెట్ జట్టు విజయం గర్వకారణం



విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి: భారత అంధ మహిళల క్రికెట్ జట్టు...తొలి టి20 వరల్డ్ కప్ విడతగా నిలవడం దేశానికి గర్వకారణమని సిఎం చంద్రబాబు కొనియాడారు. వారి అంకిత భావం స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్రికెట్ బృందానికి అభినందనలు తెలిపారు. భారత జట్టు గెలుపుపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్,శాప్ చైర్మన్ రవినాయుడు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన తెలుగు తేజం పి.కరుణకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

### గెలుపు చారిత్రాత్మకం : నారా లోకేష్

భారత అంధ మహిళల క్రికెట్ జట్టు టి20 వరల్ట్‌కప్ గెలవడం చారిత్రాత్మకమని మంత్రి నారా లోకేష్ కొనియాడారు. జట్టు సభ్యులకు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'ఇది దేశానికి అత్యున్నత గౌరవాన్ని తెచి ్చన సందర్భం.అంతర్జాతీయ వేదికపై వారు చూపిన ధైర్యం,ధృఢ సంకల్పం ఆనందదాయకం' అని పేర్కొన్నారు.

## 'కరుణకుమారి ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం'

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయాన్ని సాధించిన భారత జట్టుకు దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుభాకాంక్షలు తెలిపారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థిని కరుణకుమారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమెకు ప్రభుత్వం తరపున ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించామని పేర్కొన్నారు. ఆమె ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణమన్నారు.

## కౌశల్య టీచర్ బోధన ప్రశంసనీయం: నారా లోకేష్

విజయవాడ, నవంబరు 24 పభాతవార్త ప్రతినిధి: ఆటపాటలతో అలరిస్తూ సామెతలు, సూక్తులతో అనంతపురం జిల్లా పైదొడ్డి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల టీచర్ బుకె రామిరెడ్డిపల్లి కౌసల్య చేస్తున్న బోధన ప్రశంసనీయమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'ఇంగ్లీష్ మేడ్ ఈఓ లెట్స్ లెర్న్ విత్ టెక్నిక్స్ అనే విధానంలో ఆంగ్లం, గణితం సబ్జెక్టులను ఆమె సులువుగా నేర్పిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె చేస్తున్న కంటెంట్ బాగుంది' అని ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్ పేర్కొనా న్నరు.

## ఇంటర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత పెంచేందుకు 'సంకల్పం'

విజయవాడ. నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు "సంకల్పం" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్య బోర్డు 50 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టాలని ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ పిరంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నేటి నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు చేయాలని తెలిపారు. కళాశాలలను 5 గంటల వరకు నిర్వహించాలని వెల్లడించారు. బ్రాంచ్‌ల ఆధారంగా నిర్వహించాల్సిన టైమ్ టేబుల్‌ను కూడా విడుదల చేశారు. ఉదయం 9:10 నుంచి మధ్యాహ్నం 12:40 గంటల వరకు సిలబస్ పూర్తి చేయాలని, మధ్యాహ్నం 1:20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిలబస్ రివిజన్, ట్యూటోరియల్ వర్క్, స్లిప్ టెస్టులు మాత్రమే నిర్వహించాలని పేర్కొన్నారు. డిసెంబరు 15 నుంచి 20వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. స్టడీ అవర్స్ జరుగుతున్న సమయంలో జిల్లా అధికారులు వారానికి మూడు కళాశాలలను, ప్రాంతీయ అధికారులు రెండు కళాశాలలను సందర్శించి ఈ కార్యక్రమం అమలుపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని ఆదేశించారు.

## పంట కాల్వలో గోనెసంచిలో మృతదేహం

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ కృష్ణాజిల్లాలో గోనెసంచిలో మృతదేహం కలకలం రేపింది. జిల్లాలోని వత్సవాయి మండలంలో ఈ ఘటన జరిగినట్లు చెబుతున్న పోలీసుల వివరాల ప్రకారం... ఎన్టీఆర్ కృష్ణాజిల్లా వత్సవాయి మండలంలోని మంగొల్లు - దేశవాయి గ్రామాల మధ్య ఉదయం వ్యాహాళికి వెళ్ళిన రైతులకు పంటకాలువలో ఓ గోనెసంచి కనబడింది. దానిని విప్పి చూడగా అందులో ఓ మృతదేహం కనబడగా భయభ్రాంతులకు గురైన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు... ఆ మృతదేహం ఓ మహిళదిగా తేల్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ మహిళ ఎవరు అనే విషయంపై వివరాలు సేకరిస్తున్నారు. మహిళను చంపి గోనెసంచిలో తెచ్చి పంట పొలాల మధ్య పడేయడం స్థానికంగా కలకలం రేపింది.



## స్పేస్ ఆన్ వీల్స్.. వినియోగించుకోవాలి

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ విజయవంతంగా ముందుకు సాగుతోం దని నగర విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ ప్రదర్శనను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భారతదేశ తొలి ఉపగ్రహ వాహక నౌక నుంచి తాజాగా ఇస్రో ప్రయోగాల వరకు, లాంచ్‌ప్యాడ్లు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయన్నారు. వివిధ నమూనాలను చూడటం, వాటి విషయాలను తెలుసుకోవడం ద్వారా అంతరిక్ష విజ్ఞాన వికాసానికి వీలవుతుందన్నారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు అంతరిక్ష రంగంపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు వస్తున్న విద్యార్థులకు కిరణ్ భారత అంతరిక్ష విజయయాత్ర గురించి వివరిస్తున్నారు.

# మన్యంలో నల్ల రాయి కనుమరుగు?!

● పెరిగిపోతున్న అక్రమ తవ్వకాలు ● సొమ్ము చేసుకుంటున్న బినామీలు ● అనుమతులొకచోట.. తవ్వకాలు మరోచోట ● మార్కెట్లో గిరాకీతోనే బరితెగింపు ● అక్రమ క్వారీపై దర్యాప్తు చేస్తాం: జిల్లా మైనింగ్ అధికారి



ఉమ్మడి విశాఖపట్నం, నవంబరు 24 ప్రభాతవార్త: అల్లూరి సీతా రామరాజు జిల్లాలో మైనింగ్ మాఫియా రాజ్యమేలుతోంది. మాఫియా కన్ను పడి నల్ల రాయి క్వారీలు బక్కచిక్కిపోతున్నాయి. క్వారీ తవ్వకాలు అక్రమంగా యథేచ్ఛగా నిర్వహిస్తూ.. జేబులు నింపేసు కుంటున్నారు. పరపతి పెట్టుబడిగా పెట్టి గిరిజనుల పేరిట నల్ల రాయి క్వారీలు మంజూరు చేయిస్తూ బినామీల దందా కొనసాగిస్తున్నారు. మైనింగ్ అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా క్వారీలను కరిగించేస్తూ.. కాసులు కొల్లగొడుతున్నారు. అక్రమ మైనింగ్‌కి కేంద్రంగా వెలుగొందుతున్న జి.మాడుగుల మండల పరిధిలోని జి. నిట్టపుట్టు, ఈదుల బయలు గ్రామాల సమీపంలో ఉన్న నల్ల రాయి క్వారీని.. సింగర్బా పంచాయతీ పేరు మీద అనుమతులు తీసుకొని అడ్డగోలు తవ్వకాలు చేసున్నా.. మైనింగ్ అధికారులు ఎందుకు నియంత్రించలేకపోతున్నారో అర్థం కాని పరిస్థితి. లక్షల్లో ముడుపులు తీసుకుంటుండడంతోనే అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే వాదన బలం వినిపిస్తోంది. ఓ పక్క అక్రమ తవ్వకాలు చేపడుతూ.. సినీ ఫక్కీలో ప్రభుత్వానికి బినామీ నిర్వాహకులు సవాలు విసురుతున్నారు. అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి.. జేబులు నింపుకుంటున్న విషయన్ని అప్పటి పాడేరు ఎమ్మెల్యే కొత్తగుల్లి భాగ్యలక్ష్మి ్మ ఫిర్యాదు మేరకు విశాఖ జిల్లా అనకాపల్లిలో మైనింగ్ అధికారులు ఆక్రమ తవ్వకాలు గుర్తించి అపరాధ రుసుం విధించారు. తవ్వకాలు తక్షణమే నిలిపేయాలని ఆదేశించారు. వాహనాలను సైతం పోలీస్ స్టేషన్‌లో పెట్టించి నోటీసులు జారీచేయడంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో క్వారీ నిర్వాహకులు కొంతకాలం తవ్వకాలు నిలిపివేశారు. ఆ తరువాత వ్యూహాత్మకంగా వ్యవహరించి పోలీస్ స్టేషన్ నుంచి వాహనాలు తీసుకుపోయారనే ఆరోపణలు వున్నాయి. కాగా.. ప్రభుత్వానికి గతంలో చెల్లించాల్సిన బకాయిని ఎగ్గొట్టడమే కాకుండా, ఆదాయానికి కూడా గండి కొట్టేందుకు ఎత్తు వేశారు. బినామీ పేరుతో తవ్వకాలు మొదలు పెట్టినా అధికారులు ఎవరూ అడ్డు చెప్పకపోవడంతోనే కొండలను దోలిసేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉండగా పాడేరు డివిజన్ ఏజెన్సీలో నాలుగు క్వారీలు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయని, అవి జి.నిట్టాపుట్టు, కొట్నాపల్లి, దేవపాలెం, మఠం క్వారీలు మాత్రమే ఉన్నాయని సాక్షాత్తు జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొనడం... ఈదురబయలు క్వారీ మైనింగ్ అధికారుల దృష్టిలో లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ క్వారీలో సుమారు ఏడాదిన్నరగా బ్లాస్టింగ్‌లు చేసి నల్లరాయి తీస్తూ కొట్లాది రూపాయలు వ్యాపార లావాదేవీలు జరిగినా కొండను పూర్తిగా తవ్వేసినా అధికారుల దృష్టిలో లేకపోవడంపై విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

### అక్రమ క్వారీపై దర్యాప్తు చేస్తాం :జిల్లా మైనింగ్ అధికారి స్పష్టీకరణ

జి.మాడుగుల మండలంలో జి.నిట్టాపుట్టు క్వారీకి మాత్రమే అనుమతి ఉందని, ఈదుల బయలులో అక్రమ క్వారీ తవ్వకాలు జరుగుతున్నాయని వచ్చిన వార్త కథనంపై దర్యాప్తు చేస్తామని, అక్రమ తవ్వకాలు జరిగితే చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ స్పష్టం చేశారు. జి.మాడుగుల మండలంలో జి.నిట్టాపుట్టు క్వారీకి మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్రమంగా జరుగుతున్నట్టు వస్తున్న దానిపై ఏ సర్వే నెంబర్‌లో ఈ క్వారీ ఉందో రెవెన్యూ వారిని సంప్రదించనున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొన్నారు.

# నర్సీపట్నంలో చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం, నవంబరు 24 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలను సోమవారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 అడుగుల చింతకాయల విజయ్ భారీ కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కటౌట్‌కు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి, తీన్మార్ డప్పుల మోతలతో, బాణసంచా పేలుస్తూ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, చింతకాయల విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం ఉన్న నాయకుడని, "చెప్పాడంటే చేస్తాడు అంతే" అని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని గొప్ప పదవులు చేపట్టాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమంలో లేబర్ కోడ్స్ కీలకపాత్ర

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**



విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తాయని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ సామాజిక భద్రత రంగంలో 9 చట్టాలను ఏకీకరించి కొత్త లేబర్ కోడ్ తెచ్చారన్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ఇతర రకాల వర్కర్లకు సామాజిక భద్రత ప్రయోజనాలు అందుతాయని వెల్లడించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐసి ప్రయోజనాలను అన్ని రంగాలకూ విస్తరించామన్నారు. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్తామామలకు ఇఎస్ఐసి వైద్య సేవలు పొందేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగినా ఇఎస్ఐసి పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయని, మహిళలకు 26 వారాల మాతృత్వ సెలవు, అవసరమైతే ఇంటి నుంచి పని (వర్క్ ఫ్రం హోమ్) చేసే సౌకర్యం కల్పించామని తెలిపారు. 51 శాతం సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కు చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగుల వలే అన్ని ప్రయోజనాలూ వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ స్కిల్లింగ్ ఫండ్ నుంచి 15 రోజుల వేతనం అందిస్తామన్నారు. 300 మందికిపైగా ఉద్యోగులున్న సంస్థల్లో తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరన్నారు. కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని, ఓవర్ టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి చేసినట్లు చెప్పారు. పురుషులు, మహిళలకు సమాన వేతనం ఇవ్వాలన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికీ వార్షిక హెల్త్ చెకప్, అపాయింటెమెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరన్నారు. వలస కార్మికులకు జర్నీ అలవెన్స్, పిడిఎస్ పోర్టబిలిటీ అందుబాటులో ఉందని తెలిపారు. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధిలోకి వస్తారని చెప్పారు. మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటి వరకూ భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.

# ఇంధన పరిరక్షణ అవార్డులకు దరఖాస్తులు

● ఇంధన వినియోగ రంగాలు, సంస్థలు పాల్గొనాలి ● ఇంధన సామర్థ్యంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సంస్థలను గుర్తించేందుకు ఎస్ఈసిఏ2025 ఏర్పాటు ● ఎపిఎస్ఇసిఎం సిఇఓ ఎస్.నాగలక్ష్మి వెల్లడి

విజయవాడ, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రధాన ఇంధన వినియోగ రంగాలైన పరిశ్రమలు, విద్యాసంస్థలు, పట్టణ, స్థానిక సంస్థలు రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డు 2025(స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు (ఎస్ఈసిఏ) పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఏపీఎస్ఈసిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఇంధన శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) ఎస్ఈసిఏ 2025 ను వరుసగా ఐదో ఏడాది నిర్వహిస్తున్నట్లు సిఈఓ తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ప్రధాన ఇంధన వినియోగ రంగాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి, ఇంధన నిర్వహణ, ఆధునిక సాంకేతికతల వినియోగం, కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి రంగాల్లో విశేష పురోగతి సాధించిన సంస్థలను గుర్తించడమే లక్ష్యంగా పెట్టుకుందని, ఈ పోటీ ద్వారా మరెన్నో పరిశ్రమలు, సంస్థలను ఆధునిక ఇంధన పొదుపు విధానాలను అనుసరించేలా ప్రోత్సహిస్తోందని సిఈఓ తెలిపారు. ఇంధన వినియోగం, కనెక్టెడ్ లోడ్ ఆధారంగా అర్హత ఉన్న సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఈఓ కోరారు. ఎస్ఈసిఏ 2025లో భాగంగా ఏడాదికి 30,000 ఎంటీఓఈ (మెట్రిక్ టన్ ఆయిల్ ఈక్వివలెంట్)కు పైగా ఇంధన వినియోగం ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్లు, సిమెంట్ పరిశ్రమలు, 1,000 ఎంటీఓఈకు పైగా వినియోగం ఉన్న ఫార్మా పరిశ్రమలు, 50 కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ కనెక్టెడ్ లోడ్ ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు (ప్రభుత్వ, ప్రైవేట్), హోటళ్లు పాల్గొనవచ్చని తెలిపారు. అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసి బస్ డిపోలు, బస్ స్టాండ్లు, పట్టణ, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కూడా పాల్గొనవచ్చని సిఈఓ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. విజయానంద్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, తద్వారా ఇంధన సామర్థ్య చర్యలు రాష్ట్రంలో వేగంగా ముందుకు సాగుతున్నాయని సిఈఓ పేర్కొన్నారు.ఇంధన పరిరక్షణ అవార్డు పోటీలో పాల్గొనే సంస్థలను వారు తీసుకున్న ఇంధన పొదుపు చర్యలు, స్పెసిఫిక్ ఎనర్జీ కన్సంప్షన్ తగ్గింపు, అత్యుత్తమ సాంకేతికతలు, ఇంధన సామర్థ్య నిర్వహణ పద్ధతులు వంటి ప్రమాణాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారని సిఈఓ తెలిపారు. ఎస్ఈసిఏ అవార్డు 2025లో పాల్గొనడం వలన రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించడమే కాకుండా, మరిన్ని సంస్థలు ఇంధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రేరణ పొందుతాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న సంస్థలు ఎస్ఈసిఏ 2025కు సంబంధించిన దరఖాస్తులను అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు మార్గదర్శకాలు, ప్రమాణాలు, ఫార్మాట్లు అన్నీ ఈ వెబ్ పోర్టల్‌లో (పోర్టల్ చిరునామా) అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ వచ్చే నెల 5వ తేదీ అని తెలిపారు. రాష్ట్ర ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు అన్ని రంగాలు చురుకుగా పాల్గొనాలని, ఈ ముఖ్య కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఏపీ జెన్కో ఎండి, సిఈఓ నాగలక్ష్మి విజ్ఞప్తి చేసారు.

## 5వేల మినీలు అంగన్వాడీలుగా మార్పు

**- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో 5వేల మినీలను అంగన్వాడీలుగా మార్పు చేశామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించామని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు. పిల్లల పోషణ,ఆరోగ్యం, ప్రీ స్కూలు సేవలను బలోపేతం చేస్తున్నామని, అందులో అంగన్వాడీ సిబ్బంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తరించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల వేతనం పెంచి,గ్రాట్యుటీ ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులకు పోషకాహారం అదించడంలో రాజీలేదని వెల్లడించారు.

## వైఎస్సార్సీ నేతల భాష సరికాదు

**ఎపి గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**




గుంటూరు, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: సభ్య సమాజం తలదించుకునేలా వైసీపీ నేతల భాష ఉందని ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఒకే న్యాయం ఉంటుంది. సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమే అన్నారు గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా తమ మీద వచ్చిన కేసులపై సామాన్యుల మాదిరి కోర్టులకు హాజరయ్యారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించారన్నారు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరంలో ఎ1 గాఉండి రూ.43 వేల కోట్లకు పైగా అవినీతి నిర్ధారించబడి 6 సంవత్సరాల తర్వాత కోర్టుకి హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు.

## మళ్ళీ మొదటికొచ్చిన సింహాచల కండ్రిగ భూ వివాదం



తొట్టంబేడు, నవంబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం సింహాచల కండ్రిగ రిజర్వ్ ఫారెస్టు వివాదం మళ్ళీ మొదటి కొచ్చింది. ఇక్కడ భూ వివాదాలకు సంబంధించి అటవీశాఖ పనులకు అటంకం కల్గిస్తున్నట్లు భావించి ఇక్కడ సోమవారం 144 సెక్షన్‌ను విధించినట్లు అటవీ క్షేత్రాధికారి లోకేష్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సెక్షన్ మొక్కలు నాటే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగలో అటవీశాఖకు చెందిన భూములున్నట్లు వివరించారు. ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టులో వ్యవసాయ భూములకు పట్టాలున్నాయంటూ కొందరు రైతులు శాఖ చేపట్టిన చెట్టు నాటే కార్యక్రమాలకు ఆటంకం కల్గిస్తున్నారని వివరించారు. గతంలో ఇదే విధంగా వర్షాలకు ముందు ప్లాంటేషన్‌ను ఒజూన్ నెలలో సింహాచల కండ్రిగ గ్రామానికి చెందిన కనుమూరి కోటయ్య, కె. శంకరయ్య, బి.ప్రసాద్,. ఈ సాంబయ్య, తగ్గింపాటి తిరుపాల్‌లపై కేసు నమోదు చేసినట్లు అధికారి లోకేష్ వివరించారు. వారు అటవీశాఖ అధికారులను అడ్డుకోవటం బెదిరించటం చేస్తున్నారని వివరించారు. రైతులకు అక్కడ కాకుండా ఇతర చోట భూములు చూపిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చి వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించినప్పటికి సంతృప్తి చెందక పనులకు ఆటంకం కల్గిస్తున్నట్లు వివరించారు. ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టులో మొత్తం 120 ఎకరాల్లో అటవీశాఖ అధికారిప్లాంటేషన్‌కు నిర్ణయించి నిధులు కేటాయించారన్నారు. సుమారు 70 ఎకరాల్లో చెట్టు నాటే కార్యక్రమాలు పూర్తి చేసిన తరువాత మళ్ళీ పేచీ ఎపెట్టి లొల్లి చేస్తున్నారని లోకేష్ వివరించారు. మిగిలిని భూముల్లో వర్షాకాలానికి ముందే చెట్టు నాటాల్సి ఉండగా అక్కడ పనులు చేసుకుంటున్న అటవీశాఖ సిబ్బంది విధులకు ఆటంకం కల్గిస్తున్నారని ఆయన వివరించారు. సింహాచల కండ్రిగకు చెందిన ఓ హింసాత్మక గుంపు ఇనగలూరు రిజర్వ్ పారెస్టులో తొటల పనిని అడ్డుకుంటున్నారని శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. ఇక్కడ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పచ్చని చెట్లను పరిరక్షించిపర్యావరణాన్ని కాపాడుటకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే కొందరు స్వార్థపరుల చర్యలతో విధులకు ఆటంకం కల్గుతుందని లోకేష్ వివరించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (144పిఆర్‌పిసి) సెక్షన్ 163 కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టు చట్టుపక్కల నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశమవ్వటానికి నిషేధించి ఉత్తర్వులు జారి చేసామన్నారు. మొక్కల నాటే కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఉత్తర్వులు అమలు జరుగుతాయని వివరించారు. ఎవరైనా ఉత్తర్వులు ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు శిక్షకు గురౌతారని లోకేష్ ప్రకటించారు. ఈ మేరకు నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, శ్రీకాళహస్తి తహశీల్దార్, పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించినట్లు అటవీశాఖాధికారి లోకేష్ వివరించారు.




## వైభవంగా పట్టాభి అవార్డుల ప్రదానం

అమరావతి, నవంబరు 24.ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో స్థాపించిన పట్టాభి కళాపీఠం 15వ వార్షికోత్సవం,పట్టాభి అవార్డుల ప్రదానోత్సవం గుంటూరు బ్రాడీపేటలోని కొరటాల భవన్ లో జరిగింది. సభకు కళాపీఠం అధ్యక్షులు తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వివిధ రంగాలలోని 11 మంది మహిళామణులను ఎంపిక చేసి పట్టాభి అవార్డుతో సత్కరించడం జరుగుతోందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత పంచాయితీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డా. జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ, పట్టాభి సీతారామయ్య ఆంధ్రా బ్యాంకును స్థాపించి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత వలివేటి శుభావతి మాట్లాడుతూ కళాపోషకులు, కళాభిమానుల ప్రోత్సాహమే కళాకారులను ఉత్తేజ పరుస్తుందని అన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి హిమశైలజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా పట్టాభి అవార్డ్ దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో ప్రముఖులైన వలివేటి శుభావతి, డా.లలితా సింధూరి, డా. లావణ్య, డా. ప్రశాంతి లక్ష్మీదేవి, కె.అనూరాధ, ధారా శ్రీలక్ష్మి, వి. నాగరత్నం, హిమ శైలజలకు పట్టాభి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత కావూరి సత్యనారాయణ, డా.ఆంధ్రా తదితర ప్రముఖులు ప్రసంగించారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు



ఈపూరు,నవంబర్24,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. డెకాయ్ ఆపరేషన్‌లో భాగంగా మద్యం కొనుగోలుదారులతో మాట్లాడి ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. క్యూఆర్ స్కాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం కేసులోని ముగ్గురు నిందితులను బొల్లాపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## విజయవంతంగా రైతన్నా మీ కోసం ..కార్యక్రమం



నూజెండ్ల,నవంబర్24,ప్రభాతవార్త: మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల్లో రైతు అన్నా మీ కోసం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి ఆంజనేయులునాయక్ తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏవో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను రైతులకు వివరించారు. వ్యవసాయ,ఉద్యానవన సహాయకులు, ఆర్ఎస్‌కె ఇంచార్జిలు ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వివరాలను రైతు అన్నా మీ కోసం పోర్టల్ సర్వేలో నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి అనేక రాయితీలు కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈపూరు మండల బీజేపీ అధ్యక్షునిగా ఉదయభాస్కర్

ఈపూరు,నవంబర్24,ప్రభాతవార్త: ఈపూరు మండల బీజేపీ అధ్యక్షులుగా బొగ్గరం గ్రామానికి చెందిన కాకుమాను ఉదయభాస్కర్ నియమితుల య్యారు. జిల్లా అధ్యక్షులు శశికుమార్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి,వినుకొండ ఇంచార్జి కట్టా సుబ్బారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. త్వరలో మండల కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని కట్టా సుబ్బారావు తెలిపారు.



కార్యక్రమంలో నాయకులు బండి వెంకటేశ్వర్లు, ఎం.వి అప్పారావు,శెట్టి మహేష్‌రెడ్డి, రాంబాబు, సాంబశివరావు,రామారావు,మాదాల వెంకటేష్,పాశం కోటేశ్వరరావు,సౌభాగ్యరాజు పాల్గొన్నారు.

## జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల రక్తదానం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: గుంటూరు స్థానిక సంగడిగుంట లోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో రక్తదానం చేసిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగినది. "భగవాన్ శ్రీ సత్య సాయిబాబా" వారి శతవర్ష జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరములో జీసీకేవీఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ విచ్చేసి విద్యార్థులను అభినందించారు. కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ "భగవాన్ శ్రీ సత్య సాయి బాబా" వారు మానవాళికి ఎంతో సేవ చేశారని, వారి బోధనలతో ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. బాబా వారు "ప్రేమ", "సేవ" అనే మార్గాన్ని ఎంచుకొని వివిధ రకాలుగా ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, వి. ఠీ. ఠీ. ప్రోగ్రాం అధికారి తి. శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించడమే లక్ష ్యమని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో జరిగిన కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కేంత వరకు పోరాడాలనేదే తన



లక్ష ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలు, యాదవులు, బహుజనులు, మహిళలు, యువతలో చైతన్యం పెరిగిందన్నారు. అన్ని వర్గాలు చైతన్యంతో మార్పు కోరుకుంటున్నారని, ఈ మార్పు కొనసాగితే దశాబ్దాల పోరాటాలు, ఉద్యమాలు, కలలు నెరవేరుతాయని, ఆ రోజు త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఉన్న 80 85 శాతం మంది బహుజనులను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుంటూ, కేవలం ఉత్సవ విగ్రహాలుగానే ఉపయోగించుకుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను, వృత్తులను అందినకాడికి దోచుకుని, అన్ని వర్గాలను అణగదొక్కుతున్న వారిని ఎదుర్కొనే మార్పు మొదలవ్వాలనే ఆలోచనతోనే పార్టీని స్థాపించుకున్నామని రామచంద్ర యాదవ్ వివరించారు. కేవలం ఎన్నికల కోసమో, పదవి కోసమో ఆలోచించటంలేదని అన్నారు. యాదవ సమారాధన పేరయ్య అధ్యక్షత నిర్వహించగా, బాలయ్య యాదవ్, తాళ్ల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలు సమతుల్యత లోపం వలన అనారోగ్య సమస్యలు

గుంటూరు విద్య, ప్రభాతవార్త: పోషకాల సమతుల్యత లోపం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వాటిని అధిగమించడానికి పూర్తి పోషకాలతో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దార్ పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రంగురంగుల పండ్లు ఆహారం ఉండాలి అన్నారు. విభిన్న రకాల కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్ లను తీసుకోవాలన్నారు. బ్రౌన్ రైస్, గోధుమలు, చిరుధాన్యాలు వంటి మిద్ధ ధాన్యాలు, గింజలు, ముఖ్యంగా కాలిఫోర్నియా బాదం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను జోడించుకుంటే డైట్ సమతుల్యంగా, ఆరోగ్యకరంగా మారుతుందని వెల్లడించారు.

## విద్యార్థుల కోసం తొలి ఐడియాథాన్ ఆవిష్కరణ

గుంటూరు విద్య, ప్రభాతవార్త: సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ సంస్థ కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా విద్యార్థుల కోసం వినూత్నంగా తొలి ఐడియాథాన్‌ని ఆవిష్కరించింది. ఫ్లాగ్‌షిప్ సీడీఎస్ఎల్ యాన్యువల్ రీఇమేజిన్ సింపోజియం 3వ ఎడిషన్ కింద రీఇమేజిన్ ఐడియాథాన్‌కి శ్రీకారం చుట్టింది. వృద్ధిలోకి వచ్చే ప్రక్రియను సరికొత్తగా తీర్చిదిద్దే సొల్యూషన్స్‌ని రూపొందించడంలో ప్రతిభావంతులైన యువతను భాగస్వాములను చేయడమనేది ఐడియాథాన్ లక్ ్యం. యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించే ప్రయత్నాల్లో సీడీఎస్ఎల్ కూడా భాగస్వామిగా మారింది.

## పల్నాటి వీరుల ఉత్సవాల్లో అపశృతి దురదృష్టకరం: యాగంటి

మాచర్ల, నవంబర్ 24 (ప్రభాతవార్త): కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల చివరిరోజు కల్లిపాడులో అపశృతి చోటు చేసుకోవడం దురదృష్టకరం అని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. దైవాలు కదిలేటపుడు ఆచారవంతులు నాగులేరులో దిగడంతో అదే సమయంలో విద్యుత్ వైరు తెగి నాగులేరులో పడటంతో ఇద్దరు ఆచారవంతులు విద్యుదాఘాతానికి గురయ్యారన్నారు. చిలకలూరిపేటకు చెందిన పల్లపు జాల నరసింహం (45) మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు, మరొకరు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన ఆచారవంతుడు అంకారావుకు తీవ్ర గాయాలు కావడం తనను కలచి వేసిందన్నారు. అంకారావు పరిస్థితి విషమంగా



ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారని, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో యాగంటి ఫోన్లో మాట్లాడారు. చనిపోయిన నరసింహం కుటుంబానికి నష్టపరిహారం అందిస్తారా అని అడగగా, విద్యుత్ శాఖ తరపున రూ.5 లక్షలు అందిస్తారన్నారు. తీవ్రంగా గాయపడిన అంకారావుకు తీవ్రతను బట్టి రెండు నుంచి మూడు లక్షలు అందుతాయన్నారు. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కూడా వారి కుటుంబానికి అండగా ఉండి న్యాయం చేస్తారని యాగంటి మల్లికార్జునరావు తెలిపారు.

## ప్రతి గడపకూ ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకెళ్లండి

### పార్టీ కేడర్ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, నవంబర్ 24,ప్రభాతవార్త: ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలదేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తాను సచివాలయాల ఆకస్మిక తనిఖీకి వెళ్ళినప్పుడు సిబ్బంది లేకపోవడం, ప్రజలకు ఎలాంటి పథకాలు అందుబాటులో ఉన్నాయో తెలియకపోవడాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ



క్రమంలో పార్టీ కేడర్ తో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం పథకాలను సంతృప్తికరస్థాయిలో అందిస్తోందని తెలిపారు. వీటిని ప్రజలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలో మూడు లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని, దీని గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. భార్యాభర్తల్లో పింఛన్ తీసుకుంటూ ఒకరు మరణిస్తే మరొకరికి అందిస్తున్నామని చెప్పారు. దివ్యాంగులకు ఉచితంగా త్రీవీలర్స్ వాహనాలను పంపిణీ చేయబోతున్నామని, తల్లికి వందనం అర్హత కలిగిన వారికి లబ్ధి చేకూరుస్తున్నామని వెల్లడించారు. వీటన్నింటిపై ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కూటమి నాయకులదేనని స్పష్టం చేశారు. ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నామని వెల్లడించారు. ఏ సమస్య వచ్చినా తమ కార్యాలయంలో తెలియజేయాలని స్పష్టం చేశారు.

## ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక నిడుబ్రోలులో రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్థంబాలు అయిన వ్యవసాయ రంగం, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర జీఎస్‌డిపి 35శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను



ముందుకు నడిపిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర 2047కి అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అప్పటికి రూ.308కోట్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, ప్రజల తలసరి ఆదాయం రూ.55లక్షలుగా చేయాలని కూటమి లక్ష్యంగా పెటుకొందన్నారు. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి మద్దతు పాడి రైతులకు అండ వంటి విధానాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో లాంఫారం శాస్త్రవేత్త జె.సతీష్‌బాబు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఎంపీఈవో షేక్ రేష్మ, ఎస్.సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న మాసం మాసం మానసోల్లాసం

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: మాసం మాసం మానసోల్లాసం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 7వ తేదీన సమాజస్థాపకుడు కాళిదాసు అనే అంశంపై ఉపన్యాసం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. రేపల్లెలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30గంటలకు జరుగుతుందన్నారు. విజయవాడకు చెందిన విశ్రాంత సంస్కృతాధ్యాపకులు డాక్టర్ పిటిజివి రంగాచార్యులు ఉపన్యసిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహితీప్రియులు, భాషాభిమానులు, కవులు, రచయితలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు!

### రైతును రోడ్డుపాలు చేసిన ఘనుడు జగన్‌రెడ్డి

### వరికపూడిసెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే!

### రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి, నవంబరు 24 ప్రభాతవార్త: పంట సాగుకు రైతులు సాంకేతికతను జోడిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి రైతన్న మీ కోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెళకువలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతును రాజును చేయడం కోసమే రైతన్నా మీ కోసం కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. వారం రోజుల్లో రైతు స్థితిగతులను టెక్నాలజీకి అనుసంధానం చేయడమే ధ్యేయంగా అధికారులు, కూటమి పార్టీల







నాయకులు పనిచేస్తారని స్పష్టం చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని, వ్యవసాయాన్ని సాంకేతికతను అనుసంధానం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. 2014-19 టీడీపీ ప్రభుత్వంలో రైతుకు 33 రకాల సంక్షేమ పథకాలను అందించి అక్కున చేర్చుకుందని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేస్తుందని వివరించారు. సాగుకు అవసరమైన అన్ని రకాల యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. పంట గిట్టుబాటు ధరలు, ధరల స్థిరీకరణ నిధి, పంట బీమా, సబ్సిడీపై యంత్రాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. వరకిపూడిసెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసాన్ని తీసుకునేందుకైనా వెనకాడనని ఎమ్మెల్యే జూలకంటి భీష్మించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులుగా మారిన కీలక అనుమతులను కేంద్రంతో మాట్లాడి లైన్‌క్లియర్ చేసిందని చెప్పారు. 84 వేల ఎకరాల సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే ఒక బృహత్తర ప్రాజెక్టు వరికపూడిసెల అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వరరెడ్డి, తహాశీల్దారు రాజశేఖర్‌నాయక్, ఏఓ బాలాజీ గంగాధర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

### 26న నరసరావుపేటలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలి

చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగే ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరుతూ కళామందిర్ సెంటర్ గాంధీ పార్కు సమీపంలోని భవన నిర్మాణ కార్మికసంఘం కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్‌లు తెచ్చి శ్రమదోపిడీకి పాల్పడు



తోందని, పంటలకు గిట్టు బాటు ధరలు చెల్లించకుండా రైతాంగాన్ని మోసగిం చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి బడ్జెట్‌లో నిధులు తగ్గించిందని విమర్శిం చారు. కార్మికులకు కనీస వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులకు, బడా కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు,ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, నాయకులు తుబాటి సుభానిమేస్త్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాలకు తగ్గట్లుగా సంగం అడుగులు

### -సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: సంగం డెయిరీ అంటే పాడిపరిశ్రమ ఒకటే కాదని, రైతులకు అవసరమైన విత్తనాలను అందించేందుకు కూడా కృషి చేస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణ శివారు పంట పొలంలో సంగం డెయిరీ అభివృద్ధి చేస్తున్న వరి వంగడం సంగం అర్జున్ ఎస్ఎస్ఆర్4ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరే ంద్ర మాట్లాడుతూ తక్కువ ధరలో రైతులకు ఎక్కువగ దిగుబడి వచ్చే వంగడాలను అందించడమే లక్ష్యంగా సంగం డెయిరీ కృషి చేస్తోందన్నారు. సంగం అర్జున్ ఎస్ఎస్ఆర్4ను రైతులకు అందించడం జరిగిందన్నారు. సంగం డెయిరీ అందించిన ఈ వరి వంగడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడం నిర్ధారణ అయిందన్నారు. సంగం అర్జున్ ఈ ప్రాంతంలో గేమ్ చేజర్‌గా నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల్లో టమోటా రైతుల కోసం రుద్ర పేరుతో టమాటో వంగడాన్ని రైతులకు అందించామన్నారు.



సంగం డెయిరీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులకు వరి, మొక్కజొన్న,మినుము, టమోటా విత్తనాలను అందించామన్నారు. రాబోయే రోజుల్లో రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరిన్ని వంగడాలను సంగం డెయిరీ ఆధ్వర్యంలో రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, రైతులు, సంగం అధికారులు పాల్గొన్నారు.

## మార్చినాటికి రెండోదశ టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: గతంలో టీడీపీ ప్రభుత్వంలో తొలిదశలో పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని, రెండోదశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లనిర్మాణం, మౌలిక వసతుల కల్పనను మార్చినాటికి పూర్తిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో టీడీపీ హాయాంలో మంజూరైన ఇళ్లనిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగలడం దురదృష్టకరమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ నగర్లో నిర్మిస్తున్న రెండో దశ టిడ్కో గృహాల్లో రూ.718 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు కూటమినాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.



మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన 1008 టిడ్కోఇళ్లనిర్మాణం.. వైసీపీ హాయాంలో పునాదుల దశ కూడా పూర్తికాలేదు.. తాను మంత్రిగా ఉన్నప్పుడే రెండోదశకింద నాటి టీడీపీ ప్రభుత్వం 1008 టిడ్కో ఇళ్లు మంజూరు చేసిందని, అప్పుడు ప్రారంభించిన నిర్మాణపనుల్ని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పునాదులు కూడా పూర్తిచేయలేకపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. పనుల నిర్వహణ, నాణ్యతలో ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా అమలుచేయాల్సిన బాధ్యత కాంట్రాక్ట్ సంస్థదేనని, సంస్థ ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు వినాయకరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులు సాగును నిర్లక్ష్యం చేసి తమ బాగుపై శ్రద్ధ పెట్టారు : ప్రత్తిపాటి

నాదెండ్ల, నవంబర్ 24, ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్దతు ధరల అమలు సాధ్యమైందని, నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలో కూటమిప్రభుత్వం నూతనంగా నిర్మించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలుచేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు.



అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రైతులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.గత పాలకుల అసమర్థ పాలన రాష్ట్రాన్ని రైతు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలిపింది.. వేరుకు.. కాడకు, ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని గత పాలకుల అసమర్థ పాలనతో రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, వారు తమ బాగోగులపై శ్రద్ధ పెట్టి, సాగును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి చెప్పారు.జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, యనమదల సూర్య నారాయణ, డిఏవో జగ్గారావు, అగ్రికల్చర్ అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయిబాబా శతజయంతి పూజలు

చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, వాసవినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నందు శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజసేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గం తో కోట్ల మంది జీవితాలను సత్యసాయిబాబా ప్రభావితం చేసారని, అదేవిదంగా మానవసేవే మాధవసేవగా భావించే బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలు చేశారు అని అన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: గుంటూరు పట్టణంలోని, శ్రీ కన్వెన్షన్‌లో రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై, ఆ నూతన వధూవరులు పృథ్వి నారాయణ, గాయత్రి దేవిలను శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజా , శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి ఆశీర్వాదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియచేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

## మృతుని కుటుంబానికి పరామర్శ



చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణ గుండయ్యతోట వాస్తవ్యులు పఠాన్ మాబు మేస్త్రి తమ్ముడు పఠాన్ హనీఫ్ ఖాన్ తండ్రి హనీఫ్ మేస్త్రి సోమవారం వేకువజామున కన్నుమూశారు.. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మరి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో షేక్ భక్షుమేస్త్రి ,పఠాన్ నజీర్ ఖాన్ , షేక్ షఫీ తదితరులున్నారు.

## రైతన్న మీ కోసం.. కార్యక్రమం

చిలకలూరిపేట, నవంబర్ 24, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని చిలకలూరిపేట మండలం పరిధిలో ఉన్న అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది ఆధ్వర్యంలో బృందంగా ఏర్పడిన గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ సహాయకులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది గ్రామ శక్తి సహాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది ప్రగతిశీల రైతులతో కలిసి రైతు ఇంటి వద్దకే వెళ్లి వారు వేసిన పంటలను అడిగి తెలుసుకుని ఆయా పంటలకు సస్యరక్షణ చర్యలు వివరిస్తూ ఈ బృందం గ్రామంలోని ప్రతి రైతు ఇంటి వద్దకు



వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టామని మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ సరిత తెలిపారు ముఖ్యంగా నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధరలను రైతులకు వివరిస్తున్నామని తెలిపారు. పాడి రైతులు పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులకు,పరిసరాల పరిశుభ్రత పైన కూడా ఈ బృందం వివరిస్తుందని ముఖ్యమంత్రి సంతకం చేసిన కరపత్రంతో వివిధ ప్రభుత్వ పథకాలు తెలియజేసే విధంగా ఉన్న కరపత్రాన్ని రైతులకు అందజేయటం జరుగుతుందని ఈ కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 29వ తారీఖు వరకు జరుగుతుందని మరియు డిసెంబర్ మూడో తారీఖున రైతుల వద్ద నుంచి సేకరించిన సమాచారాన్ని సమీక్షించుకొని ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దండమూడి మరియు మానకొండవారిపాలెం గ్రామాలలో పార్టీ నాయకులు ఏలూరి సదాశివరావు , మదన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కరీముల్లా , గంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు

25-11pg10 12 GNT_25-11pg10.qxd 24/Nov/25 9:48 PM Page 1



# సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో భారత్ విక్టరీ

## దక్షిణ కొరియాపై 1-0తో గెలుపు



**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ 2025 ప్రారంభ మ్యాచ్‌లో భారత్ దక్షిణ కొరియాను ఓడించింది. మలేషియాలోని ఇపోలో దక్షిణ కొరియాపై 1-0 తేడాతో విజయం సాధించి భారత్ అజ్లాన్ షా కప్ ప్రచారాన్ని ప్రారంభించింది. మొదటి క్వార్టర్ చివరి నిమిషంలో మహ్మద్ రహీల్ చేసిన ఒంటరి గోల్ వర్షం కారణంగా భారత్‌కు విజయాన్ని అందించింది. వరుసగా కురిసిన భారీ వర్షం కారణంగా ఆరు గంటలకు పైగా సమయం తర్వాత చివరికి ఈ మ్యాచ్ సాయంత్రం ఆలస్యంగా ప్రారంభమైంది. షెడ్యూల్ అంతరాయం కలిగి ఉన్నప్పటికీ, భారత్ ఆటను త్వరతగతిన పూర్తి చేసింది. 15వ నిమిషంలో దిల్‌ప్రీత్ సింగ్ కుడి వైపున ఒక తెలివైన కదలికను ప్రారంభించి, రహీల్‌కు ఖచ్చితమైన పాస్‌ను అందించడంతో వారికి పురోగతి లభించింది. ఫార్వర్డ్ ఆటగాడు క్లీన్, యాంగిల్ డ్రాగ్ ఫ్లిక్ చేసి భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. దక్షిణ కొరియాకు ఎక్కడా అవకాశం లేకుండా భారత్ ప్రయత్నించింది. భారత్ మిడ్‌ఫీల్డ్, బ్యాక్‌లైన్ రెండింటిలోనూ కాంపాక్ట్‌నెస్‌ను కొనసాగించడంతో కొరియన్లకు స్పష్టమైన స్కోరింగ్ అవకాశాలను పరిమితం చేసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం రెండవ శ్రేణి జట్టును రంగంలోకి దించిన భారత్, ప్రారంభంలో ఆధిక్యం సాధించిన తర్వాత ఆట వేగాన్ని నిర్వహించడంలో క్రమశిక్షణను ప్రదర్శించింది. ఆరేళ్ల విరామం తర్వాత సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో పాల్గొంటున్న భారత్‌కు ఈ విజయం సానుకూల పునరుజ్జీవనాన్ని కల్పించింది.

# మహిళల కబడ్డీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు భారత్



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025 సెమీఫైనల్లో ఇరాన్‌పై 33-21 తేడాతో విజయం సాధించింది. ఢాకాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో తమ అజేయ విజయాన్ని కొనసాగించి మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లు సమన్వయం, బహుముఖ రైడింగ్ యూనిట్ ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. ఇరాన్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ క్రమశిక్షణా ట్యాక్లింగ్ మరియు సమర్థవంతమైన రైడింగ్ ద్వారా ప్రారంభంలోనే ఒత్తిడిని ప్రయోగించింది. ఇరాన్ వేగాన్ని తగ్గించడానికి ప్రయత్నించింది. దీంతో భారత రక్షణ రేఖను ఛేదించడానికి ఇరాన్ ఇబ్బంది పడింది. మ్యాచ్ ముందుకు సాగుతున్న కొద్దీ భారత్ సకాలంలో రైడ్‌లు, కాంపాక్ట్ డిఫెండింగ్‌తో తమ ప్రయోజనాన్ని పెంచుకుంది. ఇది ఇరాన్ స్కోరింగ్ అవకాశాలను పరిమితం చేసింది. ఈ విజయంతో 2012 ప్రారంభ ఎడిషన్‌లో విజయం సాధించిన తర్వాత, రెండవ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో మరో బలమైన ప్రదర్శనతో ఢాకాలో తమ ఆధిపత్య పోరును ముగించాలని భారత్ పట్టుదలతో ఉంది. కాగా నాకౌట్ దశకు చేరుకునే భారత్ ఇప్పటికే ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. థాయిలాండ్‌పై 65-20 తేడాతో ఘన విజయం సాధించి ఆ జట్టు టైటిల్ డిఫెన్స్‌ను ప్రారంభించింది. బంగ్లాదేశ్, జర్మనీ (63-22), ఉగాండా (51-16)లను ఓడించి, నాలుగు మ్యాచ్‌లలో 4 విజయాలు, అత్యధిక పాయింట్ల తేడాతో లీగ్ దశను ముగించింది.

# షూటింగ్‌లో ప్రాంజలికి స్వర్ణం



**న్యూఢిల్లీ:** డెఫ్లింపిక్స్ 2025లో భారత్ షూటర్ ప్రాంజలి ప్రశాంత్ ధుమాల్ షూటింగ్ ఈవెంట్‌లో స్వర్ణం సంపాదించింది. దీంతో మూడో పతకాన్ని గెలుచుకున్నట్లయింది. టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో సోమవారం మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో స్వర్ణం గెలుచుకోవడం ద్వారా ప్రశాంత్ తన అత్యుత్తమ ప్రచారానికి మరో టైటిల్‌ను జోడించింది.

అభినవ్ దేశ్వాల్ తో కలిసి మిక్స్‌డ్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజతం తర్వాత ఈ విజయం ఆమెకు ఈ క్రీడల్లో మూడవ పతకంగా నిలిచింది. ఆమె 600 స్కోరుకు 573 స్కోరుతో కొత్త అర్హత ప్రపంచ రికార్డు మరియు డెఫ్లింపిక్స్ రికార్డును నెలకొల్పిన తర్వాత టాప్ క్వాలిఫైయర్‌గా ఫైనల్‌లోకి ప్రవేశించింది.

ఆట



# కాశ్మీర్ ఛాలెంజ్ కప్‌లో..

## ఫైనల్ బెర్తుకు జైపూర్ పోలో..

**న్యూఢిల్లీ:** కాశ్మీర్ ఛాలెంజ్ కప్-2025లో థండర్‌బోల్ట్‌పై ఘన విజయంతో జైపూర్ పోలో ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. జైపూర్‌కు చెందిన మహారాజా సవాయి పద్మ నాభ్‌సింగ్ అద్భుతమైన ప్రదర్శనఇచ్చాడు. 9గోల్స్ సాధించి జైపూర్ పోలో జట్టును కాశ్మీర్ ఛాలెంజ్ కప్‌లో థండర్ బోల్ట్ జట్టుపై 13-2.5 తేడాతో నిర్ణయాత్మక విజయానికి నడిపించాడు. తొలి చుక్కర్ నుంచే పద్మనాభ్ జైపూర్ జట్టుపై నిరంతరం ఒత్తిడి తెచ్చాడు. అతనికి 3 గోల్స్ చేసిన ప్రణవ్ కపూర్,1 గోల్ చేసిన దక్షిణాఫ్రికా లాన్స్ వాట్సన్‌ను సపోర్ట్ లభించింది. దీంతోజైపూర్ మొత్తం స్కోరును 132.5కి తీసుకువచ్చారు.గట్టిపోటీ ఉన్నప్పటికీ, థండర్‌బోల్ట్ జట్టు ధైర్యంగా పోరాడింది. లెఫ్టినెంట్ కల్నల్ విశాల్ చౌహాన్ ఒక్క గోల్ చేశాడు. వారి 1.5 హ్యాండిక్యాప్‌తో సహా, థండర్‌బోల్ట్ మొత్తం 2.5 గోల్స్‌తో ముగించింది. ఇక ప్రారంభం నుంచే జైపూర్ ఆధిక్యంలో కొనసాగించి, అన్ని చుక్కర్లలో స్థిరమైన ఆధిక్యాన్ని కొనసాగించింది. పద్మనాభ్ యొక్క అద్భుతమైన తొమ్మిది గోల్స్ ప్రదర్శన మ్యాచ్‌ను విజయ తీరాలకు నడిపించింది. అంతకు ముందు హోరాహోరీ పోలో మ్యాచ్‌లో జైపూర్ పోలో 8-7 తేడాతో కనోటా పోలోపై గెలుపొంది కాశ్మీర్ ఛాలెంజ్ కప్ ప్రచారాన్ని ప్రారంభించింది. లాన్స్ వాట్సన్ 4 గోల్స్, పద్మనాభ్ 4 గోల్స్ సాధించి జైపూర్ ఆధిక్యాన్ని కొనసాగించడంలో సహాయపడ్డారు. కనోటా పోలో జట్టు కెప్టెన్ హుర్ర్ అలీ 4 గోల్స్ చేశాడు. డినో ధంకర్ 2 గోల్స్ చేయగా, క్రిస్ ప్రతాప్ సింగ్ కనోటా 1 గోల్ చేసి ఆటను చివరి విజిల్ వరకు పోటీగా ఉంచాడు. మొదటి చుక్కర్ తర్వాత జైపూర్ 3-1తో ఆధిక్యంలో ఉండి, రెండవ ఆట ముగిసే సమయానికి 6-5తో ఆధిక్యాన్ని కొనసాగించింది. చివరి చుక్కర్ తీవ్రమైన పోటీ ఏర్పడినా జైపూర్ 8-7తో మ్యాచ్‌ను గెలుచుకుంది.

# డేవిస్ కప్ వరల్డ్ ఛాంపియన్ ఇటలీ

**న్యూఢిల్లీ:** డేవిస్ కప్-2025, ప్రపంచ ఛాంపియన్‌గా ఇటలీ నిలిచింది. బోలోగ్నాలో జరిగిన బెస్ట్ ఆఫ్‌త్రీ టైలో స్పెయిన్‌పై 2-0 తేడాతో విజయం సాధించింది. ప్రారంభ మ్యాచ్‌లో పాబ్లో కారెనో బస్టాను 6-3, 6-4 తేడాతో ఓడించాడు. ఆ తర్వాత కోబోల్లి 1-6, 7-6(5), 7-5 తేడాతో జౌమ్ మునార్‌ను ఓడించి ఫిలిప్పో వోలాండ్రి జట్టుకు విజయాన్ని నమోదు చేశాడు. ఆరుసార్లు విజేతగా నిలిచిన స్పెయిన్‌పై విజయం ఇటలీకి నాల్గవ డేవిస్ కప్ టైటిల్‌ను అందించింది. 1976, 2023, 2024లో విజయాలు సాధించింది.



తదుపరి 1971 ఈవెంట్ తర్వాత ఛాలెంజ్ రౌండ్ రద్దు చేయబడటంతో ఇటలీ వరుసగా మూడు డేవిస్ కప్ టైటిళ్లను గెలుచుకున్న మొదటి ప్రపంచ దేశంగా కూడా నిలిచింది. ఈ రెండు జట్లలోనూ కీలక ఆటగాళ్లు లేకపోవడం విశేషం. స్పెయిన్ జట్టు కార్లోస్ అల్కరాజ్‌ను కోల్పోగా, ఇటలీ జట్టు జానిక్ సిన్నర్ మరియు లోరెంజో ముసెట్టి లేకుండా ఆడింది. కానీ బెరెట్టిని, కోబోల్లి ఆ సందర్భానికి అద్భుతంగా ఆడారు. ఓపెనర్‌ను ప్రారంభించడానికి వరుస టైట్ సర్వీస్ గేమ్‌ల తర్వాత, బెరెట్టిని కారెనో బస్టాను 5-3 ఆధిక్యంలోకి తీసుకెళ్లి, సెట్‌ను కేవలం 30 నిమిషాల్లోనే సులభంగా ముగించాడు. ఇక రెండవ సెట్ 4-4తో సమమైంది. అయితే నిర్ణయాత్మక సమయంలో మళ్ళీ గోల్ చేసి, మ్యాచ్‌ను 5-4 ఆధిక్యాన్ని సంపాదించాడు.

# టీమిండియా చెత్త ప్రదర్శన

## 314 రన్స్ ఆధిక్యంలో సౌతాఫ్రికా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెంటో టెస్టులో టీమిండియా చెత్త ప్రదర్శనతో ఫ్లాప్ అవుతోంది. గువాహటి వేదికగా తొలుత టీమిండియా బౌలర్లు తేలిపోగా, బ్యాటర్లు కూడా తామేమీ కాదన్నట్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో సౌతాఫ్రికా పట్టు బిగించింది. మూడో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 26 పరుగులు సాధించింది. ర్యాన్ రికెల్టన్ (13), ఐడెన్ మార్క్రమ్ (12)లు క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకముందు 9/0 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన భారత్ మరో 192 పరుగులు జోడించి 10 వికెట్లు కోల్పోయింది. టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకు ఆలౌట్ కావడంతో సౌతాఫ్రికా 288 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (59; 97 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీ చేయగా, వాషింగ్టన్ సుందర్ (48; 92 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కేఎల్ రాహుల్ (22), కుల్దీప్ యాదవ్ (19) పర్వాలేదనిపించగా, ధ్రువ్ జురెల్ (0), సాయి సుదర్శన్ (15), రిషబ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి(10)లు విఫలం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ 6 వికెట్లు, సైమన్ హార్మర్ 3 వికెట్లు, కేశవ్ మహరాజ్ ఓ వికెట్ సాధించాడు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫాలో ఆన్ ఆడాల్సిన దుస్థితిలో ఉంది. అయితే సఫారీ జట్టు కెప్టెన్ తెంబా బవుమా మాత్రం తాము బ్యాటింగ్ చేయాలనే నిర్ణయం తీసుకోవడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది.





# బ్రిటన్‌కు గుడ్‌బై చెబుతున్న ఆర్సిలర్ మిట్టల్

వాణిజ్యం



**లండన్, నవంబరు 24:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్ బ్రిటన్‌కు వీడ్కోలు పలకనున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. కీర్ స్టార్మర్ ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త పన్ను విధానం కారణంగా ఆయన ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం యూకేలోని సంపన్నులలో చర్చనీయాంశంగా మారింది. యూకేలో 226 ఏళ్లుగా అమల్లో ఉన్న 'నాన్‌డోమ్' (నాన్‌డొమిసైల్) పన్ను విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం ప్రకారం, యూకే నివాసితులు తమ విదేశీ ఆదాయంపై బ్రిటన్‌లో పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ వెసులుబాటును తొలగించడంతో మిట్టల్ వంటి ఎందరో సంపన్నులు యూకేను వీడి, పన్నుల స్వర్గధామాలైన ఇతర దేశాల వైపు చూస్తున్నారు. ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సంస్థ అయిన ఆర్సెలార్ మిట్టల్‌లో మిట్టల్ కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, మిట్టల్ సంపద 15.4 బిలియన్ పౌండ్లతో యూకేలో ఎనిమిదో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. ఆయన కుమారుడు, కంపెనీ సిఇఒ ఆదిత్య మిట్టల్ భవిష్యత్ పెట్టుబడుల కోసం దుబాయ్ వైపు దృష్టి సారించినట్లు సమాచారం.ఆయన దుబాయ్‌కి మకాం మార్చే అవకాశం ఉందని తెలిసింది. ఇకపై పెట్టుబడులన్నీ దుబాయ్‌లోనేపెట్టే యోచనలో మిట్టల్ ఉన్నట్లు బ్రిటన్ పత్రికలు ఘోషించాయి. బ్రిటన్‌లో ఉన్నప్పటికీ వారి శాశ్వత నివాసం ఇతర దేశాల్లోఉంటే విదేశీఆదాయంపై బ్రిటన్‌లో వారు పన్నులు కట్టనక్కర్లేదు. అయితే ఇప్పుడు ఈవిధానాన్ని తొలగించాలని స్టార్మర్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో పన్నుల భారం నుంచి తప్పించుకునేందుకు సంపన్నులు దేశం వీడుతున్నారు. కాగా, రాజస్థాన్‌లో జన్మించిన మిట్టల్ బ్రిటన్‌లో 8వ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన ఆస్తుల విలువ 15.4 బిలియన్ పౌండ్లుగాఉంది. ఆర్సెలార్ మిట్టల్‌సంస్థలో లక్ష్మీమిట్టల్ కుటుంబానికి 40 శాతం వాటాఉంది. సంపన్నులు ఇలా దేశాన్నివీడటం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు!

**ముంబయి, నవంబరు 24:** అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల ధోరణులు కనిపించినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులతో సాగిన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 331.21 పాయింట్లు నష్టపోయి 84,900.71 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ కూడా 108.65 పాయింట్లు క్షీణించి కీలకమైన 26,000 మార్కు దిగువన 25,959.5 వద్ద ముగిసింది. నిఫ్టీ 26,000 దిగువన ముగియడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచిందని, దీనివల్ల సూచీలు 25,800-25,750 స్థాయిల వరకు పడిపోయే అవకాశం ఉందని ట్రేడర్లు అంచనా వేసారు. మార్కెట్ తిరిగి పుంజుకోవాలంటే నిఫ్టీ తప్పనిసరిగా 26,150 స్థాయిని దాటాలని వారు అభిప్రాయపడ్డారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్ లాభపడగా బిఇఎల్, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, టాటా మోటార్స్ వంటివి ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ సూచీ 2.05 శాతం పతనంతో రియల్ ఎస్టేట్ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. మెటల్, కెమికల్ స్టాక్స్ కూడా నష్టపోయాయి. అయితే, మార్కెట్ ట్రెండ్‌కు విరుద్ధంగా నిఫ్టీ ఐటీ సూచీ 0.41 శాతం లాభపడింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా నష్టాల్లోనే ముగిశాయి. మరోవైపు, రూపాయి విలువలో కొంత రికవరీ కనిపించింది. వారాంతంలో చరిత్రాత్మక కనిష్ఠ స్థాయి 89.65కు పడిపోయిన రూపాయి, ఈరోజు 35 పైసలు బలపడి 89.20 వద్ద ట్రేడింగ్ ముగించింది. రానున్న రోజుల్లో రూపాయి 88.75-89.50 శ్రేణిలో కదలాడవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇక ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,23,341గా కొనసాగాయి. డాలర్‌సూచీ పరంగాచూస్తే రూపాయి 89.20వద్ద ముగిసింది. బ్రెంట్‌ముడిచమురు 37 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 62.19 డాలర్లుగా నడిచింది. ఇక స్టాక్స్‌పరంగాచూస్తేకర్ణాటక బ్యాంకు 5.21శాతం పెరిగితే ఆర్కేఐసి ప్రాజెక్టులు 19.46శాతం పెరిగాయి. దిలీప్ బిల్డ్‌కాన్ 2.97శాతం పెరిగింది. ఎన్‌బిసిసి షేర్లు కూడా 3.33శాతంపెరిగాయి. ఇక లెమన్ ట్రీ హోటల్స్ 3.03శాతం క్షీణించాయి. హెచ్‌జి ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ 2.10 శాతం పెరిగితే లూపిన్ 1.60శాతం క్షీణించింది. నాట్కోఫార్మా కూడా 2.59శాతం షేర్లుపతనం అయ్యాయి. బిఆర్ గోయల్ ఇన్‌ఫ్రా షేర్లు 2.57శాతం దిగువన ట్రేడ్ అయినట్లు సాక్ మార్కెట్ డేటా స్పష్టంచేస్తోంది.







# రష్యానుంచి భారత్‌కు భారీ తగ్గింపు ఆఫర్!

**న్యూఢిల్లీ,నవంబరు 24:** రష్యా చమురు వ్యాపారంలో అమెరికా ఆంక్షలు కొత్త మార్పులు తెస్తున్నాయి. రష్యా దిగ్గజకంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై ఆంక్షలు అమలవుతుండటంతో క్రూడాయిల్‌ధరలు రికార్డుస్థాయికి తగ్గాయి. దీనితో భారత్‌కు చమురుసరఫరాచేసే విధానాలు మారాయి. మన రిఫైనరీలకు భారీ లాభాలను తెస్తుందని నిపుణుల అంచనా. రష్యానుంచి భారత్‌కువచ్చే ముడిచమురుధరలు గతరెండేళ్లలో ఎన్నడూలేనంత తక్కువకకు చేరాయి. రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా ఆంక్షలు విధించాక లాభదాయకంగా ఉన్న అక్కడి చమురువ్యాపారం తారుమారైంది. రష్యాప్రధాన చమురు అయిన ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు ధరకంటే బ్యారెల్‌కు ఏడు డాలర్లవరకూ తగ్గింపుతో భారత్ రిఫైనరీలకు అందించేందుకు సన్నద్ధంఅయ్యారు. ఆంక్షలు లేపుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండేది. ఈకొత్త ఆఫర్ డిసెంబరులో లోడ్‌చేసి జనవరిలో భారత్‌చేరే చమురుకు వర్తిస్తుంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంప్రారంభించాక తక్కువధరల కారణంగా రష్యా చమురును భారత్ భారీగా కొనుగోలుచేసింది.

# ఐదేళ్లలో జిడిపిలో 20శాతానికి ఉత్పత్తిరంగ వాటా!

**న్యూఢిల్లీ, నవంబరు 24:** భారత్ ఉత్పత్తిరంగా స్థూల దేశీయ ఉత్పత్తి అంటే జిడిపిలో 13శాతంనుంచి 20శాతానికి పెరుగుతుందని ఈక్విరస్ క్యాపిటల్ అంచనావేసింది. 2030 నాటికే జిడిపిలో 20శాతం వాటాతో ఉంటుందని వెల్లడించింది. అంటే జిడిపిలో ఐదోవంతు వాటాకు పెరుగుతుంది. డిమాండ్ పెరుగుతుండటం, పాలసీ సంస్కరణలు తీసుకురావడం, గ్లోబల్ వాల్యూచైన్స్‌కు భారత్ ఏకీకరణ కావడం దీర్ఘకాలిక ప్రయోజనాలతో చైనాకు చెక్‌పెట్టుకోవడం వంటివాటితో ఉత్పత్తిరంగం మెరుగవుతోంది. ఇకసుంకాలు బెడదలనేది మినహాయిస్తే భారతీయ కార్పొరేట్లు వచ్చే ఐదేళ్లలో భారీ వృద్ధిని నమోదుచేయగలరని ఈక్విరస్ క్యాపిటల్ ఎండి మునీష్ అగర్వాల్ అన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, గతిశక్తి, ఇన్‌ఫ్రా విస్తరణపథకాలు వంటివి ఉత్పత్తిరంగానికి కీలక వృద్ధి పునాదులని విశ్లేషించారు. దీనికితోడు సుస్థిర మూలధనవ్యయం, రానున్న రోజుల్లో నిర్మాణాత్మక పథకాలతో లాభాలు రావడం వంటివికూడా జిడిపిలో ఉత్పత్తిరంగ వాటా పెరుగుదలకు దోహదంచేస్తోంది. బిఎస్‌ఇ ఇండస్ట్రియల్ సూచీ గత 2022 జులైలో సెన్సెక్స్, ఇతర విభాగ సూచీలను కూడా అధిగమించిన అంశాన్ని గుర్తుచేసారు. ఇక 32 పారిశ్రామిక ఐపిఒలు వచ్చి 663.2 బిలియన్ డాలర్లు సమీకరించాయి. ఇక విలీనాలు, సమీకరణలు, ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు ఐదేళ్ల గరిష్టానికి చేరుకని 1432.8 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఈక్విరస్ క్యాపిటల్ అంచనావేసింది. యాంత్రీకరణ, రోబోటిక్స్, కృత్రిమ మేధ వంటివి మరింత టెక్నాలజీ ఆధునాతన వ్యవస్థలని, మెషిన్ లెర్నింగ్ అనేది పారిశ్రామికవిభాగాలకు ఇపుడు కీలకం అవుతుందని ఆయన వెల్లడించారు. ఇపుడు చిన్న యూనిట్లు కూడా రోబోటిక్స్ అమలుకు సిద్ధం కావడం ఉత్పత్తిరంగ వృద్ధిని సూచిస్తున్నట్లు ఈక్విరస్ వెల్లడించింది.




# డాలర్ వర్సెస్ రుపీ 89.20



**ముంబయి, నవంబరు 24:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ ఈరోజు లాభాలతో ప్రారంభమైంది. ఈ ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి 26 పైసలు బలపడి 89.14 వద్ద మొదలైంది. శుక్రవారం నాటి ముగింపు ధర 89.41తో పోలిస్తే మెరుగుపడింది. చివరకు 89.20వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగిసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) జోక్యం చేసుకోవడంవల్లే రూపాయివిలువలో ఈ సానుకూల మార్పు కనిపించిందని కరెన్సీ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 21న రూపాయి విలువ 89.49 వద్ద చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. భారత ఈక్విటీల నుంచి విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లడం, అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి, ఆ సమయంలో ఆర్‌బిఐ నుంచి స్పష్టమైన జోక్యం లేకపోవడం వంటి కారణాలతో రూపాయి భారీగా పతనమైంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై పురోగతి లేకపోవడంతో అమ్మ కాల ఒత్తిడి పెరిగి, రూపాయి విలువ 89.60 వద్ద సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠానికి పడిపోయింది. ఇటీవల కాలంలో రూపాయి విలువలో తీవ్ర ఒడుదొడుకులను నివారించేందుకు ఆర్‌బిఐ డాలర్ విక్రయాలు చేపట్టడంతో కొంతమేర కట్టడి అయింది. సమీప భవిష్యత్తులో రూపాయి 89.21శ్రేణిలో కదలాడొచ్చని అంచనా.



# 'సందేసర'సోదరులకు సుప్రీం ఊరట!

**న్యూఢిల్లీ, నవంబరు 24:** బ్యాంకులను మోసం చేసి విదేశాలకు పరారైన ఆర్థిక నేరగాళ్లు నితిన్, చేతన్ సందేసర సోదరులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుమారు 1.6 బిలియన్ డాలర్ల బ్యాంకు మోసంకేసులో వారు మూడోవంతు మొత్తాన్ని, అంటే 570 మిలియన్ డాలర్లు చెల్లిస్తే వారిపైఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను నిలిపివేస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసుల్లో ఇది ఒక కీలక మైలు రాయిగా నిలిచిపోనుంది. సందేసర సోదరులతరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. తమ క్లయింట్లు 570మిలియన్ డాలర్లుచెల్లించి, కేసులను ముగించుకోవ డానికి సిద్ధంగా ఉన్నారని కోర్టుకు తెలిపారు. ఈ ప్రతిపాదనకు అంగీకరించిన న్యాయస్థానం, ఆ మొత్తాన్ని చెల్లించేందుకు డిసెంబర్ 17ను తుది గడువుగా నిర్ణయించింది.ఫార్మా, ఎనర్జీ రంగాల్లో వ్యాపారాలు చేసిన సందేసర సోదరులు, బ్యాంకులకు భారీ మొత్తంలో రుణాలు ఎగ్గొట్టి 2017లో అల్బేనియా పాస్‌పోర్ట్‌తో దేశం విడిచి పారిపోయారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ వంటి 14 మంది పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల జాబితాలో కేంద్ర ప్రభుత్వం వీరి పేర్లను కూడా చేర్చింది. ఈ తాజా తీర్పుతో, కొంత మొత్తం చెల్లించి కేసుల నుంచి బయటపడేందుకు ఇతర ఆర్థిక నేరగాళ్లు కూడా ప్రయత్నించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, దీనివల్ల బ్యాంకులు భారీ మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14